VISALAANDHRA Phone No. 75301 ఉదయం ★★ Regd No. H/VJ/47

విశాలాంధ్ర

సం 6841

సంపుటి 24 సంచిక 271 | విజయవాడ 8—1—75 బుధవారం | 6 పేజీలు 25 పైసలు

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు. 7-50	రు. 8-10
3 నెలలకు	22-50	24-30
6 నెలకు	44-00	47-60
సంవత్సరమునకు	88-00	95-20

ఆదివారంతో సహా దినపత్రిక 25 పైసలు

గుణము పొడుపు
అక్షలాడుములు సుపయోగించు
పిల్లలు ఉమ్ము
పంజాబ్ గోధుమ పండ్ల పొడి
I.D.L. ఔషధయుక్తమైనది: పండ్లనంకటములను అణచును
నమ్మకమైన ఆయుర్వేద ఔషధములు
ఆత్మమంత్రిణ్ — నరముల బలవృద్ధి టానిక్
బజాలా — ఆరోగ్యమును వృద్ధిపరచును
బంగారమలక గ్రేలము
సోల్ పబ్లిషర్స్: యునైటెడ్ కెమికల్ సర్వీసెస్, హైదరాబాద్, విజయవాడ, బెజవాడ

మీ స్టాకిస్టులుగా ఉండుట మీ కిష్టమేనా?

ఇవీలోకం

"మాకాలా మన హయాంలో ధర లెలా తగ్గిపోతున్నాయో?"

జూట్ కార్మిక సమ్మె కొనసాగింపు

కలకత్తా, జనవరి 7

నిన్నటి బెంగాల్‌లో 62 మిల్లుల్లోని 2½ లక్షలమంది జూట్ కార్మికుల నిరవధికసమ్మె నేడు రెండవ రోజుకు చేరుకుంది.

సమ్మె పరిష్కారమయ్యే సూచన లేవీ ప్రస్తుతానికి కనిపించడంలేదని యు. ఎస్. ఐ. కథనం. రాష్ట్రంలో పరిస్థితి ప్రశాంతంగా ఉంది. అన్ని జూట్‌మిల్లుల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

పంజాబ్ లెజిస్లేటర్ అరెస్టు

చండీఘర్, జనవరి 7

పంజాబ్ లెజిస్లేటర్ శ్రీ పత్‌నామ్‌సింగ్ బామాను నేటి ఉదయం పోలీసులు అరెస్టు చేశారు.

స్మగ్లింగ్ నిరోధక చట్టం క్రింద ఆయనను అరెస్టుచేయడం జరిగిందని సి. ఐ. డి. అధికారులు తెలిపారు.

ప్రముఖ కర్నాటక కన్నుమూత

బొంబాయి, జనవరి 7

ప్రెస్ ట్రస్టు సహాయ సంపాదకులు శ్రీ కె. యు. కిన్నికేడి కన్నుమూశారు.

ఆయన 1934 నుంచి పత్రికా రంగంలో పని చేస్తున్నారు.

సి. బి. ఐ. విచారణకు జయప్రకాశ్ వ్యతిరేకత

ఇండోర్, జనవరి 6

రైల్వేమంత్రి యస్. యన్. మిశ్రా హత్యపై సి. బి. ఐ. విచారణను సర్వోదయ నాయకులు శ్రీ జయప్రకాశ్‌నారాయణ్ వ్యతిరేకించారు. సి. బి. ఐ. విచారణపై తనకు విశ్వాసంలేదని ఆయన చెప్పారు. అదీ కాకుండా సి. బి. ఐ. నివేదికను బహిరంగ పరచటానికి ప్రభుత్వం అనుమతించక పోవచ్చునని చెప్పారు.

అందుచేత ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని ఆయన అన్నారు. అయితే ఈ విచారణ సి. బి. ఐ ద్వారా మాత్రం కాదని చెప్పారు.

ఆకాశవాణి పాట్నా కేంద్రం ఘెరావోకు సంకల్పం

ఆకాశవాణి పాట్నా కేంద్రాన్ని ఘెరావో చేయాలని భావిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ఎందుచేతనంటే ఈ కేంద్రం తప్పుడు వార్తలను ప్రసారం చేస్తున్నదని చెప్పారు.

వ్యాపార సంస్థలు ముఖ్యంగా శ్రీ రామనాథ్ గోయంకాతో సంబంధాలను వ్రస్తాపిస్తూ, రెండుసంవత్సరాల క్రితంనుంచే శ్రీ గోయంకాతో తనకు పంచాయితీలు ఏర్పడ్డాయని చెప్పారు. వ్యాపార సంస్థల నుండి తీసుకున్న డబ్బుకు జమాఖర్చులు చూపించామని అన్నారు.

బాంబు ప్రేలిన స్థలం తనిఖీ

సమస్తీపూర్, జనవరి 7

బీహార్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఎ. కె. ఘోష్ నిన్న యిక్కడ బాంబు ప్రేలుడు సంభవించిన ప్రదేశాన్ని తనిఖీ చేశారు.

సి. బి. ఐ., సి. ఐ. డి. అధికారులు యిప్పటికే యీ కేసుకు సంబంధించి దర్యాప్తును ప్రారంభించారు.

ఐదుగురు రైల్వే అధికారులతోపాటు యీ సందర్భంగా తొమ్మిదిమందిని అరెస్టు చేశారు.

ఈ ప్రేలుడులో శ్రీ మిశ్రాతో గాయపడ మరో ఇద్దరు తనిపోయారు.

సస్పెన్షన్ ఉత్తర్వు

ఆళ్ళగడ్డ, జనవరి 7

కర్నూలుజిల్లా ఆళ్ళగడ్డ పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ గంగాధరరెడ్డికి అవినీతి ఆరోపణలపై సస్పెన్షన్ ఉత్తర్వు జారీ అయినట్లు తెలియవచ్చింది.

వీరు పెపెండు 78 లో శ్రీశైలంనుండి యిక్కడికి బదిలీ అయ్యారు. (—వి.)

మేలోగా ఎన్నికల అవకాశం లేదు

ఎన్నికల కమిషనర్ శ్రీ స్వామినాథన్ వెల్లడి

కలకత్తా, జనవరి 7

ఈ సంవత్సరం మే లోగా ఎన్నికల జరిపే అవకాశంలేదని ప్రధాన ఎన్నికల కమిషనర్ శ్రీ టి. స్వామినాథన్ నేడిక్కడ అన్నారు.

ఈరోజు ఉదయం గౌహతి వెళ్ళేముందు విలేకరుల ప్రశ్నలకు సమాధానమిస్తూ సార్వత్రిక ఎన్నికలకు ముందు నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ జరగవలసి వున్నదని, యిది ఏప్రిల్ మధ్య భాగానికి పూర్తవుతుందని శ్రీస్వామినాథన్ అన్నారు.

విలేకరుల ప్రశ్నకు సమాధానమిస్తూ రాజ్యాంగాన్ని సవరించే పక్షంలో సవరణ తుది రూపం ధరించిన 33 రోజుల తర్వాత ఎన్నికలు జరపవచ్చునని అన్నారు

1971 లో వున్న 26 కోటిమంది ఓటర్ల సంఖ్య 29 కోటికు పెరగవచ్చునని అన్నారు. ఎక్కువమంది ఓటర్లు ఉత్తర ప్రదేశ్‌లో వుంటారు.

కేరళలో ఎన్నికలు 1971 నెవెంబరు - అక్టోబరులోను, తమిళనాడు ఎన్నికలు 1976 ఏప్రిల్ - మార్చిలోను, మిగతా అన్నిరాష్ట్రాల ఎన్నికలు 1977 లోను జరగవలసి వుంటుంది.

ఓటర్ల జాబితా తయారీ ఏప్రిల్ నాటికి పూర్తవుతుందన్నారు

ఏడు రాష్ట్రాలలో నియోజకవర్గాల పునర్విభజన పూర్తికావలసి వున్నదని, ఇప్పటివరకు 16 రాష్ట్రాలలో పూర్తయిందని తెలిపారు. అస్సాం, మేఘాలయ మిజోరం, త్రిపుర లలో జనవరిలోను, రాజస్థాన్, పంజాబ్‌లో ఫిబ్రవరిలోను, పశ్చిమబెంగాల్ బీహార్, ఢిల్లీ, జమ్మూ, కాశ్మీర్‌లో మార్చి, ఏప్రిల్ నెలలలోను పూర్తవుతుందన్నారు.

ప్రధాన రాష్ట్రాలలోని లోక్‌సభ సీటులకు 5 లక్షలమంది, శాసనసభ సీటులకు 70 వేల మంది ఓటర్లు వుంటారని తెలిపారు.

ముఖ్యమంత్రికి టీచర్ల ప్రతినిధుల మెమొరాండం

హైదరాబాద్, జనవరి 7

విశ్వవిద్యాలయం, ప్రభుత్వ, ప్రైవేటు కళాశాల టీచర్ల అసోసియేషన్ల ప్రతినిధులు 15 మంది ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావును కలుసుకొని పునర్వ్యవస్థీకరించిన యు జి సి. స్కేళ్ళను వెంటనే అమలుపరచాలని కోరుతూ మెమొరాండం అందజేశారు.

విద్యాకమిటీ సిఫారసుల ప్రకారం ప్రతి అయిదు సంవత్సరాలకు ఒక న్యాయం యూనివర్సిటీ, కళాశాల టీచర్ల వేతన స్కేళ్ళను పునర్వ్యవస్థీకరించవలసి వున్నప్పటికి, 1966 నుండి అలా జరగలేదని మెమొరాండంలో వారు తెలియజేశారు.

యు జి సి స్కేళ్ళను అమలు పరచినందువల్ల అయ్యే అదనపు వ్యయంలో 80 శాతం కేంద్రం భరించి మిగిలిన సగంతో ఆ స్కేళ్ళను అమలు చేయటం ప్రభుత్వానికి ఏమంత కష్టంకాదని తెలిపారు.

మెమొరాండంలోని అంశాలను పరిశీలిస్తామని ముఖ్యమంత్రి హామీ యిచ్చారు.

ప్రతినిధివర్గంలో శాసనమండలి సభ్యులు శ్రీ యం. కె మాణిక్యాలావు, శ్రీయుతులు యన్. గౌసుద్దీన్, జి. యన్. దారి, రాజిరెడ్డి, ఎ. నాగయ్య, యం. వి సుబ్బారెడ్డి, చెన్నకేశవరెడ్డి, మాధవరెడ్డి, రసేషన్‌లు వున్నారు.

ప్రభుత్వానికి శ్రీరాములు విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 7

తిక్కవ జీతాల ఉద్యోగులను పెరుగుతున్న ధరలనుండి రక్షించాలని ప్రభుత్వం నిజంగా భావిస్తే నిత్యావసరవస్తువులను సరసమైన ధరలకు సరఫరాచేసే బాధ్యతను చేపట్టాలని యస్. జి. వో అసోసియేషన్ గౌరవాధ్యక్షులు శ్రీ ఎ. శ్రీరాములు నేడొక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

కరువుభత్యంపై ఒకప్రకటన చేస్తూ ఒక సంవత్సరం నుండి కరువుభత్యం చెల్లించవలసి వుండగా జనవరి నుండే చెల్లించటం ఉద్యోగుల బాధలను గుర్తించి నిరాకరించటమేనని అన్నారు.

66 కిలోల నల్లమందు స్వాధీనం

కటక్, జనవరి 7

అగ్నేయ రైల్వేలో ఇక్కడికి 15 కిలోమీటర్ల దూరంలో గంజాపి లాస్ రోడ్డు స్టేషన్‌లో పోలీసులు లక్షరూపాయల విలువగల 66 కిలోగ్రాముల నల్లమందును నిన్న స్వాధీనం చేసుకున్నారు.

నాలుగు చెక్కపెట్టెలలోవున్న ఈ నల్లమందును అక్కొన్నుండ కటలాన్‌రోడ్ స్టేషన్‌కు రైలులో పంపుతుండగా పట్టుబడ్డట్లు పోలీసు సూపరింటెండెంటు శ్రీ అప్పారావు తెలిపారు.

ఈ సందర్భంగా ఇద్దరిని అరెస్టు చేశారు.

బొంబాయికి తూర్పుశివార్లలోగల మహాపార్‌లో పోలీసులు రు. 3 లక్షల విలువగల దొంగవస్తువులను స్వాధీనం చేసుకున్నారు. వాటిలో జోళ్ళపట్టీలు, టేప్ రికార్డులు, ఆవరణాలు తదితరాలు వున్నాయి.

వాణిజ్య వివాదాల పరిష్కారం

రాష్ట్రపతి సూచన

న్యూఢిల్లీ, జనవరి 7

వాణిజ్యసంబంధమైన వివాదాలలో మధ్యవర్తి పరిష్కారానికి జరిగే ప్రయత్నాలలో సాంకేతిక పరమైన క్లిష్టమైన, న్యాయాలాలను పాటించటంవల్ల రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ నేడు తన ప్రతిపాదనను వ్యక్తం చేశారు.

మధ్యవర్తి పరిష్కారాలు న్యాయస్థానాల కార్య నిర్వహణ పద్ధతుల లాగే తయారైతే, ఆ మేరకు యీ ప్రయత్నాలు ఆశించిన ప్రయోజనాన్ని చేకూర్చలేవని ఆయన పేర్కొన్నారు.

అంతర్జాతీయ మధ్యవర్తి పరిష్కారాల మహాసభ భారతశాఖ ఆహ్వానం మేరకు వర్తమానదేశంలో జరగటం యిదే ప్రథమం.

మధ్యవర్తిత్వ,పరిష్కారాలు సంప్రదాయం అవటం అవి ఏ మేరకు సులువుగాను స్వల్ప వ్యయంతో కూడుకున్నవిగాను, త్వరలో పరిష్కారమయ్యేవిగాను వుంటాయన్న దానిపై ఆధారపడి వుంటాయని అన్నారు.

భారత రాజ్యాంగం ఈ రకమైన పరిష్కారాలనే ప్రోత్సహిస్తుందన్న విషయాన్ని పేర్కొంటూ చట్టాలకూడా ఆదిశలో రూపొందించబడాలని అన్నారు.

వ్యక్తులమధ్యనే కాకుండా దేశాలమధ్య తలెత్తే వివాదాల పరిష్కారానికి కూడా ఈ రకమైన పద్ధతులను అవలంబించాలని సలహాయిచ్చారు.

సదస్సులో శ్రీ కె. కె. బిర్లా మాట్లాడుతూ వాణిజ్య వివాదాల పరిష్కారానికై మధ్యవర్తిత్వ పద్ధతుల్లో సమన్వయం అవసరమని పేర్కొన్నారు.

విద్యుత్ కార్మికుల డిమాండ్లపై బోర్డుతో ఒప్పందం

హైదరాబాద్, జనవరి 7

విద్యుత్ కార్మికుల డిమాండ్లపై విద్యుత్ బోర్డు చైర్మన్‌తో నిన్నరాత్రి పొద్దుపోయిన తరువాత ఒక ఒప్పందం కుదిరిందని విద్యుత్ కార్మికుల యూనియన్ల సంయుక్త కార్యాచరణ కమిటీ కన్వీనర్ శ్రీ ఎ. వెంకటేశం విన్న ఇక్కడ తెలియజేశారు.

కార్మికులందరికి 1974 ఏప్రిల్ నుండి రు. 10 ల తాత్కాలిక వచనాయాన్ని చెల్లించటానికి బోర్డు అంగీకరించిందని అన్నారు. 1975 జనవరి 1 వ తేదీనుండి యస్ యం ఆర్. కార్మికుల దినవేతనాలను 50 పైసలు పెంచటానికి, 1975 జనవరి 1 నుండి కంటింజెంట్ సిబ్బంది వేతనాలను నెలకు రు. 15 ల పెంచటానికి కూడా బోర్డు అంగీకరించిందని అన్నారు.

సిగ్రోల దుర్భర పరిస్థితులు

ఐ. రా. వ. జనవరి 6

దక్షిణాఫ్రికా జనాభాలో 70 శాతం వరకు వున్న నల్లజాతి ప్రజలకు మొత్తం దేశ ఆదాయంలో 20 శాతం మాత్రమే అందిస్తున్నదని బ్రూస్ పామాజక అభివృద్ధి కమిషన్‌కు సమర్పించిన నివేదికలో తెలియజేశారు.

దక్షిణాఫ్రికాలో పరిస్థితులు అన్న శీర్షికతో యీ నివేదిక వున్నది. దేశంలోని మొత్తం భూమిలో 13 శాతం మాత్రమే నల్లజాతివారిక్రింద వున్నదని తెలిపారు.

సమ్మెలు, లాకౌట్లపై నిషేధం: బంగ్లాదేశ్

ప్రభుత్వంచే

ఢాకా, జనవరి 7

బంగ్లాదేశ్ ప్రభుత్వం సమ్మెలను, లాకౌట్లను నిషేధించింది. అహింసాయుత లాకౌట్లపై, ప్రదర్శనలపై కూడా ఆంక్షలు విధించింది. దేశంలో నిత్యావసరవస్తువుల సరఫరాను కొనసాగించేందుకు, భద్రత నిమిత్తం ఈ చర్యలు తీసుకున్నట్లు బంగ్లా ప్రభుత్వం తెలిపింది

ప్రభుత్వ సంస్థలు, స్థానిక సంస్థలు అటానమస్, సెమి అటానమస్ సంస్థలలో పనిచేస్తున్న ఉద్యోగుల సంస్థలపై నిషేధం విధించింది.

ఈ వార్తలు నిన్నటినుండి అమలులోకి వచ్చాయి.

బంగ్లాదేశ్‌లో గత సంవత్సరం డిసెంబరు 28 న అత్యవసర పరిస్థితిని ప్రకటించిన విషయం పాఠకులకు విదితమే.

నేపాల్ ప్రధాని పర్యటన వాయిదా

బంగ్లాదేశ్‌లో జనవరి 10 నుండి ప్రారంభం కావలసిన నేపాల్ ప్రధాని పర్యటనను వాయిదా వేసినట్లు అధికార వర్గాలు తెలియజేశాయి. పర్యటన వాయిదాకు కారణాలను ఈ వర్గాలు తెలియజేయలేదు

పెద్ద హత్యకు రిహార్సల్‌గా జరిగిన మిశ్రా హత్య

గాంధీజీ పేరవూరేగేవారిపై ప్రధాని విమర్శ

న్యూఢిల్లీ, జనవరి 7

రైల్వేమంత్రి శ్రీ లలితనారాయణమిశ్రా హత్య ఒక పెద్ద హత్యచేయడానికి జరిగిన రిహార్సల్ మాత్రమేనని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడు యిక్కడ శ్రీ మిశ్రా స్మారకార్థం జరిగిన ఒక బహిరంగ సభలో అన్నారు.

శ్రీ జయప్రకాశ్ నారాయణ ఎవరిపైగురి ఎక్కుపెట్టారో అందరికీ తెలుసునని ఆమె అన్నారు

తన లక్ష్యం శ్రీ మిశ్రా కాదని నిన్న శ్రీ జయప్రకాశ్ చేసినట్టు చెప్పబడుతున్న ప్రసంగాన్ని ఆమె విశదంగా సమర్థించారు

నేనే ఒకవేళ హత్య చేయబడినట్లయితే ఆమె తన విధానాలన్నిటినే తనిపోయిందని చెప్పేవారని శ్రీమతి గాంధీ అన్నారు.

శ్రీ మిశ్రా హత్య కట్టుదిట్టమైన పథకం ప్రకారం జరిగిందనీ అది అతి ప్రమాదకరమైనదనీ ఆమె అన్నారు.

శ్రీ మిశ్రా మృతి నిన్నదేహంగా దీహాదుకు, కాంగ్రెసుకు మొత్తంగా ఒకదెబ్బేనని అయితే ఈ దెబ్బవల్ల కాంగ్రెసు బిందెర వందిరై పోదని ప్రధాని అన్నారు.

హింసాయుత చర్యలకు వ్యతిరేకంగా ప్రజలు పోరాడారు. సత్యంపేర, గాంధీజీ పేర వూరేగుతున్న వారికి ప్రజాస్వామ్యంపైన నమ్మకం లేకపోవడం ఏదో కారణమని శ్రీమతి గాంధీ అన్నారు

గాంధీకి ప్రతీక జనసంఘా?

జనసంఘ్, ఆర్. యస్. యస్ లు సహా సన్నదని వారు అన్నారు.

యదాతథంగా ఎవరైనా గాంధీ మార్గంలో దేశాన్ని ఎలా నడిపిస్తారోనని ఆమె ఆశ్చర్యం వెలిబుచ్చారు. మహాత్మాగాంధీ హత్యకుముందు ఇటువంటిహింసాయుతవాతావరణమేస్మృష్టించబడింది శ్రీ మిశ్రా హత్య ఆందోళన కల్గించింది. దేశం కట్టుబడివున్న సూత్రాలు, విధానాలపై దాడికి ఉద్దేశించిన ఈ హత్య మరింత ఆందోళన కల్గించింది.

దేశం అనుసరిస్తున్న విధానాలను దేశంలోని కొన్ని శక్తులు, కొన్ని విదేశాలు వ్యతిరేకిస్తున్నాయి భారతదేశం స్వతంత్రంగా వ్యవహరించడం ఆదేశాలకు ఇష్టంలేదు భారత్‌ను తాము బలపరచక పోవటానికి యిదే కారణమని కొన్ని దేశాల నాయకులు నాకు చెప్పారు కూడా అని ఆమె అన్నారు. కాంగ్రెస్‌పార్టీ ఎన్నోమంచిపనులు చేసింది. కాంగ్రెస్‌పార్టీ ఎన్నోతప్పులుకూడా చేసింది. మహాత్మాగాంధీ అభిలాషలు అనుసరచటంలో పరిపక్వమైంది అయితే ఆయన ప్రవచించిన ప్రాథమికసూత్రాలైన అహింస, మంచి పొరుగు సంబంధాలు, శాంతి నుండి మాత్రం వైదొలగలేదని ప్రధాని అన్నారు.

శ్రీ మిశ్రా తన లక్ష్యం కాదని శ్రీ జయప్రకాశ్ చేసిన ప్రసంగాలను అంతకు ముందు సభలో మాట్లాడిన కేంద్ర మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బహుగుణలు నిరసించారు. అలా అనటంలో శ్రీ జయప్రకాశ్ ఆశయంలో మరో వ్యక్తి వున్నట్టు కనిపిస్తున్నదని వారు అన్నారు.

భారీ ఇంజనీరింగ్ పరిశ్రమల అభివృద్ధికి సోవియట్ సాయం

పరిశ్రమలశాఖ మంత్రి శ్రీ పాయ్ ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 7

ఉక్కు ఫ్యాక్టరీలకు అవసరమగు విడిభాగాలు ఎగుమతికి మంచి అవకాశాలున్నాయని పారిశ్రమికాభివృద్ధి పరిశ్రమలశాఖ మంత్రి శ్రీ టి. ఎ. పాయ్ తెలియజేశారు.

"భారత సోవియట్ సహకార 20 వ వార్షికోత్సవం సందర్భంగా సోవియట్ లాండ్‌కు యిచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పై విధంగా తెలియజేశారు

ఈ నెలాఖరులో ఇక్కడికి రానున్న సోవియట్ ప్రతినిధివర్గంతో రాంచి కర్మాగారం మిగులు ఉత్పత్తి శక్తిని, వర్తమాన దేశాల అభివృద్ధికి సహాయం చేసేందుకు ఏ విధంగా ఉపయోగించుకోవచ్చునన్నదే విషయంపై చర్చలు జరుపుతానని అన్నారు.

రాంచీలో భారీ ఇంజనీరింగ్ పరిశ్రమల అభివృద్ధికి సోవియట్ నిర్వహించిన పాత్రకు అభినందనలు తెలియజేస్తూ గత 20 సంవత్సరాలలో విశిష్ట పరిశ్రమల స్థాపనకు సోవియట్ అందచేసిన సహకారం మూలంగా మౌలిక పరిశ్రమల విషయంలో దేశం దాదాపు స్వయంసమృద్ధిని సాధించగలిగిందని అన్నారు.

భిలాయ్ ఉక్కు కర్మాగారానికి అవసరమైన విడిభాగాలకోసం భారత్‌కు 11 శాతం సరఫరాచేసేందని, అయితేకొరాపుట్ హ్యాక్టరీకి అవసరమగు విడి పరికరాలలో 91 శాతం దేశంలోనే ఉత్పత్తిఅవుతున్నాయనిఅన్నారు

ఈ విషయంలో రాంచి కర్మాగారంకీలకమైనపాత్రను నిర్వహించిందన్నారు.

అత్యంత సుస్థితమైన విద్యుత్ పరికరాలు ఉత్పత్తిచేసే ఆదు దేశాలలో భారతదేశం ఒకటని అన్నారు. ఈ విషయంలో హరిద్వార్‌లోని భారీ విద్యుత్ పరికరాల కర్మాగారం గణనీయమైన పాత్రను నిర్వహించిందని అన్నారు.

రు. 2 వేలతో సూట్‌కేసు చోరీ; దొంగ అరెస్టు

రాజమండ్రి, జనవరి 7

రాజమండ్రి కోటిపల్లి బస్టాండుదగ్గర పెట్రోలుబంకువద్ద రు. 2 వేలున్న సూట్‌కేసును ఎత్తుకుపోయిన దొంగను 2 వ టౌన్ పోలీసులు అరెస్టుచేశారు

ఈనెల 2వ తేదీ ఉదయం 11 గంటలకు మండపేట వాస్తవ్యులు శ్రీ నల్లూరి లక్ష్మీనారాయణ పెట్రోలుబంకు అడుగుముందు సూట్‌కేసుపెట్టి తన స్కూటరును గాలికొట్టించుకొని సూట్‌కేసు మరచి కొంతదూరంవెళ్ళి తిరిగివచ్చేసరికి సూట్‌కేసులేదు

వెంటనే 2 వ టౌన్ పోలీసుస్టేషన్‌లో రిపోర్టుచేయగా సబ్ ఇన్‌స్పెక్టరు దామోదరరావు వచ్చి బంకులో పనిచేస్తున్నవారిని అనుమానించి, ప్రశ్నించగా మయినావు చిన్నారావు దొంగిలించినట్లు తేలింది. సూట్‌కేసును స్వాధీనం చేసుకొని. చిన్నారావును అరెస్టుచేసి కోర్టుకు పంపారు. (వి. వి.)

అన్ని ముఖ్య కేంద్రాలలో
జనవరి 12 విడుదల
ఉదయం ఆటతో ప్రారంభం



రజతోత్సవ చిత్రం

సురేష్ మూవీస్ వారి
రంగుల చిత్రం

ప్రేమనగర్

నిర్మాత: డి. రామానాయుడు
దర్శకత్వం: కె. ఎస్. ప్రకాశరావు

నవయుగ

భారత కమ్యూనిస్టుపార్టీ 10 వ మహాసభ

విశాలాంధ్ర ప్రత్యేక సంచిక

జనవరి 26 వ తేదీన వెలువడుతుంది

1961 లో విజయవాడలో జరిగిన 6 వ పార్టీ మహాసభ అనాయకు నేడు తిరిగి ఇదే విజయవాడలో జరుగనున్న 10 వ మహాసభ వరకు - ముఖ్యంగా 1964 లో కమ్యూనిస్టు ఉద్యమంలో వచ్చిన చీలిక తదుపరి భారత కమ్యూనిస్టు ఉద్యమంలో సంభవించిన పరిణామాలు మార్క్సిజం - లెనినిజాన్ని భారతదేశ ప్రత్యేక పరిస్థితులకు అన్వయించుకోవటంలో అనుసరించి నేటివరకు జరిగిన సిద్ధాంత పోరాటం. అనాటినుండి నేటివరకు భారత రాజకీయ రంగంలో సంభవించిన మహత్తర పరిణామాలు అయా సందర్భాలలో కమ్యూనిస్టుపార్టీ అవలంబించిన వైఖరులు, ఆంధ్రప్రదేశ్‌లో కమ్యూనిస్టుపార్టీ విజయాలు అంతర్జాతీయ రంగంలో పరిణామాలు అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమం సాధారణ సంధి పొందిన విజయాలు పెట్టుబడిదారీ ప్రపంచంలో సంక్షోభం, సోషలిస్టు ప్రపంచ పురోగమనం ఈ పరిణామాలన్నింటి నుండి స్వాధ్యాయ నేడు భారతదేశంలో ఏర్పడిన ప్రత్యేక పరిస్థితి వరకు మార్క్సిజం అనేక అర్థాలకు లోనైన, అత్యంత ప్రధానమైన అంశాలపై ప్రముఖ రచనలతో, విశాలాంధ్ర ప్రత్యేక సంచిక కళ్ళకు వైభవోపేతమై 40 పేజీలలో వెలువడనుంది.

పాఠకులు ఎజెంటు గమనించ ప్రార్థన

సంక్రాంతి కానుకగా
20% స్పెషల్ రిబేటు
(10%+10%)
"కోప్‌పాబ్రిక్స్"
చేనేత వస్త్రాల చిల్లరఅమ్మకంపై
జనవరి 15 వరకు మాత్రమే (14 వ తేదీ మినహా)
ఆంధ్రప్రదేశ్ అంతటా మరియు యితర పెద్ద పట్టణాలలో గల మా విక్రయకాంతలో యీ 20% స్పెషల్ రిబేటు తో విక్రయించబడుతున్నది.
జి. సూర్యం (బిజినెస్ మేనేజరు)
ఆంధ్ర చేనేత సహకార సంఘము లిమిటెడ్, విజయవాడ-3.

మార్క్స్, ఎంగెల్స్ రచనల సంపూర్ణ సంకలనం ప్రచురణ

లండన్, జనవరి 7

కార్ల్ మార్క్స్, ఫ్రెడరిక్ ఎంగెల్స్‌ల రచనల పూర్తి సంకలనాన్ని ఇంగ్లీషులో మొదటి మొదటిసారిగా ప్రచురించారు.

పూర్తి వివరణలతో సంకలనంచేసిన మొదటి 50 వాల్యూమ్‌లు శుక్రవారం అమ్మకానికి విడుదల చేశారు మిగిలిన వాల్యూమ్ ప్రచురణను మరో 8 లేక 10 సంవత్సరాలు పట్టవచ్చునని లండన్ మార్క్సిస్టు రచనల ప్రచురణ కర్తలైన లారెన్స్ అండ్ విషర్ట్ సంస్థ నిన్న వ్రకటించింది

గతంలో ఆర్మనీ, రష్యన్ భాషలలో మాత్రమే 40 వాల్యూమ్‌ల మార్క్స్ ఎంగెల్స్‌ల సంకలనం వుండేది, అదికూడా ఇంగ్లీషులో ప్రస్తుతం ప్రచురించిన దాని కన్నా సంపూర్ణమైన దికావు అని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ జెఫ్రీ స్కిల్లా తెలిపారు. మార్క్స్, ఎంగెల్స్‌ల సమగ్ర ఉద్దేశ్యం, ఎడిటింగ్ తదితర మహత్తర కార్యక్రమం పరిపూర్తి చేసేందుకు రెండవ ప్రపంచ యుద్ధంవల్ల యింత ఆలస్యం జరిగింది మార్క్స్ చేతివ్రాత అర్థం చేసుకోవటం దాదాకష్టం. ఆయన అనేక భాషలలో రాశారు. మార్క్స్ వ్రాతప్రతులను అధ్యయనం అర్థం చేసుకోవటానికి అనేకమంది పండితులు తమ జీవితి కాలాలను వెచ్చించారు.

"వారు రాసిన పుస్తకాలు అపారంగా వున్నాయి. వారిద్దరు కొన్ని రాగితాలను మాత్రమేపారవేశారు. మొదటిదశకు చెందిన ప్రేమలేఖలుకూడ కాపాడబడివున్నాయి. అలాగే వారి కావ్యాలు, సిద్ధాంత వ్యాసాలు భద్రపరిచబడి వున్నాయి. వారిద్దరు మధ్య లేఖలే 13 వాల్యూమ్‌ల వరకు వున్నాయి. గతంలో వీరి లేఖలను ఎంపికచేసి ఒక్క వాల్యూమ్ మాత్రమే ప్రచురించబడింది.

ప్రత్యేకంగా కొనుగోలుచేసిన కంప్యూటర్ యంత్రంద్వారా ఈ పుస్తకాలను మా స్టోర్స్ లో ప్రచురించాడు. మార్క్స్, ఎంగెల్స్ పూర్తి సంకలనం ప్రచురణ ప్రాజెక్టును బ్రిటన్, అమెరికా, సోవియట్ కమ్యూనిస్టుపార్టీలు కలసి రూపొందించాయి.

రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభానికి ముందు మార్క్స్ - ఎంగెల్స్ వ్రాతప్రతులు జర్మనీ సోషలిస్టుపార్టీ ఆస్తిగా వుండేవి. యుద్ధం ప్రారంభానికి కొద్దికాలం ముందుగా మొత్తం పురాతన వ్రాతప్రతులన్నింటిని రు. 2 895,000 లకు సోషలిస్టుపార్టీ హాలెండ్‌లోని సామాజిక చరిత్రసంస్థకు అమ్మింది. ఈ వ్రతులనూరైలుద్వారా హాలెండ్‌కుతరలించారు 1940 లో నాజీలు హాలెండ్‌లో ప్రవేశించిన వెంటనే యావాదిగా బూటిలు ప్రారంభించారు. మార్క్స్ - ఎంగెల్స్ పేపర్ల కొరకు వారు వెదికారు అయితే వాటికి రైలు కనిపించలేదు. విలువైన వాటినన్నింటిని తిరిగి ఇంగ్లాండుకు పంపించడం జరిగింది

యుద్ధంముగిసేవరకు వాటిని ఆర్థిక పత్తి, సామాజిక చరిత్రకారుడు జి. డి. హెచ్ కోలే భద్రపరచారు. తర్వాత యుద్ధంముగిసినతర్వాత హాలెండ్ సంస్థకు అప్పగించడం జరిగింది. మాస్కోలోని మార్క్స్, ఎంగెల్స్, లెనిన్ ఇన్‌స్టిట్యూట్ వద్ద అనేక వ్రాతప్రతులు హాట్‌స్టాట్ కాపీలు, డాక్యుమెంట్లు వున్నాయి ఇవి అన్ని మొదటిసారిగా ఇంగ్లీషు సంకలనంలో ప్రచురిస్తున్నాం. అని కోలే వివరించారు.

విశాలాంధ్ర

1975 జనవరి 8 బుధవారం

కిసింగర్ బెదిరింపు

పశ్చిమాసియా సమస్య ఉద్రిక్త స్థితికి చేరుకుంటున్న ప్రస్తుత పరిస్థితిలో అమెరికా విదేశాంగ మంత్రి కిసింగర్ అరబ్ దేశాలను బెదిరిస్తూ చేసిన ప్రకటన గమనార్హం. ఈ సమస్య పరిష్కారానికి అరబ్ దేశాలు కనుక గతంలోవలె తమకు చేసున్న నూనె సరఫరాలపై విషేధాన్ని తిరిగి విధించ జూనికి పూనుకొంటే ఆ దేశాలలోని నూనె ఉత్పత్తి కేంద్రాలను స్వాధీనం చేసుకొంటుందని ప్రకటించడం అంటే వాస్తవానికి అది తలబిగుసుతో కూడిన యుద్ధ ప్రకటనగానే పరిగణించాలి. వర్ధమాన దేశాలు సామ్రాజ్యవాదుల ఆర్థిక, రాజకీయ ప్రయోజనాలకు భిన్నంగా తమ తమ జాతీయ ప్రయోజనాల దృష్ట్యా కొన్ని చర్యలు తీసుకొన్నపుడల్లా సామ్రాజ్యవాదులు, ముఖ్యంగా అమెరికా ప్రభుత్వాధినేతలు అనుసరిస్తున్న వైఖరి కొనసాగింపుకు కిసింగర్ పై రుళిపింపు తాజా నిదర్శనం.

వర్ధమాన దేశాలలోని జాతీయ, సహజ వనరులను తమ తమ అభివృద్ధి ప్రయోజనాల కనుగుణ్యంగా తమకు తోచినట్లు వినియోగించుకోడానికి గల సార్వభౌమాధికార హక్కులను ఐరాసకూడా యిటీవల అత్యధిక సంఖ్యాక సభ్య దేశాలతోడ్పాటుతో ధృవీకరిస్తూ ఆమోదించింది. ఈ చారిత్రాత్మక తీర్మానానికి అమెరికా సామ్రాజ్యవాద ప్రభుత్వం విసిరిన ప్రత్యక్ష సవాలే కిసింగర్ ప్రకటన. తమకుగల ఆర్థిక, పారిశ్రామిక, సైనిక బాటవాన్ని తరుణ స్వాతంత్ర్యదేశాల ప్రయోజనాలను కాలరాచేందుకు పదేపదే దుర్వినియోగం చేస్తున్న సామ్రాజ్యవాదులకు అరబ్ దేశాలు నూనె ఆయుధాన్ని రాజకీయసమస్యల పరిష్కారానికి వినియోగించకూడదని ధర్మపన్నాలు చెప్పే, మొరటు బెదిరింపులుచేసే నైతిక, రాజకీయ హక్కు ఎక్కడిది? ఏ అంతర్జాతీయ న్యాయసూత్రాల ప్రకారం తమకు యిష్టంకాని విధానాలను ఆచరించమని, అలాకాకపోతే ఆయా ప్రభుత్వాలను కూలదోస్తామని వర్ధమాన దేశాలను ఆదేశించే హక్కు అమెరికాకు దఖలు పడింది?

పశ్చిమాసియా సమస్య పరిష్కారానికి అవరోధంగా వున్నది అమెరికా మిత్రదేశమైన ఇజ్రాయిల్ అన్నది ప్రపంచమంతా గుర్తించిన సత్యం. భద్రతా సంఘం తీర్మానాలను త్రోసిరాజని వ్యవహరిస్తున్న ఇజ్రాయిల్‌ను వెనకేసుకొని రావడంతో ఆ సమస్య అలా రాజుకుంటూ వుండటానికి అమెరికా, వ్యక్తిగతంగా ఆమధ్య 'శాంతిదూత' నాటకం కట్టిన కిసింగర్‌ది ప్రధాన బాధ్యత. ఇజ్రాయిల్ దురాక్రమణకు గురైంది అరబ్ దేశాలు; ఆ సమస్య పరిష్కారానికి ఎప్పటికప్పుడు చొరవచూపించినవి అరబ్ దేశాలు. కాగా అరబ్ దేశాలను, వాటి న్యాయమైన వైఖరిని సమర్థిస్తున్న దేశాలను, ఐరాసను నిందించి బెదిరింపు అస్త్రం పూనుకోడంతో అమెరికా ప్రభుత్వ విధాన నిర్ణేతలు ఎప్పటికప్పుడు సామ్రాజ్యవాదులుగాతమ అసలు రంగు బయట పెట్టుకొంటున్నారు. అదే కిసింగర్ తాజా బెదిరింపు సారాంశం.

చికిత్సలో జాప్యంవల్ల మిశ్రా మృతి

డాక్టర్ సాహి వెలడి

పాట్నా, జనవరి 6

బాంబుదెబ్బకు గురైన రైల్వే మంత్రి శ్రీ మిశ్రాకు చికిత్స ఏర్పాట్లు చేయడంలో తీవ్రమైన జాప్యం జరిగిందని దానాపూరి ఆసుపత్రిలో ఆయనకు చికిత్సచేసిన డాక్టరీ యూ యన్. సాహి వెలడించారు. ఆయనను పరిశీలిస్తున్న రైల్వే డాక్టరు నిర్లక్ష్యంగా వ్యవహరించారని కనీసం పాట్నా జంక్షన్‌లోనైనా ఆయనకు అవకాశం యిచ్చినచో శ్రీ మిశ్రా బ్రతికివుండేవారని మిశ్రా సోదరుడు ఇటుంబి డాక్టరు శ్రీ ఎ. కె. దత్తా పత్రికల వారికి చెప్పారు.

గాయపడ్డ వ్యక్తిని వెంటనే సమీపంలో వున్న ఆసుపత్రికిగానీ సర్జన్ వద్దకుగానీ తీసుకెళ్ళకపోవడం వైద్య శాస్త్రంలో ప్రాథమిక సూత్రమని దత్తా అన్నారు.

పాట్నా స్టేషన్‌లో మిశ్రా సృహతాను కలుసుకోవడానికి రైల్వే అధికారుల అనుమతి సంపాదించే వ్యక్తి ఎవరూ లేకపోయారని డాక్టరు దత్తా వివరాలు వెల్లడించారు.

కనీసం జగన్నాథమిశ్రా కుటుంబ సభ్యులైనా అక్కడవుంటే యింతదారుణం జరిగేదికాదనీ, మిశ్రా సోదరులు రైల్వే లైను ప్రారంభోత్సవం అనంతరం పైషర్ రైలులో ముజఫర్‌పూర్ చేరుకుంటారని జగన్నాథ మిశ్రా కుటుంబీకులంతా అక్కడికి చేరుకున్నారని శ్రీదత్తా తెలిపారు.

అచూకీ తెల్పినవారికి 20 వేలు బహుమతి

సమస్తిపూర్ బాంబు పేలుడుఘటనను గురించి

పాట్నా, జనవరి 6

రైల్వే మంత్రి శ్రీ మిశ్రా, మరో ముగ్గురి మృతికి కారణభూతమైన సమస్తిపూర్ బాంబు పేలుడు ఘటనను సంబంధించిన అచూకీ తెలిసినవారికి రు. 20 వేలు బహుమతి ఇవ్వబడుతుందని, బీహారుముఖ్యమంత్రి శ్రీ అబ్దుల్ గఫూర్ నేడిక్కడ ప్రకటించారు.

ఈ ఘటనలో మొదట నలుగురు మృతి చెందినట్లు తెల్పిన అధికారులు ఆ తరువాత ముగ్గురు మరణించినట్లు సవరించుకున్నారు.

ప్రక్కదారిపట్టించే "సంపూర్ణ విప్లవం"

—శ్రీ డాంగే పత్రికా గోష్ఠి

తిరువనంతపురం, జనవరి 6

శ్రీ జయప్రకాశ్ నారాయణ చెప్పుతున్న "సంపూర్ణ విప్లవం" ప్రజల దృష్టిని సామ్రాజ్య వ్యతిరేక పోరాటం నుండి మళ్ళించడమేనని, పెరుగుతున్న ప్రగతిశీల శక్తులను దెబ్బతీయటానికి ఉద్దేశించిందని నేడు యిక్కడ పత్రికా సమావేశంలో కమ్యూనిస్టుపార్టీ చైర్మన్ శ్రీ ఎస్. ఎ. డాంగే స్పష్టీకరించారు.

రైల్వే మంత్రి శ్రీ మిశ్రాపై బాంబు దాడిని ప్రస్తావిస్తూ యిది ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, పతినిధిని హత్యచేయటమేనని ఈ హత్య విప్లవ వతీమాతళ కుటుంబాన్ని గడుల ఉపయోగిస్తుందిఅని ఆయన వివరించారు. ఇది వ్యక్తిగత హత్య సమస్య కానేకాదు. పలుముఖాలుగా విస్తరిస్తున్న విప్లవ ప్రతీఘాత చర్యఅని అన్నారు.

శ్రీ మిశ్రాకు లైసెన్సు కుంభకోణంలో సంబంధమున్నట్టు పార్లమెంటులో కమ్యూనిస్టేతర ప్రతిపక్షాలు ఇచ్చిన ఆధారాలేకపోయాయి. ఆ పైళ్లలో శ్రీ మిశ్రాకు సంబంధమున్నట్టు ఎక్కడా దాఖలా లేదని శ్రీ డాంగే ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

తొలగింపబడ్డ రైల్వే ఉద్యోగులందరినీ తిరిగి తీసుకోవడానికి శ్రీ మిశ్రాప్రయత్నిస్తూ వచ్చారు. కాని కొందరు విరసంకుటాలకోసం దీనిని వ్యతిరేకించారని ఆయన చెప్పారు.

గతంలో మార్క్సిస్టుపార్టీ నాయకులు శ్రీ జ్యోతిబాసుపై జరిగిన కాల్పులను ప్రస్తావిస్తూ ఆ ఘటనపై విచారణ జరగలేదనీ, యింతవరకు హంతకుల ఆచూకీ తెలియనేలేదని విచారణలు జరుగుతున్న తీరు తెలిపారు. "శ్రీ జ్యోతిబాసుపై జరిగిన దాడిపై విచారణ జరిపించాలని కామ్రేడ్ నంబూద్రిపాద్ ఎందుకు డిమాండ్ చేయలేదు" అని ప్రశ్నిస్తూ "శ్రీ జ్యోతిబాసును కాల్చివేసినా ఫరవాలేదని భావించారేమో?" అని శ్రీ డాంగే అన్నారు.

కాంగ్రెస్‌లో కొందరు అభివృద్ధి నిరోధకులున్నమాట వాస్తవమే. కాని అందులో ప్రగతిశీలవర్గాలుకూడా వున్నాయనే అంశాన్ని మరచిపోగూడదని ఆయన ఎత్తిచూపారు.

కేరళ ఐక్యసంఘటన ప్రయోగం

కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలగం కేరళ ఐక్యసంఘటన ప్రభుత్వ ప్రయోగం ఒక మంచి పరిణామమని ఆయన అన్నారు.

ఇందులో మార్క్సిస్టుపార్టీ, యింకా కేరళ కాంగ్రెస్‌లో వికృతక్షుద్రశక్తులచేతిలోయింకా బాగావుందేదనీ అవుడు అదొక ఆదర్శప్రాయమైన నామవక్ష ప్రజాతంత్ర ప్రభుత్వంగా వుండేదని ఆయన అన్నారు.

ఉప ఎన్నికల ఫలితాలు

హైదరాబాద్, జనవరి 6

కర్నూలుజిల్లా కోయిలకుంట్ల శాసనసభ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికలో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ యం. వి. సుబ్బారెడ్డి గెలుపొందారు.

ఓట్ల వివరాలు: శ్రీ యం. వి. సుబ్బారెడ్డి (కాం) 31 178, శ్రీ బి. రామస్వామి రెడ్డి (ఇం) 23,252, శ్రీ కె. సుబ్బారెడ్డి (ఇం)10,792, శ్రీమతి అనిసమ్మ(ఇం)568.

అనంతపూర్ జిల్లా రాయదుర్గ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ పి. వెంకటనారాయణ గెలుపొందారు.

ఓట్ల వివరాలు: శ్రీ పి. వెంకటనారాయణ (కాం) 37,108, శ్రీ కె. రంగప్ప (ఇం) 19 046

యాజలిలో బాంబు పేలుళ్లు

హైదరాబాద్, జనవరి 6

గుంటూరుజిల్లా బాపట్ల తాలూకా యాజలి గ్రామంలో విన్న వేకువజామున ఒక యింట్లో 20 నాటుబాంబులు పేలినట్టు నేడు యిక్కడి పోలీసు ప్రధాన కార్యాలయానికి సమాచారం అందింది.

పేలుడు శబ్దానికి మేలుకొన్న యిరుగు పొరుగువారు పారిపోతున్న నలుగురిలో యిద్దరిని పట్టుకున్నారు. పేలిన బాంబు ముక్కలతోపాటుఒక పేలనటువంటిబాంబును స్వాధీనంచేసుకోవటం జరిగింది

తిరిగి అతుకబడ తెగిపోయిన చెయ్యి

మాస్కో, జనవరి 6

21 సంవత్సరాల యువతియొక్క తెగిపోయిన చెయ్యిని సోవియట్ సర్జన్లు జయప్రదంగా అతికించారు.

గత కొద్దినెలల్రితం ప్రమాదం వల్ల చెయ్యితెగిపోయిన యువతిని వెంటనే స్కిరిపిపోవ్‌స్కీ ఇన్‌స్టిట్యూట్‌కు తెచ్చారు. ఆమె చెయ్యి నాలుగుగంటలపాటు జరిగిన ఆపరేషన్ అనంతరం అతికింది.

ధ్వంసమైన కణ సముదాయాలను తొలగించి, తెగిపోయిన నరాలను పునరుద్ధరించి ఎముకలను లోహపు పిన్నుతో సర్జన్లు కలిపారు తరువాత ఆ స్త్రీకి సోవియట్ ఆరోగ్య మంత్రి ప్రొఫెసర్ బోరిస్ పెత్రోవస్కీ చాలా కిత్వాన శస్త్ర చికిత్సల్యిందం జయప్రదంగా ప్రయోగిక శస్త్ర చికిత్స జరిగింది.

వెలూరు ఆస్పత్రి కార్మికుల సమ్మె

వెల్లూరు జనవరి 7

రాయవెల్లూరు క్రిస్టియన్ మెడికల్ కాలేజి ఆస్పత్రిలో కార్మికులు ఆకస్మిక సమ్మె చేయడంలో ఆస్పత్రి పని స్తంభించిపోయింది.

కర్ఫ్యూ. విధిసరవరా నిలిచిపోయింది, బ్లడ్ సప్లయ్ వార్డును పూర్తిగా మూసివేశారు

విశాఖపట్నంలో రేవు కార్మికుల ప్రదర్శన

విశాఖపట్నం, జనవరి 6

రేవు కార్మికులు జనవరి 16 న ప్రారంభించబోయే నిరవధిక సమ్మెకు నాందిగా నేడు రేవు కార్యాలయాలముందు ప్రదర్శన జరిపారు.

ఆల్ ఇండియా పోర్టు అండ్ డాక్ వర్కర్స్ ఫెడరేషన్‌కు అనుబంధంగాఉన్న ఈ కార్మిక సంఘం ద్విసభ్య సంప్రదింపులు జరపాలని, రు. 100 జీతాన్నాలిక భృతి చెల్లించాలని డిమాండ్ చేస్తున్నది.

త్రిపాఠితో రేవు కార్మికుల ప్రతినిధుల చర్చలు నేడే

శ్రీ భద్రం వెల్లడి

విశాఖపట్నం, జనవరి 7

మూడు అఖిలభారత ఫెడరేషన్లకు అనుబంధంగాఉన్న రేవు కార్మికుల యూనియన్ల ప్రతినిధులు ముగ్గురుగల ప్రతినిధి వర్గంరేపు ఢిల్లీలో నౌకారవాణాశాఖామంత్రి శ్రీ త్రిపాఠితో కలుసుకుంటుందని మంత్రి ఆహ్వానంపైననే సమావేశం జరుగుతున్నదని ఎ. ఐ. టి. యు. సి. నాయకత్వానగల డాక్‌వర్కర్స్ సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ యం. వి. భద్రం విలేకరులకు తెలియజేశారు.

గతంలో తీసుకున్న నిర్ణయం ప్రకారం జనవరి 17 నుండి రేవు కార్మికుల సమ్మె ప్రారంభమౌతుందని చెప్పారు. కాంట్రాక్టర్ల సహకారం, వేతన సంప్రదింపుల యంత్రాంగం ఏర్పాటు ఈ రెండు సమస్యలపై రాజీ ప్రసక్తేలేదని అన్నారు.

షెల్వంకర్‌కు వీడ్కోలు

మాస్కో, జనవరి 6

సోవియట్ యూనియన్‌లో భారత రాయబారిగాఉన్న శ్రీ కె. యస్ షెల్వంకర్‌కు నేడు వీడ్కోలు యిచ్చినట్టు టాస్ వార్తా సంస్థ తెలియజేసింది.

గూఢచారి మరరక్కసి

న్యూయార్క్, జనవరి 6

ప్రపంచంలోని అన్ని ప్రాంతాల నుండి సి. ఐ. ఎ. సంస్థకు విలువైన సమాచారాన్ని సేకరించడానికి వాషింగ్టన్‌లోని సి. ఐ. ఎ. కార్యాలయానికి చెందిన బందంస్తుల భవనంలో మరరక్కసిని నిర్మించారు.

ఈ రక్కసి మారుపేరు "యస్-నిక్". దీనికండ్లు అంతరిక్షంలో, చెవులు మొత్తం భూగోళంపై వుంటాయని, దీని నిర్వహణ బాధ్యత విలియన్లు దాల్లో వున్నదని వాషింగ్టన్ పోస్టు పత్రికలో ఒక వార్త పడింది.

సి. ఐ. ఎ. కు కావలసిన సమాచారంలో 70 శాతం ఈ "యస్-నిక్" సమకూర్చుతుంది. 25 శాతం సమాచారం విదేశ ప్రసారణలను క్రమపద్ధతిలో విశ్లేషించడంవల్లనూ దొర్కే వ్యవహర్తుద్వారానూ ఇదు శాతం, ప్రపంచ మంతటా అక్రమంగా పనిచేస్తున్న సి. ఐ. ఎ. ఏజెంట్లద్వారానూ అభ్యమౌతున్నదని ఈ పత్రిక వ్రాసింది.

బాలా ఎత్తుపై ఎగురుతున్న గూఢచారి ఉపగ్రహం నుండి "యస్-నిక్" పిలిపిని లాగుతుంది దానికిగల ఫొటోవిశ్లేషణ యంత్రాలు ఫోటోలు గురించి అటిసందు ఒలిచి చేతిలో పెట్టినట్టుచెప్పుతాయి.

తరచుగా అమెరికా అధ్యక్షులు అడిగే ప్రశ్నలకు రక్కసి మరరక్కసి సమాధానమిస్తుంది ఇజ్రాయిల్‌కు అణుబాంబులున్నాయా? యుద్ధానికి సోవియట్ సన్నద్ధమౌతున్నదా (ఇది శాశ్వత ప్రశ్న)? కొత్త మిస్సైలీ వ్యవస్థను సోవియట్ నిర్మిస్తున్నదా?

పాలకొల్లులో స్వాతంత్ర్య సమర యోధుల మహాసభలు ప్రారంభం

"పోటీ ప్రభుత్వం" ఏర్పాటు చేయాలని

మాజీ మంత్రి తిమ్మారెడ్డి "పిలుపు"

పాలకొల్లు, జనవరి 7

జనాన్ని ఏడిపించి పస్తులకు గురిచేసే అధికారంలేని వస్తుత ప్రతుత్వానికి వ్యతిరేకంగా పోటీప్రభుత్వాన్ని ఏర్పాటుచేయాలని నేడిక్కడ ప్రారంభమైనరాష్ట్రస్వాతంత్ర్య సమరయోధుల సంఘం ద్వితీయ మహాసభలో రాష్ట్ర మాజీ మంత్రి శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి కోరారు.

రాష్ట్ర స్వాతంత్ర్య సమరయోధుల సంఘ అధ్యక్షులు శ్రీ తిమ్మారెడ్డి, తమ అధ్యక్షోపన్యాసాన్ని కొనసాగిస్తూ యిలా అన్నారు:

"శ్రీ జయప్రకాశ్ మొత్తం ప్రపంచాన్ని కదిలించారు అందరూ భావిస్తున్నదే ఆయన చెప్తున్నారు. నేడు జాతీయ సభల్లో, పార్లమెంటులో వున్న వారు మెజారిటీ ప్రజల ప్రతినిధులు కానేకారు. వారు మైనారిటీ ప్రజల ప్రతినిధులు మాత్రమే. నేడు విజయానికి విరుగుకు పాలన కొనసాగుతోంది. మంత్రులు అధికారుల చేతిలో కీలుబొమ్మలుగావ్యవహరిస్తున్నారు. ఇది అవినీతి ప్రభుత్వం. పోరాటాల్లో ప్రతి వ్యక్తి జయప్రకాశే.

జయప్రకాశ్ కార్యక్రమాన్ని మొత్తం దేశానికి విస్తరింపచేయాలి. దేశ స్వాతంత్ర్యంకోసం, అభివృద్ధికోసం పోరాడిన యోధులను, ఈ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడే హక్కు వుంది. ప్రతి గ్రామంలో పోటీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవలసివుంది. నేటి ప్రభుత్వం రాజకీయ బాధితులకు సౌకర్యాలు కలిగించకుండా వారిని చిత్రహింసలకు గురిచేస్తున్నది

ఇది ప్రభుత్వానికి శాపంలా కొడుతుంది కొన్ని సమస్యలకు రాజ్యాంగంలోని 9 వ షెడ్యూల్‌ను పవరించిన ప్రభుత్వం స్వాతంత్ర్య సమరయోధుల దోకోర్యాలకు అలాంటి విజ్ఞప్తులు వాటిందరాదని నేను విజ్ఞప్తి చేస్తున్నాను

గత నాలుగేళ్లుగా కాంగ్రెస్‌లేదు దానికి సభ్యత్వంలేదు క్రమశిక్షణ అనేదే లేదు క్రమశిక్షణతప్పి వ్యాపారాలు నాకు క్రమశిక్షణపై నోటీసులు ఎంపుతున్నారు అయితే నేను వాటిని పట్టించుకోదల్చుకోలేదు. ఈ మహాసభకు అగ్రజీవన్‌రామ్‌లాంటి వారిని రాకూడదని కొందరు కోరారు ఇది మంచిదికాదు."

అఖిలభారత స్వాతంత్ర్య సమరయోధుల సంఘం అధ్యక్షులు శ్రీ శీలభద్రయాజి, ప్రధానకార్యదర్శి శ్రీమదన్‌మోహన్ చోప్రా, ఉపాధ్యక్షులు ఎన్. ఎస్. సోమయాజులు, ఎస్ గుప్తా, సుభాస్‌చంద్రబోస్ అనుయాయులు అజీత్ హసన్ పతక్ భగత్‌సింగ్ అనుయాయుడు మహాదేవ్‌సింగ్ యస్. జి. రంగా, డాక్టర్ కె. వి. స్వామి ప్రభృతులు మహాసభలో ప్రసంగించారు

రాష్ట్ర స్వాతంత్ర్య సమరయోధుల సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. యల్. సుందరరావు నివేదిక సమర్పిస్తూ సంఘం చేసిన కృషిని వివరించారు. అన్నిజిల్లాల నుంచి సుమారు 1500 మంది ప్రతినిధులు మహాసభకు హాజరయ్యారని నిర్వాహకులు వెల్లడించారు.

ఆహ్వాన సంఘం అధ్యక్షులు శ్రీ కె. వి. ఎస్. రాజు ప్రతినిధులను స్వాగతం పలుకుతూ స్వాతంత్ర్యానంతరం దేశంలో గుత్త పెట్టుబడిదార్లు, పన్నులు ఎగవేతదార్లు, దొంగ డబ్బు ప్రభావం ఎంతగానో పెరిగిపోయిందన్నారు.

ఎం. ఎస్. రాయ్ సూచించిన విధంగా గ్రామ సభలు ఏర్పాటు చేయాలన్నారు.

సారధ్య సంఘం కొన్ని తీర్మానాలను మహాసభ ముందుంచింది.

తీర్మానాలు

6 మాసాలలోపు పెన్షనర్లకు అనుభవించినవారికి మరిదా పెన్షన్ మంజూరు చేయాలనీ, అన్నిరకాల నిమిత్తం లేకుండా పెన్షన్ మంజూరు చేయాలనీ, పెన్షనర్లకు కలిగించాలనీ, వారి విధవలకు వారి సాకర్యాలు కలిగించాలనీ తీర్మానం పంపుతో పాలనాస్థాయి మార్చాలని తీర్మానాల్లో కోరారు.

బూర్గంపహాడు తాలూకాలో రాజశేఖరరెడ్డికి 10 వేలు అందజేత

బూర్గంపహాడ్, జనవరి 7

విజయవాడలో జరగనున్న భారత కమ్యూనిస్టుపార్టీ 10 వ మహాసభకు నిధికిగాను కమ్యూనిస్టు బూర్గంపహాడు తాలూకా కమ్యూనిస్టు సమితి తరపున నిన్న మల్లెమడుగులో పార్టీ కేంద్ర కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ రాజశేఖరరెడ్డికి రు. 10,174 నగదు అందజేశారు

తాలూకాలోని వివిధ గ్రామాల్లో వసూలు చేసిన ఆ మొత్తాన్ని ఆయనకు సమర్పించారు.

ఈ సందర్భంగా జరిగినబహిరంగసభను 2 వేలమంది ప్రజలు హాజరయ్యారు.

శ్రీ రాజశేఖర్ రెడ్డి ప్రసంగిస్తూ జాతీయ అంతర్జాతీయ పరిస్థితులను వివరించి 10 వ మహాసభ ప్రాముఖ్యతను వివరించారు.

తర్వాత జిల్లా సమితి కార్యదర్శి శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాసమితి నిర్ణయాలను తెలిపారు.

భద్రాచలంలో రు. 2116 అందజేత

అంతకుముందు శ్రీ రాజశేఖరరెడ్డికి భద్రాచలంలో రు.2116 నగదు అందజేశారు

భద్రాచలం జనరల్‌బాడీ సమావేశంలో శ్రీ రాజశేఖరరెడ్డి, శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు మాట్లాడారు

కొత్తగూడెంలో రు. 10500

6 వతేదీ రాత్రి కొత్తగూడెంలో జరిగిన జనరల్‌బాడీ సమావేశంలో శ్రీ రాజశేఖర రెడ్డికి 10500 అందచేశారు.

ఏడిద గ్రామస్తునిచే రు. 1116 విరాళం

తూర్పు గోదావరిజిల్లా ఆలమూరు తాలూకా ఏడిద గ్రామానికి చెందిన శ్రీ చిల్లా సుబ్బిరెడ్డి ఈనెల 6 వ తేదీన మహాసభకు నిధికి రు. 1116 విరాళం అందచేశారు.

ఒక్క రోజులోనే రు.5000 వసూలు

వేలూరు గ్రామంలో

ఇటీవల చిరకలూరుపేట సమీపంలోని వేలూరు గ్రామంలో మహిళా సదస్సు జరిగింది. ప్రదేశ్ మహిళా సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీమతి గుజ్జల సరళాదేవి ప్రసంగించారు మహాసభ నిధికి ఒక్కరోజులోనే రు. 5,000 మొత్తం వసూలైంది. కరణం వెంకాయమ్మ రు. 116 తో వసూలు ప్రారంభమైంది శ్రీమతి గుమ్మడి రాజేశ్వరి, కరణం వెంకాయమ్మ నాగతైదవి రాజకుమారి ప్రభృతులు వసూలు కార్యక్రమంలో కృషిచేశారు.

వసూలు ఈ క్రిందివిధంగా ఉన్నాయి:

కరణం వెంకాయమ్మ రు.116 నాయుడు కోటయ్య 216, అల్లు వెంకట సుబ్బయ్య 20, నూకల సత్యనారాయణ 116, కొంగ్రు గుంట వెంకటేశ్వర్లు 58, వంగులూరి బ్రహ్మయ్య 116 కట్టా సుబ్బారావు 116 నందా శంకర్రావు 50, కొమ్మినేని పిచయ్య 116 కందిమళ్ళ రాములు 58, చెన్నుపాటి చెల్లమ్మ 20, వాగభైరవ సుబ్బారావు 50, ఈదరసుబ్బారావు 5, ఆతంబరామయ్య 10, కందిమళ్ళ జానకిరామయ్య 116, కంది మళ్ళ మల్లయ్య 116, కట్టా నారాయణ 116, కట్టా వెంకటనాయుడు 5, జడగుంట సుబ్బయ్య 500, ఆదంబ సంజీవయ్య 10, కుక్కపల్లి భాస్కరరావు 10 వై సుబ్బారావు 10, తాట్టారి రాములు 5, గొడీ దుంపయ్య 5. కట్టా నారాయణ 100, కందిమళ్ళ పెద్ద రాములు 50, కందిమళ్ళ రాములు 25, పాపుబూరి వరలక్ష్మి 216, ఆరికట్ల పెదయ్యస్తాను 25, బోడావెంకటేశ్వర్లు 6 ఆలా వెంకటేశ్వర్లు 5, కట్టా కోటయ్య 100 కట్టా హనుమంతరావు 116, కందిమళ్ళ రామయ్య 20, కందిమళ్ళ నాగయ్య 20, మండవ సింగారావు 15, గొల్నార్లపూడి రామారావు 58, దండా సుబ్బారావు 25, అళ్ళ రామయ్య 50, అంపని వెంకటేశ్వర్లు 116.

కరీంనగర్ జిల్లాలో

కరీంనగర్ జిల్లాలో రూపాయి కూపన ద్వారా 8 వేల రూపాయలు సేకరించాలని మహాసభల ముగింపు రోజు ప్రదర్శనను 5 బస్సుల్లో యువజనులు తీసుకెళ్లాలని నిర్ణయించారు. జిల్లా అంతటా విస్తృతంగా ప్రచారం చేయడానికి నిర్ణయంతీసుకున్నారు.

ఈ నెల 4 వ తేదీన జిల్లా యువజన సమాఖ్య ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది 50 మంది హాజరైన ఈ సమావేశంలో ప్రదేశ్ యువజన సమాఖ్య కార్యదర్శి శ్రీ పుల్లారెడ్డి ప్రభృతులు మాట్లాడారు

ప్రకాశంజిల్లాలో 2రోజుల్లోనే 30 వేల వాగ్దానాలు

ప్రకాశంజిల్లాలో పార్టీ నిధి సేకరణ కార్యక్రమం చురుగ్గా కొనసాగుతోంది. ఈ నెల 5,6 తారీఖుల్లో ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ, రాష్ట్ర కౌన్సిల్ ప్రతినిధి నాయకులు శ్రీ వేనుబంగల్లి శ్రీ కృష్ణ రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ గుజ్జుల యర్రమందారెడ్డి, జిల్లాలో నిధి సేకరణకు బయలుదేరారు.

రెండురోజుల్లోనే 30 వేల మేరకు వాగ్దానాలు వచ్చాయి.

ఈ కార్యక్రమంలో ప్రదేశ్ నాయకులకు శ్రీ పెదవల్లి శ్రీరాములు, బోడపాటి ఆక్యయ్య, నల్లూరి వెంకటేశ్వర్లు, దివి శంకరయ్య, నాతాని వెంకటస్వామి, ఏ ఎల్లయ్య ప్రభృతులు తోడ్పడ్డారు.

జిల్లా కోటా ఆక్షరూపాయలకు అదనంగా పాతికవేలవసూలు అయ్యే అవకాశాలున్నట్లు నర్సాపురంలో వెల్లడైంది.

తణుకు తాలూకాలో గిరిప్రసాద్‌కు 21 వేలు అందజేత

తణుకు, జనవరి 7

పశ్చిమ గోదావరిజిల్లాతణుకుతాలూకాలో ఇప్పటికి మొత్తం రు. 53561 వసూలైంది నిన్న అత్తిలి గణేష్‌మహాల్ సమావేశంలో జరిగిన జనరల్‌బాడీ సమావేశం సందర్భంగా ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ నల్లమల్ల గిరిప్రసాద్‌కు రు. 21095 అందచేశారు.

గతనెల 23 వ తేదీ పెనుగొండలో జరిగిన జనరల్‌బాడీ సమావేశంలో కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ వండ్ర రాజేశ్వరరావుకు రు. 31924 నగదు సమర్పించారు.

ఇంతవరకు 43 గ్రామాల్లో వసూళ్లు చేశారు

వివిధ గ్రామాల వసూళ్లు ఈ క్రిందివిధంగా ఉన్నాయి.

అత్తిలి రు 3905, తణుకు రు 3625, కొమ్మర రు 1500, కంచుమర్రు రు 2236, ఈడుపుగల్లు రు. 1200, పెనుగొండ రు.2206 పెరవెలి రు. 1000, మార్టేరు రు. 558, జగన్నాథపురం రైతులు రు. 958, అత్తిలి రు 300, కొయ్యేటిపాడు రు. 231, ఆకివీడు రు. 650, భీమవరం 116, ఇరగవరం 175, కాళ్లకూరు 160, పాలకోడేరు 60, దువ్వ 40 బల్లిపాడు 136, పరిగేడు 50 పాలూరు 118, సిద్ధాన్నీపేట రు 25, తిడుపనరి అగ్రహారం రు. 25, శేషవరప్పాడు వెంకటేశ్వర్లు (ఆర్. టి. సి) రు 20, శేషగిరి శేషయ్య 25 శేషగిరి లక్ష్మి, నాగాయమ్మ 10 యం. పాండురావు 10

పట్టణంలో ఈనెల 5 న పార్టీ ఆధ్వర్యాన బహిరంగసభ జరిగింది. పేరూ కార్డర్ అధ్యక్షత వహించిన ఈ సభలో కొమ్మోజు వీరాస్వామి, టి. రామాంజనేయులు, మందిపాటి నాగిరెడ్డి ప్రసంగించారు.

భారత కమ్యూనిస్టు పార్టీ
10వ మహాసభ సన్నాహాలు
ఒకరూపాయి

నర్సంపేట తాలూకాలో 15 వేల నిర్ణయం

వరంగల్‌జిల్లా నర్సంపేట తాలూకా కమ్యూనిస్టు సమితి 15 వేల నిధి వసూళ్ళకు నిర్ణయించింది

తాలూకా కమ్యూనిస్టు సమితి సమావేశం ఈనెల 4 న చెన్నారావుపేటలో జరిగింది.

కోవూరు తాలూకాలో 10 వేలకు నిర్ణయం

నెల్లూరుజిల్లా కోవూరు తాలూకాలో 10 వేలనిధి వసూలుచేయడానికి నిర్ణయించారు.

ఇటీవల లేగుంటపాడు, నార్తు మోహనులో జరిగిన జనరల్‌బాడీ సమావేశాల్లో పై మేరకు నిర్ణయాలు తీసుకున్నారు.

సమావేశంలో శ్రీ చిదంబరం, శ్రీ తండ్రి మోహన్ ప్రసంగించారు.

మెట్టుగ్రామంలో

"నెల్లూరుజిల్లా గూడూరు తాలూకా మెట్టుగ్రామంలో ఇటీవల కమ్యూనిస్టుపార్టీ సభ్యులు, పామర్రుతి పరుచూ సమావేశం జరిగింది.

జిల్లా సమితి కార్యవర్గ సభ్యులు శ్రీ సుబ్బయ్య, సి హెచ్. రమణయ్యలు మహాసభ ప్రాముఖ్యత వివరించారు

మహాసభల నిధికి చేనేత కార్మికులు 116 వాగ్దానం చేశారు. సమావేశం అనంతరం దళంగా తిరిగి 123 రూపాయలు వసూలు చేశారు. శ్రీ అళగ రమణయ్య 58, వడాల శ్రీరాములు 20, పి శ్రీనివాసులు 15, షేక్‌జాఫీసాహెబ్ 10, తిరిపాలు 10, మదా వెంకట స్వామి 5 ఇచ్చారు.

చిత్తూరు జిల్లాలో రు. 5 వేల నిర్ణయం

చిత్తూరుజిల్లాలో రు. 5 వేలు నిధివసూలు చేయటానికి నిర్ణయించారు. జిల్లా కమ్యూనిస్టుసమితి ఈనెల 2 న సమావేశమై పై మేరకు నిర్ణయం తీసుకుంది.

సాలూరు తాలూకాలో

సాలూరు తాలూకాలో రు. 3 వేల నిధి వసూలు చేయడానికి నిర్ణయించారు.

పలుచోట్ల సభ్యత్వ కార్యక్రమాలు

తణుకు, జనవరి 7

తణుకు తాలూకాలో ఇప్

ఖమ్మంజిల్లా వార్తలు

(విశాలాంధ్ర విలేకరి)

రావూరి బుచ్చిరామయ్య సంస్మరణదినం

ఖమ్మం జనవరి 8

గత నెల 19 వ తేదీనాడు మోటారు సైకిల్ ప్రమాదంలో అసువులు బాసిన ఖమ్మం తాలూకా యం కమ్యూనిస్టు నాయకులు శ్రీ రావూరి బుచ్చిరామయ్య సంస్మరణ దినం యీనెల 1 వ తేదీన తెల్లవారుజామున పాలెం గ్రామంలో జరిగింది. చుట్టుపట్ల గ్రామాల నుంచి కమ్యూనిస్టులు, కార్మికులు, విద్యార్థులు హాజరయ్యారు.

బుచ్చిరామయ్య పేర ఏర్పాటైన ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పువ్వాల నాగేశ్వరరావు జండా స్థావన చేశారు. అంతకుముందుగా ఖమ్మం తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ నాయుడు పుల్లయ్య అమర జీవులకు నివాళి అర్పించారు.

వేలాదిమంది ప్రజలు పుష్పాంజలి పెట్టినట్టు పుంతిగా బుచ్చిరామయ్య స్మారక స్థూపాన్ని కొనసమయ్యలు శ్రీ మహమ్మద్ రజబ్ అలీ ఆవిష్కరించారు.

సంస్మరణ సభకు తాలూకా కమ్యూనిస్టు నాయకులు శ్రీ దాసా వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. సభలో బుచ్చిరామయ్య అకాయా ను నెరవేర్చాలని పిలుపు ప్రజలు ఉద్యమాన్ని ముందుకు తీసుకు పోవాలని జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పి. నాగేశ్వరరావు, శ్రీ పాదువలి పురయ్య, ఖమ్మం కళాశాల విద్యార్థి నాయకుడు శ్రీ మాదవరెడ్డి శ్రీ మహ్మదీ రజబ్ అలీ (ఎం ఎల్.ఎ), శ్రీ గుర్రం అవ య్య, బుచ్చిరామయ్యకు తోహోల్లరిస్తూ ప్రసంగించారు.

సదధ్యక్షులు, బుచ్చిరామయ్య మెమోరియల్ హాల్ నిర్మాణ కమిటి అధ్యక్షులు శ్రీ దాసా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ యీ హాలు నిర్మాణానికి రు. 15 వేలు అవుతుందని, ఇప్పటికి రు. 12 వేలకు పైగా వాగ్దానాలు వచ్చాయని విరాళాలు సమకూర్చవలసిందిగా అభ్యర్థించారు.

యీ సందర్భంలో చుట్టుపట్ల నుంచి రాబడిన అందు మిత్రులు ఇతర పేద ప్రజలు మూడువేలమందికి బుచ్చిరామయ్య తాతగారైన శ్రీ చాంటి ముత్తయ్య అన్నదానం చేశారు.

ఖమ్మం కళా పరిషత్ ప్రథమ వార్షికోత్సవం

ఖమ్మం కళా పరిషత్ ప్రథమ వార్షికోత్సవాలు యీనెల 9వ తేదీ నుంచి 14 తేదీ వరకు ఖమ్మం ఆంధ్ర గరల్స్ హైస్కూలు ఆడిటోరియంలో జరుగుతవి. మొదటి రోజు డాక్టర్ కే వెంకట గోపాల రెడ్డి సభకు ప్రారంభిస్తారు. ముఖ్యఅతిథిగా సంగీత నాటక అకాడమి వైస్ చైర్మన్ శ్రీ కె బాపురెడ్డి పాల్గొంటారు

ప్రతిరోజు నాటకాలు, నాటికలు మొదలైన సాంస్కృతిక కార్యక్రమాలుంటాయి. చివరిరోజు 12 వ తేదీ నాడు పరింగర్ కేంద్రపోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీ బి పాన్నయ్య అధ్యక్షతన జరిగే సన్మానోత్సవ సభలో ప్రముఖ కవి నటి ఖమ్మం వాణశ్రీ, శ్రీ మిక్కిలినేని రాధా కృష్ణమూర్తి లకు పాల్గొంటారు

రాష్ట్ర హైవేస్ ఎంప్లాయీస్ వాయకునికి శృంగభంగం

శ్రీ వి. సూర్యనారాయణ కార్యదర్శిగా వున్న ఖమ్మంజిల్లా హైవేస్ ఎంప్లాయీస్ యూనియన్ కమిటీని రద్దుపరచి రాష్ట్రకమిటి పేరిట అడ్‌హాక్ కమిటీని నామినేట్ చేసినట్టుగా ఖమ్మంలో డిసెంబరు 29 న జరిగిన హైవేస్‌కార్మికుల ప్రత్యేక సదస్సులో రాష్ట్ర సంఘ కార్యదర్శి యం కె. స్వామి (సి. ఐ. టి. యు) చెప్పినప్పటికి కార్మికులంతా ఎదురు తిరిగి రాష్ట్రకమిటి నిర్ణయాన్ని తిరస్కరించి వాత కమిటి యిప్పటిలాగానే కొనసాగాలని పిట్టలుందారు

ఖమ్మం జిల్లాలో మొట్టమొదటిసారిగా 1958 లో స్థాపించబడి ఇప్పటిదాకా జిల్లాకు కార్యదర్శిగా వుంటున్న శ్రీ వెంకటి సూర్యనారాయణ ఎంతో ప్రజాదరణ పొందిన కార్మికుల హక్కులకోసం ఎన్నో పోరాటాలు నడిపి అనేక విజయాలను సాధించి కార్మికుల మన్ననలను పొందుతున్నారు యూనియన్‌ను ఎంతో అభివృద్ధి కి తెచ్చారు

కమ్యూనిస్టుపార్టీలో దీర్ఘకాలం పనిచేసిన తరువాత రాష్ట్ర సంఘం సి ఐ టి యు కు అనుబంధంగా కొనసాగుతూ వస్తున్న యీ సంఘం కార్యదర్శిగా కూడా పనిచేశారు. పార్టీ ఆదేశంమేరకు 1972 లో జరిగిన జిల్లా మహాసభలో కూడా శ్రీ సూర్యనారాయణను ఓడించాలని రాష్ట్రసంఘనాయకులు ఎత్తుగడలు ప్రయత్నించినప్పటికి కార్మికులు వారి అభిలేమి సాధనియమందు జిల్లాకు ప్రధానకార్యదర్శిగా శ్రీ వి సూర్యనారాయణను ఎన్నుకున్నారు. ఇప్పటిదాకా రాష్ట్రసంఘం సహాయ నిరాకరణగావిస్తున్నప్పటికి జిల్లాలో కార్యకలాపాలు మామూలుగానే సాగిపోతున్నాయి

ఇలా మహాసభల ద్వారా శ్రీ సూర్యనారాయణను తొలగించడం సాధ్యంకాదని రాష్ట్రసంఘం అలోచించి యీ జిల్లా కమిటి రద్దుపరచి తమ జేబు సంస్థను పెట్టుకో దలిచి చివరకు కార్మికుల్లో రెండోవిభాగాన్ని సంగంగంగాపాలై వెళ్ళిపోవాల్సివచ్చింది

ఆంధ్ర గరల్స్ కాలేజీ నాల్గవ తరగతి ఉద్యోగుల పని నిలుపుదల

ఖమ్మం ఆంధ్ర గరల్స్ కాలేజీలోవున్న నాల్గవ తరగతి ఉద్యోగులైన శ్రీ యం వెంకటేశ్వర్లు, శ్రీ ఇ వెంకటేశ్వర్లును కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి వి అంజన్ ఎలాంటి నోటీసు లేకుండా నోటీసుమీదట ఉద్యోగంనుంచి తొలగించినని యీనెల 4 వ తేదీనుంచి కళాశాలలోహాజరుగా వుంటూనే ఎవి విధులుపనిచేస్తూ వున్నారు. ఈ విషయంలో ఉద్యోగస్తులంతా కళాశాల ప్రిన్సిపాల్‌తోపాటు తాలూకాపట్లాని, అదికార్లను జిల్లా కలెక్టరును, విద్యా శాఖాధికారికి ఎవి విలువుగా నోటీసులను పంపారు.

యీ సందర్భంలో కళాశాల నాల్గవ తరగతి ఉద్యోగులంతా జిల్లా కలెక్టరును కలిసి కళాశాలలో ప్రిన్సిపాల్ అనుసరిస్తున్న అక్రమ పద్ధతులను వివరిస్తూ తొలగింపబడిన ఇద్దరు ఉద్యోగస్తులను తిరిగి చేర్చుకొనుటలో జోక్యం చేసుకొని తమకు న్యాయం చేకూర్చవలసిందిగా అభ్యర్థించారు

ఈ విషయంలో తగిన తర్వాత తీసుకుంటానని కలెక్టరు చెప్పారు.

మధిరలో వేతన స్తంభన వ్యతిరేక ప్రదర్శన

ఖమ్మంజిల్లా మధిరలో అదికధరలను, వేతన స్తంభనను వ్యతిరేకంగా ఈ నెల 1 వ తేదీన తాలూకా ఎస్. జి. టి సంఘం ఆధ్వర్యాన ప్రదర్శన జరిగింది

ప్రదర్శన అనంతరం కాలేజి ఆవరణలో తాలూకా సంఘఅధ్యక్షులు శ్రీ పాండు రంగారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలువురు ప్రసంగించారు

మధుపల్లి గ్రామంలో ప్రజావాఙ్మయమండలి శాఖ

మధిరతాలూకా మధుపల్లి గ్రామంలో యిటీవల ప్రజావాఙ్మయమండలి శాఖ ఏర్పాటు జరిగింది.

శ్రీ మూలిశెట్టి వెంకయ్య అధ్యక్షులుగా శ్రీ యమద్రి సత్యం కార్యదర్శిగా, మరో ఏడుగురితో కమిటి ఎన్నికైంది.

ప్రభుత్వ యంత్రాంగం అంటే...

సర్వాపురం, జనవరి 8

పాఠకులు చాంబర్ ఆఫ్ కామర్సు ఆధ్వర్యాన కామర్సు కోర్సులతో జూనియర్ కాలేజీని 1974లో స్థాపించి నడుపుతున్నారు. ప్రభుత్వ ఆర్థిక సహాయం ఏమీలేకుండా స్వయంగా విరాళాలతో నడుపుతున్నది.

"ఆర్కు యాలజీ" డిపార్టుమెంటుకి చెందిన స్థలంలో పెద్దచేపల క్లాసులు జరుపుతున్నారు. ఈ స్థలాన్ని నామమాత్ర పద్ధతుల ఇవ్వాలని ఇదివరలో పలు కోరికలిచింది పాఠకులు గవర్నమెంటు కాలేజీకి హరిజన హాస్టల్ నిర్మించబడేదు ఒక దాత రు. 20 వేల విలువైన భూమిని తంగాఇస్తానన్నప్పటికి మరికొంతకట్టిస్తుకావ్యదానికి అంగీకరించలేనని సూచనతో ఆభూమిని తీసుకోలేదు. ఇప్పటికి రు 50 వేలు రొకం విద్యార్థులగుతూ వున్నది ఆదాత భూమిని ఇవ్వడానికి కూడా సంసిద్ధంగా వున్నారు

యీ విషయాన మంత్రి శ్రీరాంమూర్తికి డిసెంబరు 30 వ తేదీన పాఠకులు, మరో కొంతమందికి వారి అమ్మగారు యీ పేదవారు సాగు చేస్తున్నవాటిని అమ్మ వారిని వాటిమీద వెళ్ళగొట్టడం జరిగిందనితెల్పుతూ తాలూకా వ్యవసాయ కార్యకలాపం ఉపాధ్యక్షులు శ్రీ బత్తులఎస్, కాలాకాంతారావు అండ్ సీక్రటరీ వెంకట్ పెషరేషన్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీ ఎం దాదాసాహెబ్, శ్రీ కలిపెల అదాం తాలూకా కమ్యూనిస్టు సమితి నాయకులు శ్రీ టి రామాంజనేయులు యువజన నాయకులు శ్రీ శేషయ్యలు సంతకాలుచేసి, స్థానిక కాసనసభ్యులు శ్రీ ఎం నాగిరెడ్డిద్వారా మెమొరాండం సమర్పించారు పై వివరాలను శ్రీ టి రామాంజనేయులు, శ్రీ నాగిరెడ్డిలు మంత్రికి వివరించారు మంత్రి కలెక్టరుతో మాటాడి న్యాయం కలిగిస్తానని చెప్పారు

మునక ప్రాంతాలనుండి వచ్చి గూడెములుగా నివాసములుంటున్న అంగడిగూడెం వారు తమకు యిస్తానన్న భూములు ఎంత కాలం గడిచినా యివ్వబడంలేదని చింతిస్తూ తమకు పైన వున్న 180 ఎకరాల నివాసమున్న అతిండాడు, మంచిళ్ళ బావి, పలకల ఘ్యాబు వగైరా కనీస అవసరాలైనా చూడలేదని మెమొరాండంలో తెల్పారు

మంత్రికి మాదర్లు, వెల్దుర్తి ఫిర్కాలను నీరుపారుదల నిమిత్తం లిఫ్టుమరిగేవని నీళ్ళు మంజూరు చేయవలసిందిగాగూడా మెమొరాండంలో కోరారు.

అర్థిక శాస్త్రంలో డాక్టరేట్ పట్టా.

బాపట్లె. జనవరి 5

'ఆంధ్రప్రదేశ్‌లో పురవాలక సంఘాల ద్రవ్యస్థితిగతులపై పరిశోధనవ్యాసాన్ని సమర్పించిన శ్రీ పాక్కి రామారావుకు అర్థిక శాస్త్రంలో పి.హెచ్. డి (డాక్టరేట్) పట్టా యివ్వడానికి ఆంధ్రా యూనివర్సిటి నిర్ణయించింది.

ఆంధ్రా యూనివర్సిటీ

ఎం. డి; ఎం. ఎస్. పరీక్షా ఫలితాలు

వాల్తేరు, జనవరి 6

1974 డిసెంబరులో ఆంధ్రా యూనివర్సిటీచే నిర్వహించబడిన యీ క్రింది పరీక్షలలో కృతార్థులైన అభ్యర్థుల నెంబర్లు యీ క్రింద యివ్వబడ్డాయి

యం. డి. డిగ్రి

బ్రాంచ్ I మెడిసిన్ యింటర్నల్ మెడిసిన్ : 7 8 10 12 34

బ్రాంచ్ V పీడియాట్రిక్స్ : 21 24 25 46 47 48 51 52

24 నెంబరు అభ్యర్థి పరీక్షం తర్వాత ప్రకటింపబడుతుంది

బ్రాంచ్ IV హార్టికాలజీ అండ్ థెరాప్యూటిక్స్ : 30 ... 45

బ్రాంచ్ VI థెర్మాటాలజీ యిన్ క్లినికల్ లెబ్రరీ : 27 53 54 55 56

ఎనస్థీషియాలజీ : 28 57

బ్రాంచ్ III అబ్‌స్టెట్రిక్స్ అండ్ గైనకాలజీ : 14 42.

యం. ఎస్. డిగ్రీ

జనరల్ సర్జరీ: 58 62 65 66 67 ... 83 84 85 ... 88

ఆర్థో పెడిక్స్

పార్టు I : 84 ... 86

పార్టు II లేదు

70 నెంబరు అభ్యర్థి పరీక్షం తర్వాత ప్రకటింపబడుతుంది.

ఓటో, రినో లారింగాలజీ :

పార్టు I : 78.

యం. యస్ ఎనాటమీ లేదు.

80 నెంబరుగల అభ్యర్థి పరీక్షం తర్వాత ప్రకటింపబడుతుంది.

డిప్లమో యిన్ మెడికల్ రేడియాలజీ, డయాగ్నసిస్

పార్టు I : 116.

డిప్లమో యిన్ మెడికల్ రేడియాలజీ థెరపీ

పార్టు I : 148

డిప్లమో యిన్ టైల్ హెల్త్ : 95 96 118 119 120

డిప్లమో యిన్ ట్యూబర్ కులోసిస్: 139

డిప్లమో యిన్ క్లినికల్ పాథాలజీ : 142 143

డిప్లమో యిన్ ఎనస్థీసియా : 94 117

డిప్లమో యిన్ లాబొరెటరీ మెడిసిన్

పార్టు I : 12 114

పార్టు II : 134

డిప్లమో యిన్ గైనకాలజీ అండ్ ఆబ్‌స్టెట్రిక్స్ : 97 99 100 102 122 123 ... 125

డిప్లమో యిన్ ఆఫ్థాల్మాలజీ

పార్టు I : 106 107 108 110 126 130 131.

పార్టు II : 128 129

పేదలకు, మునక ప్రాంతాలవారికి దగా

భూములు ఎవరికీ దక్కలేదని మంత్రికి మెమొరాండం

మాచర్ల, జనవరి 4

గతనెల 10 న ఆంధ్రప్రదేశ్ రైతాంగ కూలీసంఘం శ్రీ పి నర్సారెడ్డి ఎల్లారు తాలూకా మాచర్ల వచ్చిన సందర్భంలో, నుద్దారెడ్డిపాలెం వ్యవసాయ కార్మికులు 80 కుటుంబాలవారు తాము 1968 నుండి సాగుచేస్తున్న ఇరగొట్టిండిన పారెస్టు లంకను భూములిమ్మని మునక ప్రాంతాల వారి పేరట, మరో కొంతమందికి వారి అమ్మగారు యీ పేదవారు సాగు చేస్తున్నవాటిని అమ్మ వారిని వాటిమీద వెళ్ళగొట్టడం జరిగిందనితెల్పుతూ తాలూకా వ్యవసాయ కార్మికసంఘం ఉపాధ్యక్షులు శ్రీ బత్తులఎస్, కాలాకాంతారావు అండ్ సీక్రటరీ వెంకట్ పెషరేషన్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీ ఎం దాదాసాహెబ్, శ్రీ కలిపెల అదాం తాలూకా కమ్యూనిస్టు సమితి నాయకులు శ్రీ టి రామాంజనేయులు యువజన నాయకులు శ్రీ శేషయ్యలు సంతకాలుచేసి, స్థానిక కాసనసభ్యులు శ్రీ ఎం నాగిరెడ్డిద్వారా మెమొరాండం సమర్పించారు పై వివరాలను శ్రీ టి రామాంజనేయులు, శ్రీ నాగిరెడ్డిలు మంత్రికి వివరించారు మంత్రి కలెక్టరుతో మాటాడి న్యాయం కలిగిస్తానని చెప్పారు

మునక ప్రాంతాలనుండి వచ్చి గూడెములుగా నివాసములుంటున్న అంగడిగూడెం వారు తమకు యిస్తానన్న భూములు ఎంత కాలం గడిచినా యివ్వబడంలేదని చింతిస్తూ తమకు పైన వున్న 180 కుటుంబాలు నివాసమున్న అతిండాడు, మంచిళ్ళ బావి, పలకల ఘ్యాబు వగైరా కనీస అవసరాలైనా చూడలేదని మెమొరాండంలో తెల్పారు

మంత్రికి మాదర్లు, వెల్దుర్తి ఫిర్కాలను నీరుపారుదల నిమిత్తం లిఫ్టుమరిగేవని నీళ్ళు మంజూరు చేయవలసిందిగాగూడా మెమొరాండంలో కోరారు.

అర్థిక శాస్త్రంలో డాక్టరేట్ పట్టా.

బాపట్లె. జనవరి 5

'ఆంధ్రప్రదేశ్‌లో పురవాలక సంఘాల ద్రవ్యస్థితిగతులపై పరిశోధనవ్యాసాన్ని సమర్పించిన శ్రీ పాక్కి రామారావుకు అర్థిక శాస్త్రంలో పి.హెచ్. డి (డాక్టరేట్) పట్టా యివ్వడానికి ఆంధ్రా యూనివర్సిటి నిర్ణయించింది.

ఏలూరులో యిటీవల ఏర్పాటైన చిన్న పత్రికల ప్రదర్శనను తిలకిస్తున్న శ్రీ మండలికృష్ణారావు, శ్రీమతి శ్రీ రాజ్యంసిన్హా, జిల్లా కలెక్టర్ జి. కుమార స్వామి రెడ్డి ప్రభృతులు

కౌలుదారీ ప్రాంత పజల పోరాటానికై పిలుపు

(విశాలాంధ్ర విలేకరి)

ఏలూరు, జనవరి 5

కౌలుదారీ పేద ప్రజానీకం సంఘటితమై పోరాడి తమ హక్కులను సాధించుకోవాల్సిందేనని కానసమండలి సభ్యులు ప్రదేశ్ వ్యవసాయ కార్మికసంఘ నాయకులు శ్రీ కొండ్రు మల్లారావు చెప్పుచున్నారు. ఏలూరులో జరిగిన సభలో కౌలుదారుల్ని, వ్యవసాయ కార్మికులను హెచ్చరించారు.

కౌలుదారీ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి ఎకరం సిద్ధమైనదని, కొన్ని కోట్ల రూపాయలను ఒక ప్రత్యేక కార్పొరేషను ద్వారా ఖర్చు చేయడానికై ఏర్పాట్లు జరుగుతున్నవని, దాని పూర్వాపరాలను క్షుణ్ణంగా అవగాహన చేసుకోవాలని అన్నారు

భారత ప్రభుత్వ వైఫల్యాలను, అయంత్రాంగాన్ని అలుముకున్న అందగొండితనాన్ని శ్రీధరరావు వివరించారు

కమ్యూనిస్టు ఉద్యమం, కార్మికోద్యమం దేశవ్యాప్తంగా గ్రామీణకూలీకి సంఘటించి పెట్టిన సౌకర్యాలను శ్రీధరరావు విజయవాడలో జరుగనున్న కమ్యూనిస్టుపార్టీ 10 వ మహాసభ జయప్రదం కావటానికి అన్ని రూపాల్లోనూ సహాయం చేయాలని కోరారు

10 కోట్ల రూపాయల వ్యయంతో అమలు జరిగే ఆ అభివృద్ధి పథకపు రోతుపాలును దర్శించుటకై కౌలుదారీప్రాంత పేదరైతులు వ్యవసాయ కార్మికులు ఒక ప్రత్యేకబస జరపటం అవసరమని జిల్లాప్రజాసంఘ కార్మికులు సానభ్యక్షులు శ్రీ పి. వి. పారిధి ప్రతిపాదించారు

ప్రదేశ్ రైతునాయకులు శ్రీ వంకి అప్పారావు ప్రసంగిస్తూ, ఎడువు నరసరావులో గ్రామస్థాయి ఉద్యోగులుండి మార్కెటింగు పెడరేషను అదికారులవరకు సాగించేఅక్రమ పద్ధతులను, స్వార్థాన్ని గర్హించారు.

పెట్టుబడిదారీ విధానం ప్రదిపాదిస్తూవున్న కమిషన్, ద్రవ్యోల్బణం, అదికధరలవల్ల ప్రజలు క్రోదించడం, సోషలిస్టు విధానం వల్ల సమకూరే ప్రయోజనాలతో ప్రజానీకం సుదీర్ఘంగా వుంటుందని వివరించారు

యువజన నాయకులు శ్రీ దసుంజయ చెబుతున్నారు పర్సనల్ శ్రీ రత్నభూషణ రావు తాలూకా వ్యవసాయ కార్మిక అధ్యక్షులు శ్రీ ఆర్. వెంకటేశ్వరరావులుకూడ ప్రసంగించారు

మేధావులు - రాజకీయ కార్యకర్తల సదస్సు

ఆర్టరు పి సత్యనారాయణ అధ్యక్షతన ఏలూరువైఎమ్‌సి హెచ్.ఏ హాల్లో యిటీవల జరిగిన ఈ సదస్సులో అనేకమంది రాజకీయ కార్యకర్తలు, 'మేధావులు' జిల్లా నలుమూలల నుండివచ్చి హాజరైనారు ఉపన్యాసాలు ఉర్వరలోనూ, ఉపన్యాసాలలోనూ వాల్గొనవలసిన సమాజం పొగుపడడానికి పోషణ విధం యొక్క అవసరత ఎంత వున్నదో వివరించారు. వివిధ పార్టీలకు చెందిన ప్రగతిశీలుడు ప్రకాశంగ్ర వాదులు ఈ కార్యక్రమంలో వున్నారు.

పార్లమెంటు సభ్యులు శ్రీ అమృతనహతా సమస్యను ప్రారంభించి మన దేశంలో పార్లమెంటరి ప్రజాస్వామిక వ్యవస్థ నడుస్తున్న తీరు తెన్నులూ, దానిని అవహిస్తూవున్న ముప్పును వివరించి ఆ ప్రమాదాన్ని ప్రతిఘటించమన్నారు.

న్యాయవాది శ్రీ వెంకటేశ్వరరావు (కవులూరి) సదస్సు నిర్వాహకుల తరపున ప్రతినిధులకు స్వాగతం పలికారు.

ఈసదస్సు ఆయ్యలసరం కాకాని భారత ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి. మాజీ ముఖ్య మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఉప్పు శాఖామంత్రి శ్రీ యూనస్ తదితరులు తమ సందేశాలు పంపారు.

శ్రీ మడక అప్పలస్వామి నాయుంత్రం జరిగిన బహిరంగసభకు అధ్యక్షత వహించారు

మన సమాజ వ్యవస్థలో మౌలికమైన మార్పులు కలగాలని. ఈ పెట్టుబడిదారీ వ్యవస్థ పోవాలని అంతవరకూ యీ అర్థిక సంక్షోభాన్ని అదిగమించలేమని ఈ మహా సభలోనూ ఆతరు ప్రజలతోపాటు మేధావులు, రాజకీయ కార్యకర్తలు అదిక సంఖ్యలో పాల్గొనడం చాల అవసరమని కేంద్ర మంత్రి శ్రీ ఏమూదారెడ్డి ప్రసంగించారు.

యువజన కాంగ్రెసు నాయకులు మహమ్మద్ ఇస్రాయిల్ ప్రసంగిస్తూ కాంగ్రెస్ పార్టీలోనూ - వెలుపలా గుత్తపెట్టుబడిదారులు భూస్వాములు - సి. ఐ. ఎ ఏజంట్లు, అభివృద్ధివిరోధకులు వున్నారని వారిపట్ల జాగరూకులుగా, ప్రజాతంత్రవాదులు అప్రమత్తులై వుండాలన్నారు

భారతదేశంలో పెట్టుబడిదారీ విధానానికి కాలంతీరింది. ప్రజాసమస్యలను పరిష్కరించలేదని, సమాజాని కికాక కాస్తవు వ్యాధియని విజయవాడ లయోలా కళాశాల అధ్యాపకులు శ్రీ యస్. వి. కృష్ణారావు ఉద్ఘాటించారు

భారతదేశానికి సామ్యవాద వ్యవస్థ నిర్మాణమే కరణ్యమని, పంక్షోపాలు అదిక తరలు. ప్రత్యామ్నాయం లేకుండా పోయినట్లే తరిలు పోషిస్తు దేశాల ప్రజలు సులంగా బ్రతుకుచున్నారని చెప్పారు.

శ్రీయుతులు యస్. రామకృష్ణారెడ్డి, ముక్కామల నాగభూషణం, లింగమల్లు శ్రీకాంతప్రసాద్, పి హెచ్. వి. బోసు యాజులు తదితరులు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు

మార్కెట్ల అభివృద్ధికై రు. 35 కోట్లు

ఆంధ్రప్రదేశ్‌లో 174 మార్కెట్లను అభివృద్ధి పరచడానికై కావలసిన ప్రారంభిక తర్వాత ముందు అవసరాలను సమకూర్చడానికి రు. 35 కోట్లు నిధ్యించగలమని మార్కెటింగ్‌శాఖ మంత్రి శ్రీవి. మహేంద్రనాథ్ మార్కెటింగ్ కమిటీ సమావేశంలో చెప్పారు.

షెడ్యూల్డు కార్పొరేషనులు యీ మొత్తాన్ని సమకూర్చుతాయని. ఇందులో రు. 20 కోట్లు వ్యాపారులకు సహకారం అందే పాపు.కం. గోదాములు కట్టిస్తామన్నారు

మార్కెట్ కమిటీ అధ్యక్షులు శ్రీ వి. మురళీకృష్ణ ఆదునిక మార్కెట్ యార్డుల నిర్మాణానికి సహాయపడమని స్థల సేకరణ విషయంలో రియాయితీలను పరిశీలించమని మంత్రిని కోరారు.

చిన్నపత్రికల ప్రదర్శన

'స్నేహలత' 15వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేయబడిన తెలుగు చిన్న పత్రికల ప్రదర్శనను ఆంధ్రప్రదేశ్ సమాచార పౌర సంబంధాలశాఖ డైరెక్టరు శ్రీమతి శ్రీ రాజ్యం సిన్హా ఈ ప్రదర్శనను యిక్కడ ప్రారంభిస్తూ ప్రజాస్వామిక సాంప్రదాయాలను వెలికితీయడంలో చిన్న పత్రికలకు విశిష్టమైన పాత్ర కలదన్నారు పాత్రికేయులు ధైర్యంతో, స్వేచ్ఛతో సకాలభిప్రాయాన్ని రూపొందించాలన్నారు. ఈ ప్రదర్శన నిర్వాహులు, 'స్నేహలత' సంపాదకులైన శ్రీ అర్థా సూర్యనారాయణను అభినందించారు.

విద్యాశాఖామంత్రి శ్రీ మండలి వసంగిస్తూ ఇటువంటి పత్రికలను ప్రభుత్వం, డైరెక్టరు, స్థానిక సంస్థలు ప్రోత్సహించి అదుకోవాలన్నారు

సదధ్యక్షులు, ఇండియన్ హెరాల్డు సంపాదకులు శ్రీ కాకూర్ గిరిప్రసాద్ చిన్న పత్రికలపట్ల ప్రభుత్వం అవలంబిస్తూ వున్న వైఖరిని తీవ్రంగా విమర్శించారు. గుత్తపెట్టుబడిదార్లు పత్రికలకే ప్రకటనలు దానాలుగా ఇచ్చి అర్థికంగా తొడ్పడుతూ దాటికగల అదిక అమ్మకాలను చూపి మోజుపడుతూ వుండని, చిన్న పత్రికలు చిన్న పత్రికలు నిర్మాణాత్మకంగా చేసే సత్యమైన విమర్శను, ప్రజలుచేసే సేవను పరిగణనలోకి తీసుకోవడంలేదని అన్నారు

ప్రజాభిప్రాయానికి ప్రతిబింబంగా పత్రికలుండాలని కానసమండలి సభ్యులు, పి. వి. సి. అధ్యక్షులు శ్రీవీరమాదనేని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు

డాక్టరు పి హెచ్. రంగారావు అహూతులకు స్వాగతం చెప్పారు. శ్రీ ఎ సర్వేశ్వరరావు వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది,

సుప్రసిద్ధ క్రీడాకారుల మృతి

ఏలూరు పట్టణవాసులు, జాతీయస్థాయిలో జరిగిన అనేక క్రీడాపోటీలలో పాల్గొని బహుమతులు సంపాదించి ఆంధ్రప్రదేశ్ కుప్రతిష్ఠ సంతరించిపెట్టిన ఫుట్‌బాల్ అటగాండ్రు శ్రీయుతులు వీరవల్లి చిన సుబ్బారావు (చిన సుబ్బులు), కళ్ళ సూర్యనారాయణ (సూరి)లు ఒకే రోజున, ఒకే సమయంలో మరణించారు.

క్రీడాకారులు, మిత్రులు తమ విచారాన్ని వారి కుటుంబాలకు తెలియజేశారు

జూనియర్ కళాశాలలో కొత్తబ్రాంచులకు శంకుస్థాపన

ఏలూరు గర్ల్స్ మెంటు జూనియర్ కాలేజి ఆవరణలో కొత్త బ్రాంచులకు శంకుస్థాపన చేసిన విద్యామంత్రి శ్రీ మండలి విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలు పట్ల తమకు సానుభూతికలదని, సంవత్సరం పొడవునా విద్యాదాలు పరిష్కరించుకోవడ్డు సరి సమ్మెలు కూడదని హితవు చెప్పారు

ఒక్కొక్కరుగా అందువేరు రూపాలుగా కంటిచ్చికాలేజీకి సహాయపడిన శ్రీయుతులు గారికేశగిరిరావు కె సూర్యనారాయణమూర్తి మద్దులకాశీ విశ్వనాథాన్ని విద్యారి దొడ్డిన్యాయికి కత్తిపోటుకు గురై వా తన పరిపిర్యాణాలో వెనుకాడకుండా పనిచేస్తున్న కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ యస్. ఇంద్రరావు మంత్రి అభినందించారు.

వేములవాడ చెరువు క్రింద రెండవ పంటకు నీరు

హైదరాబాద్, జనవరి 1

ఆంధ్రప్రదేశ్ రైతుసంఘ ప్రధానకార్యదర్శి శ్రీ పి. హెచ్. రాజేశ్వరరావు తదు ముఖ్యమంత్రి జలాను కొని గత ప్రభుత్వ ఉత్తర్వులను సవరించడం ద్వారా కరీంనగర్ జిల్లా సిరిసిల్ల తాలూకా వేములవాడలోని గుడి చెరువు క్రింద రెండవ పంటకు నీరు విడుదల చేయడం అత్యవసరమని విజ్ఞప్తి చేశారు

ముఖ్యమంత్రి పాలుభూతితో యీ విషయం పరిశీలించి త్వరలో నీరు విడుదల చేసేందుకు నిర్ణయం తీసుకోబడుతుందని హామీ యిచ్చారు.

యువజన సమాఖ్య కార్యకర్తలసమావేశం

కొత్త పాలెంలో

కొత్తపాలెం, జనవరి 5

ఎకశాఖంజిల్లా దిరిశాలూకా కొత్త పాలెం గ్రామంలో, కొత్తపాలెం, జాజూరు గ్రామాల యువజన సమాఖ్య కార్యకర్తల సమావేశం యీ నెల 1 న జరిగింది.

సమావేశానికి 25 మంది కార్యకర్తలు హాజరయ్యారు. భారత కమ్యూనిస్టుపార్టీ 10 వ మహాసభల ప్రాముఖ్యతను, యువకుల కర్తవ్యాన్ని తాలూకా పార్టీ కార్యదర్శి శ్రీ ఎం శరభారెడ్డి వివరించారు.

పార్టీ మహాసభ ముగింపు సందర్భంగా జరిగే ప్రదర్శనకు ఎక్కువ సంఖ్యలో యువకులను సమీకరించాలని నిర్ణయించారు.

పంచాయతీ మినిస్టీరియల్ సిబ్బంది సంఘ సమావేశం

యలమంచిలి, జనవరి 4

శాఖపట్నంజిల్లా గ్రామ పంచాయతీ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘ సమావేశం గరనెల 29 వ తేదీన జిల్లా అధ్యక్షులు శ్రీ జి సత్యనారాయణ అధ్యక్షతనజరిగింది.

సమావేశంలో రాష్ట్ర సంఘం కోశాధికారి శ్రీ పి.కృష్ణమూర్తి, పి. యం. గోపాల స్వామి, డి. అప్పారావు పి దర్మారావులు ప్రసంగించారు.

సమావేశం యిటీవల తనిపోయిన మాడగుల పంచాయతి క్లర్కు శ్రీ ఎ. సూర్యనారాయణ కుటుంబానికి సానుభూతిని తెలియచేసింది

మండపేట పురపాలక సంఘ బడ్జెట్ వివరాలు

రాజమహేంద్రవరం జనవరి 5

తూర్పు గోదావరిజిల్లా మండపేట పురపాలక సంఘ 1974 - 76 బడ్జెట్‌లో రు. 4 37 744 మిగులుతో ముగింపుచేస్తూ ప్రజోపయోగమైన పనులు చేయుటకు నిర్ణయం తీసుకున్నట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీ ఎం .వి. శర్మ తెలియజేశారు

నూతనంగా రు 2 పర్ మార్కెట్టు రుసుము నిర్ణయించుటకు రు. 1 లక్ష తేలాయించారు. దీనివల్ల పురపాలక సంఘానికి సంవత్సరానికి రు 12 వేలు ఆదాయం లభిస్తుంది రోడ్ల నిర్మాణానికి రు. 1 లక్ష 50 వేలు కేటాయించారు.

హరిజన సంక్షేమ దినోత్సవం

జాపేశ్వరంలో సర్పంచ్ శ్రీ పత్తి కాయల వెంకటనారాయణ అధ్యక్షతన హరిజన సంక్షేమ దినోత్సవ సభ జరిగింది.

సభలో సమితి సమాచార శాఖాధికారి శ్రీ ఎమ్. ఎ. హుసేన్, విద్యా విస్తరణాధికారి శ్రీ బి. వి. సుబ్రహ్మణ్యం, పి డి శ్రీ ఆర్. గోపాలకృష్ణ, మెడికల్ ఆఫీసరు శ్రీ జి రాధాకృష్ణ, మహిళా సంక్షేమ శాఖాధికారిణి శ్రీమతి మే

స్వర్ణ లేఖ

[పాలకొల్లులో జరుగుతున్న రాష్ట్ర స్వాతంత్ర సమర యోధుల మహాసభల సందర్భంగా సుప్రసిద్ధ భారత విప్లవ యోధులు శ్రీ రాజా మహేంద్ర ప్రతాప్‌ను సన్మానిస్తున్న అవసరాన్ని పురస్కరించుకొని ఆయన జీవితి విశేషాలకు సంబంధించిన ఈ వ్యాసాన్ని ప్రచురిస్తున్నాం. సం॥]

1916 మార్చి 14 న పాటాలంగా ప్రశాంతంగా ఉండే రష్యన్-ఆఫ్ఘన్ సరిహద్దులో ఒక అసాధారణ ఘటన జరిగింది. కెర్కెట్ నగరం చేరుకోగా నలుగురు పురుషులు ఆ సరిహద్దును దాటారు. ఈ ఆగంతకులను రష్యన్ సరిహద్దుకావలా భటులు ఆశ్చర్యంతో చూశారు. వారు ఆఫ్ఘన్ పాసిపోర్టులు చూపించినప్పటికీ వారు ఆఫ్ఘనులుకారనీ, భారతీయులనీ వెల్లడయింది. వారు సర్దార్ షమ్‌షేర్ సింగ్ మీర్ మహ్మద్ అలీ, వారి సేవకులు ఆయా సింగ్, అబ్దుల్ హక్, సరిహద్దుకావలా అధికారికి మంత్రి బర్కతుల్లా చేసిన ఉత్తరాన్ని వారిచ్చారు. తాష్కెంట్‌లోని రష్యన్ గవర్నర్ - జనరల్ వద్దకు ఒక ముఖ్య దౌత్య వ్యవహారం గురించి పెట్టాన్న రాయబారులు ఉత్తరం తెచ్చిన వారని దానిలో ఉంది. ఈ వ్యక్తులు భారత దేశపు "తాత్కాలిక ప్రభుత్వ" ప్రతినిధులుగా రష్యన్ అధికారులు ధృవపరిచారు. 1915లో కాబూలులో భారతీయ దేశభక్తులు దీనిని స్థాపించారు. భారత జాతీయ విముక్తి ఉద్యమ ప్రముఖ నాయకుల అధినాయకత్వాన ఈ ప్రభుత్వం ఉంది. వారు రాజా మహేంద్ర ప్రతాప్, మౌల్వీబర్కతుల్లా బ్రిటిష్ వలసపాలకుల నుంచి దేశాన్ని విముక్తి చేయడానికి, పీడిత ఉత్తరభారత దేశంలో సాయుధమైన తిరుగుబాటును లేవదీయడానికి ఉద్దేశించారు.

రష్యన్లకు భారతీయులవల్ల హానుమాలి ఉన్నట్లుగా భారతీయ దేశభక్తులు విశ్వసించారు. భావి స్వతంత్ర భారతదేశానికి రష్యాతో స్నేహసంబంధాలకు గల ప్రాధాన్యాన్ని వారు గుర్తించారు. అందు చేతనే వారు రష్యాతో సంబంధాలను పెంపొందించుకోవడం ప్రత్యేక ప్రాధాన్యం గల విషయమని భావించారు. 1916 మార్చిలో భారతీయ దౌత్యబృందం రష్యన్ తుర్కిస్తాన్‌కు వెళ్ళేందుకు కారణం యిదే.

రాజామహేంద్ర ప్రతాప్ రాయబారుల వల్ల రష్యన్ అధికార్లు చాలా శ్రద్ధచూపారు. కాన్పి రోజుల తరువాత వారిని తాష్కెంట్‌కు తీసుకువెళ్ళి గవర్నర్ జనరల్ మార్ షవ్‌కు వారిని చూపారు. ఆ రాయబారులు రాజా మహేంద్రప్రతాప్ ఇచ్చిన రెండు లేఖలు అందజేశారు. ఒకటి ఆయనకు వ్రాసినది, రెండోది జారుకు వ్రాసింది. రెండో లేఖను జారుకు నందవలసిందిగా ఆయన గవర్నర్ జనరల్‌ను కోరారు.

అసాధారణ లేఖ

ఆ ఉత్తరం కొంతవరకూ అసాధారణంగా ఉంది. దిట్టమైన కాగితపు పొడవాటి నంచిది. దానిమీద ముద్రలున్నాయి. దానిలో ఉత్తరం చెక్కిస్తున్న బంగారపు రేకు ఉన్నది. భారతదేశ విముక్తి కొరకు పోరాటం తన జీవిత లక్ష్యమని జారు చక్రవర్తికు పోరాడే ప్రణాళికపుడు పోవియట్ రష్యా ముఖ్యమైన అండ, మిత్రదేశ మున్నూ. రష్యాలోని మారు ప్రగతి స్వభావాన్ని రాజామహేంద్రప్రతాప్ గమనించలేక పోయినప్పటికి అది భారతీయులకు అనుకూలమైనదని ఆయన వెనువెంటనే గ్రహించారు.

1917 నవంబరు 29 న ఆయన వ్రాసిన లేఖ ఎంతో కుతూహలాన్ని రేకెత్తిస్తుంది. దురదృష్టాలను వివరిస్తూ రాజా అక్టోబర్ విప్లవాన్ని గురించి ఉత్సాహంగా వ్రాశారు. భారతదేశపు పొరుగు దేశమైన "రష్యా యిటువంటి మార్పును సాధించినందుకు" ఆయన అభినందించారు ఆయన లేఖ ఒక భాగంలో యిలా ఉంది: "...సోవియట్ ప్రభుత్వం యిస్తున్న రష్యా ఉత్తమపుత్రుల నాయకత్వాన ఉన్నదని భారతదేశపు ప్రతికలలో వరికొత్త సమాచారాన్నిబట్టి తెలుసు కొని నేను సంతోషించాను... రష్యాతో సంబంధం ఉభయత్రా పెద్దగా లాభదాయకం కాగలదని నేను మనసారా విశ్వసిస్తున్నాను. భారత దేశానికి సర్వ మానవాళికి ప్రయోజన కరంగా రష్యాకు నేను బాగా సేవ చేయడానికి ఉపయోగపడగలనని అనిస్తున్నాను. విశ్వసిస్తున్నాను" చివరకు ఆయన ఇలా రాశారు: "నేను ఎప్పుడూ చెప్పుచూ ఉన్నట్టుగా రష్యా-భారత దేశాలమధ్య సన్నిహిత స్నేహసంబంధాలను స్థాపించడం నా లక్ష్యం. ఎంతచేతనంటే రష్యన్-భారతీయ స్నేహంద్వారా భారత దేశ విముక్తిని సాధించడమూ, ఆసియాలోనూ సర్వ ప్రపంచంలోనూ ఇలాంటి పరిణామాలన్ని స్థాపించడమూ సాధ్యపడగలదని మా నమ్మకం" అర్థశతాబ్దానికి ముందర వ్రాసిన యీ మాటలు నేటికీ అద్భుతంగా నిలిచాయి ఉన్నాయి.

దాదులు కాబూలు వెళ్ళిపోయాడు

ముఖ్యమైన అండ సోవియట్ రష్యా

రష్యాలోని విప్లవకర విప్లవం, జారు నిరంకుశపాలన కూల్చివేయడమూ మహేంద్ర ప్రతాప్ వల్ల దృక్పథంలో మార్పుకు ఆశ కల్పించి ఉండవలసింది. 1917 మే 15 న ఆయన రష్యన్ అధికారులకు యింకొక ఉత్తరం పంపించారు. కాని తాత్కాలిక బూర్జువా ప్రభుత్వం ఈ విజ్ఞప్తికి బదులు చెప్పలేదు. 1917 అక్టోబరులో రష్యాలో శ్రామికవర్గ విప్లవం జరిగింది. అక్టోబరు సోషలిస్టు మహాప్రళయం, అసియాలోనేగాక సర్వప్రపంచంలోనూ పరిస్థితిలో సమూల గలదని మహేంద్రప్రతాప్ గుర్తించారు.

స్వేచ్ఛకొరకు పోరాడే ప్రణాళికపుడు పోవియట్ రష్యా ముఖ్యమైన అండ, మిత్రదేశ మున్నూ. రష్యాలోని మారు ప్రగతి స్వభావాన్ని రాజామహేంద్రప్రతాప్ గమనించలేక పోయినప్పటికి అది భారతీయులకు అనుకూలమైనదని ఆయన వెనువెంటనే గ్రహించారు.

1917 నవంబరు 29 న ఆయన వ్రాసిన లేఖ ఎంతో కుతూహలాన్ని రేకెత్తిస్తుంది. దురదృష్టాలను వివరిస్తూ రాజా అక్టోబర్ విప్లవాన్ని గురించి ఉత్సాహంగా వ్రాశారు. భారతదేశపు పొరుగు దేశమైన "రష్యా యిటువంటి మార్పును సాధించినందుకు" ఆయన అభినందించారు ఆయన లేఖ ఒక భాగంలో యిలా ఉంది: "...సోవియట్ ప్రభుత్వం యిస్తున్న రష్యా ఉత్తమపుత్రుల నాయకత్వాన ఉన్నదని భారతదేశపు ప్రతికలలో వరికొత్త సమాచారాన్నిబట్టి తెలుసు కొని నేను సంతోషించాను... రష్యాతో సంబంధం ఉభయత్రా పెద్దగా లాభదాయకం కాగలదని నేను మనసారా విశ్వసిస్తున్నాను. భారత దేశానికి సర్వ మానవాళికి ప్రయోజన కరంగా రష్యాకు నేను బాగా సేవ చేయడానికి ఉపయోగపడగలనని అనిస్తున్నాను. విశ్వసిస్తున్నాను" చివరకు ఆయన ఇలా రాశారు: "నేను ఎప్పుడూ చెప్పుచూ ఉన్నట్టుగా రష్యా-భారత దేశాలమధ్య సన్నిహిత స్నేహసంబంధాలను స్థాపించడం నా లక్ష్యం. ఎంతచేతనంటే రష్యన్-భారతీయ స్నేహంద్వారా భారత దేశ విముక్తిని సాధించడమూ, ఆసియాలోనూ సర్వ ప్రపంచంలోనూ ఇలాంటి పరిణామాలన్ని స్థాపించడమూ సాధ్యపడగలదని మా నమ్మకం" అర్థశతాబ్దానికి ముందర వ్రాసిన యీ మాటలు నేటికీ అద్భుతంగా నిలిచాయి ఉన్నాయి.

లెనిన్‌తో ప్రతాప్ సమావేశం

సోవియట్ రష్యా రాజధానికి రమ్మంటూ ఆహ్వానం రాజా మహేంద్రప్రతాప్‌కు వచ్చింది. ఇతర భారతీయ విప్లవకారులతో బాటుగా ఆయన 1919 మే నెల 7 వ తేదీన వి. ఐ. లెనిన్‌ను కలుసుకొన్నారు.

లెనిన్‌తో సమావేశం తన మనస్సుమీద గాఢంగా ముద్రను వేసింది అని, ఆ తరువాత ఆయన చెప్పారు. సామ్రాజ్యవాద దేశాల నుండి సహాయాన్ని కోరే ఆయన ప్రయత్నాలు విధి అంతం చేసింది. తాష్కెంట్‌లోనూ, అష్కాబాద్‌లోనూ తూర్గిగా భిన్నమైన పరిస్థితులలో పనిచేయడానికి ఆయనకు అవకాశం లభించింది. సోవియట్ నాయకులు ఆయనకు పూర్తిగా సహాయాన్నిద్దాం అని ఒక పోషిలిస్టుదేశం మాత్రమే భారత దేశానికి హృదయపూర్వకంగా మిత్రదేశంగా ఉండగలదని మహేంద్రప్రతాప్ గుర్తించారు.

పెరిగిపోతున్న క్రూరత్వం, అవినీతి

భారతీయుల శీలంపై సర్వే

న్యూఢిల్లీ, జనవరి 6

స్వాతంత్ర్యానంతర కాలంలో భారతీయులలో క్రూరత్వం, చిత్తశుద్ధి రాహిత్యం, అవినీతి విచ్చలవిడిగా పెచ్చరిల్లాయని ఇక్కడ జరుగుతున్న సైన్స్ కాంగ్రెస్ 62 వ సభకు సమర్పించిన ఒక పత్రంలో పేర్కొన్నారు.

24-25 ఏళ్ళ మధ్య వయసుగల 50 మంది ప్రభుత్వ ఉద్యోగులను ఎన్నుకుని వారిని ప్రశ్నించారు.

మొత్తంమీద సర్వేలో తేలిన విషయమేమంటే స్వాతంత్ర్యానికిపూర్వం భారతీయుల్లో దయ, చిత్తశుద్ధి, మతతత్వం, దేశభక్తి, నిరక్షరాస్యత, ఆర్థిక వెనుకబాటుతనం, నిరాడంబరత వగైరా గుణాలుండేవి.

స్వాతంత్ర్యానంతరం భారతీయుల్లో సెక్యులర్ భావం, క్రూరత్వం, చిత్తశుద్ధి రాహిత్యం, అవినీతి, ద్రోహబుద్ధి, అక్షరాస్యత లోతైనవారి దృక్పథం, మొదలైనవి పెరిగినట్లు కనిపిస్తున్నాయి.

గతంలోనంటే వర్తమాన భారతీయులు ధైర్యవంతులని, బలవంతులని, అహింసావాదులని, తీవ్రవాదులని సర్వేలో తేలింది.

ప్రభుత్వ అవినీతికి వ్యతిరేక పోరాటం

కలకత్తా జనవరి 6

కాంగ్రెసు పార్టీలోను, ప్రభుత్వంలోను అవినీతికి వ్యతిరేకంగా పోరాటం జరిపి, కాంగ్రెసు ప్రతిష్టను పునరుద్ధరించాలని కొంతమంది కాంగ్రెసు కార్యకర్తలు నేడు నిర్ణయించుకున్నారు.

మాజీ మంత్రులు శ్రీ బిజయ్‌సింగ్‌నహార్ ఎం. ఎల్. ఎ., శ్రీ కాశీకాంత మైత్రా ఎం. ఎల్. ఎ., మరో నలుగురు జాతీయ నాయకత్వంక్రింద కాంగ్రెసు కార్యకర్తలు, బిజయ్‌సింగ్‌నహార్ నివాసస్థానంలో ఒక అభిప్రాయ సమావేశం జరిపారు. ఈ సమావేశం ఆరవ పేదరికాన్ని తొలగించడానికి ఇదులు, కొందరు కార్యకర్తలు, నాయకులు తమ స్వంత వ్యవహారాలను పక్కనబెట్టుకోవడానికి మాత్రమే పరిమితమైపోయారనే అభిప్రాయం వ్రకటలో వుందని సమావేశం విరుదలచేసిన ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. సమావేశానికి సుమారు 400 మంది కార్యకర్తలు హాజరయారు.

సత్తెనపల్లి తాలూకా లారీ కార్మికుల విజయం

సత్తెనపల్లి, జనవరి 5

గుంటూరుజిల్లా సత్తెనపల్లి తాలూకా లారీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యాన యిక్కడ లారీ కార్మికుల వేతనాల విషయమై రెండు రోజులు సమ్మె చేసి విజయం సాధించారు.

తర్వాత అనంతరం డ్రైవర్లకు రు. 125 నుండి 155, క్లీనర్లకు రు. 60 నుండి 85 కు వేతనాలను పెంచేందుకు లారీ యజమానులు ఒప్పుకున్నారు.

వర్కర్సు యూనియన్ అధ్యక్షులు శ్రీ గిరిజాపతి శేషగిరిరావు, సత్తెనపల్లి నందాయతీ ఉపాధ్యక్షులు శ్రీ పసుపులేటి కోటేశ్వరరావు యూనియన్ తరపున తర్వాతలో పాల్గొన్నారు.

1, 2 తేదీలు సమ్మె చేసి, ఒప్పందం కుదరకపోవటంతో 3 వ తేదీన సమ్మె విరమించారు.

సహకార చక్కెర ఫ్యాక్టరీలలో వేతనాల పునర్వ్యవస్థీకరణ

—భావనారాయణ విజ్ఞప్తి

పాలకొల్లు, జనవరి 5

సహకార చక్కెర ఫ్యాక్టరీలలో పారిశ్రామిక అశాంతిని నివారించేందుకుగాను తక్షణమే వేతనాలను పునర్వ్యవస్థీకరించేందుకు వెంటనే ఉత్తర్వులను జారీ చేయవలసిందిగా ఆంధ్రప్రదేశ్ సుగర్ వర్కర్స్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు శ్రీ యం. భావనారాయణ ముఖ్యమంత్రికి, కార్మిక మంత్రికి విజ్ఞప్తి చేశారు.

ఈ మేరకు శ్రీ భావనారాయణ వీరివురికు టెలిగ్రాంలు పంపారు.

ప్రభుత్వం ఈమేరకు ఉత్తర్వులు జారీ చేయకపోతే సమ్మెనోటీసును జారీచేయాలని వారు కోరారు. సహకార చక్కెర ఫ్యాక్టరీ కార్మికుల విజ్ఞప్తిని శ్రీ భావనారాయణ తెలిపారు.

పల్లపల్లి చక్కెర ఫ్యాక్టరీ ఇతర ప్రైవేట్ చక్కెర ఫ్యాక్టరీలలో ఇది అమలులోనుండగా సహకార చక్కెర ఫ్యాక్టరీలలో ప్రభుత్వం దీనిని ఎందుకు అమలు పరచటంలేదో బోధపడటంలేదని ఆయన అన్నారు.

నాటక పోటీలు

హైదరాబాద్ జనవరి 6

భారత్ హెవీ ఎలక్ట్రికల్ కమ్యూనిటీ సెంటర్ ఆధ్వర్యాన తెలుగునాటక పోటీలు ఏప్రిల్‌లో జరుగుతాయి.

పోటీలలో పాల్గొనదలచిన వారు ఎంట్రీలను జనవరి 20 వ తేదీలోగా కల్చరల్ సెక్రటరీ, బి.హెచ్.ఇ.యల్. కమ్యూనిటీ సెంటర్, రామకృష్ణపురం, హైదరాబాదు చిరునామాకు పంపాలి.

ఔత్సాహిక నాటక బృందాలు ఏ ప్రాంతంలో వున్నా ఈ పోటీలలో పాల్గొనవచ్చును. పోటీలలో గెలిచినవారికి నగదు బహుమతులిస్తారు.

రెవిన్యూ అధికారుల లంచగొండి తనం

పాలపట్నం, డిసెంబరు 31

శ్రీకాకుళంజిల్లా పాతపట్నం తాలూకా హిరమండలం సబ్ తాలూకాలో రెవిన్యూ అధికారులు లంచగొండితనాలు, దాదుణంగా ఉన్నాయి దీని, నియ్యం. గోధుమలు, కిరసనాయిలు వగైరాలు గవర్నమెంటువారు పౌర డిపోల్ద్వారా పప్లయిచేస్తున్నారు. దానికి పబ్లిక్ కమిటీఉన్నది. కమిటీని ఒక వ్యాయమైనా పిలవకుండా డీలర్లను నియమించి పర్మిట్లు జారీచేస్తున్నారు.

ఇల్లు పూర్తిఅయిన తరువాత కూడా, సిమెంటు వ్యాటు ఖర్చులు డీలర్లకు యిస్తమని చెప్పి నట్టు పంచాయతీ కోటా పెంచడం, కొలవరేటివ్ ప్రెసిడెంటుకు వ్యక్తిగతముగా వ్యాపారము చేసుకొనుటకు అవకాశాలు కల్పించడం, ఈసబ్ తాలూకాకు కాకుండా శ్రీ కాకుళం తాలూకాలోని కొన్ని గ్రామాలకు అక్రమంగా కిరసనాయిల్ యివ్వడం, విడుగవండినా పంటలేనప్పుడు లెవిమాపీయివ్వటం, యింకా యిటువంటి ఎన్నో అవకతవకలద్వారా పదులలేని లాభం పొగిస్తున్నారు. కావున ఉన్నతాధికారులు తగు తర్యలను తీసుకోవాలని పబ్లిక్‌కమిటీ మండల శ్రీ బి. లక్ష్మీనారాయణ కోరుతున్నారు.

మోటార్ వర్కర్స్ యూనియన్ ఏర్పాటు

వరుదూరు, జనవరి 6

డిసెంబరు25న శ్రీకాకుళంజిల్లా వరుదూరులో శ్రీ వల్లా వెంకటరమణంఆధ్వర్యాన మోటారు కార్మికుల సమావేశం జరిగింది సుమారు 150 మంది వర్కర్లు హాజరయారు

మోటారు కార్మికులు యెదుర్కొంటున్న వివిధ సమస్యలను గురించి శ్రీయుతులు కంఠం రాజారావు, వీరం కోటేశ్వరరావు, పేరు శాస్త్రి, సింహాచలం సీతారామయ్యలు మాట్లాడారు.

మోటారు వర్కర్సు యూనియను - వరుదూరు పేరుతో యూనియన్ను నిర్మించుటకు ట్రేడ్ యూనియన్ను తట్టము క్రింద రిజిస్టరు చేయించుటకు అంగీకరించారు.

ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియను కాంగ్రెస్ అనుబంధించుటకు అంగీకరించుతూ తీర్మానించారు.

అనంతరం ప్రెసిడెంట్‌గా శ్రీ సింహాచలం సీతారామయ్య, కార్యదర్శిగా శ్రీ కంఠం రాజారావు, సహాయ కార్యదర్శిగా శ్రీ తులసి వెంకటేశ్వర్లు, ట్రెజరరుగా అమ్మయ్యలు మరో పదిమందిని కమిటీ సభ్యులుగా యెన్నుకున్నారు.

చౌకడిపోలు కొనసాగించాలి

నందిగామ, జనవరి 1

పెద్దప్రాంతము, కడవు ప్రాంతము అయిన నందిగామ తాలూకాలో క్రొత్త ఓయ్యం రు. 2.10 అమ్ముచున్నాయి. ఇటువంటి పరిస్థితులలో పేద ప్రజలు స్వేచ్ఛా మార్కెట్‌లోని బియ్యాన్ని కొనలేక పస్తులుండవలసిన పరిస్థితి ఏర్పడుతోంది. కాబట్టి నందిగామ తాలూకాలో చౌకడిపోలలో బియ్యం సరఫరా చేయటాన్ని కొనసాగించాలని. నందిగామ తాలూకాలో పనులు చేసిన లెవీ ధాన్యాన్ని తాలూకాలోనే ఉంచాలనీ ఆ లెవీ ధాన్యాన్ని చౌకడిపోల ద్వారాఅమ్మించాలని జిల్లాకలెక్టరుకు తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి సూర్యదేవర నాగేశ్వరరావు కోరారు. కడవు ప్రాంతమైన నందిగామ తాలూకాలో పప్పుల బకాయిలను, బ్యాంకులోనుండు మార్చివరకు వాయిదా వేయవలసిందిగా కోరారు.

నల్గొండజిల్లా పరిషత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌కు హైకోర్టు ఆదేశం

నల్గొండ, జనవరి 5

నల్గొండజిల్లా పరిషత్‌గా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గత నెలలో తొలగిస్తూ నోటీసు యివ్వబడిన 23 మంది మెకానిక్‌లను తొలగించకుండా, వారి డ్యూటీలు యథావిధిగావుండాలని హైకోర్టు డిసెంబరు 31 న ఆదేశం యిచ్చింది.

యూనియన్ ద్వారా సీ.పి. ఇంజనీర్‌కు, పంచాయతీరాజ్ మంత్రికి మెమోరాండం యిచ్చి, రాయబారాలు జరిపినప్పటికీ అధికారులు రాక పోవడంతో విధిలేక కార్మికులు హైకోర్టులో రిట్ వేశారు. 21 మంది తరపున యీ రిట్ వేయబడింది.

దానిపై రిట్‌ను అంగీకరిస్తూ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ రమణీర్ పైవిధంగా టెలిగ్రామ్‌ద్వారా హైకోర్టు ఆదేశాన్ని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌కు పంపారు. కార్మికుల తరపున శ్రీ క్రొవ్విడి నరసింగం రిట్ పిటిషన్ దాఖలు చేశారు.

ఇండియన్ బ్యాంకి బ్రాంచికి ప్రారంభోత్సవం

కాళహస్తి, జనవరి 1

శ్రీ కాళహస్తి టౌన్‌లో నిన్న 27 న ఇండియన్ బ్యాంకి బ్రాంచికి, టి.టి.డి. బోర్డు చైర్మన్ శ్రీ ఏ. అన్నారావు ప్రారంభోత్సవం జరిగింది. సభ్యులు శ్రీ ఏ. దశరథరామిరెడ్డి అధ్యక్షతన, ప్రారంభోత్సవం చేశారు. బ్రాంచి మేనేజరు ముఖ్య అతిథులకు స్వాగతం చెప్పారు. సభలో మేనేజరు శ్రీ యస్. శ్రీనివాసన్, శ్రీ దశరథరామిరెడ్డి, శ్రీ అన్నారావు ప్రసంగించారు. శ్రీ పి. వి. రెడ్డి వందనసమర్పణచేశారు.

లేఖలు

వేతనకార్యదర్శుల దయనీయ స్థితిగతులు

మహాశయా:

కేంద్రప్రభుత్వం "ఐదు లక్షలమంది నిరుద్యోగులకు ఉపాధి కల్పనాపథకం" క్రింద ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లా కేంద్ర సహకార బ్యాంకుల్లోనూ సుమారు రెండు వేలమందిని పైగా పట్టభద్రులను, కోవరేటివ్ ట్రైనింగ్‌వారిని తీసుకొని గ్రామాల్లోని కోవరేటివ్ సొసైటీలను "వేతన కార్యదర్శులుగా నియమించడ జరిగింది. కాని వారిఉద్యోగాల్లోని సాధకబాధలను ప్రభుత్వం కాస్త్రీ బ్యాంకు అధికారులుకానీవట్టించుకోవడం లేదు. సంవత్సరం క్రితం 150 శాతంలోనూ మొన్నే యిబ్బందులను పెడుతూవున్నారు కొన్ని బ్యాంకులు సక్రమంగా జీతాలు కూడా యివ్వటంలేదు. కొన్ని బ్యాంకులు సర్టిఫికెట్లపద్దతిని అవలంబిస్తూ 'వేతన కార్యదర్శి తాను నెల మొత్తం సంపాదించిన విధులను నెరవేర్చినట్లుగా సంఘ అధ్యక్షుని ధృవీకరణ పత్రము' వుంటేనే బ్యాంకువారు జీతాలు యిస్తామంటున్నారు దీనిని అనరాని విధమ కాని కొన్ని సంఘాల అధ్యక్షులు వేతన కార్యదర్శులను నానావిధాలుగా బాధ పెట్టడమే గాక, వాళ్ళని తమ స్వంతపనులకు వినియోగించుకుంటున్నారు అలా వారికి "వెట్టి" చేస్తేనే సర్టిఫికెట్లను యిస్తున్నారు. అదికాక రాబోయే రోజుల్లో కూడా తమ స్వంత యిండ్లకు వెళ్ళే అదృష్టాన్ని కోల్పోతున్న దౌర్భాగ్యపుస్థితిలో వేతన కార్యదర్శులు మిక్కిలి హృదయ విదారక బాధను అనుభవిస్తున్నారు: బ్యాంకువారు కూడా వారిని హీనంగా చూస్తున్నారు.

1975 మార్చి నెల నుంచి వేతన కార్యదర్శులను పుర్వోగాలనుండితీసివేయనున్నట్లు వినికిడిగా వుంది ఇంతవరకూ వేతన కార్యదర్శుల విషయంలో ఒక్క అధికార ప్రకటన వెలువడలేదు ఒకే స్కీములో అందర్నీ సమానదృష్టితో చూడాలి. వేతన కార్యదర్శుల వలన ప్రభుత్వానికి ఎంతో ప్రయోజనముంది. కావున వెంటనే వేతన కార్యదర్శులను "బ్యాంక్ - ఎంప్లాయీస్"గా గుర్తించి, వారి జీతం స్కేళ్ళను నిర్ణయించి వారి పుర్వోగాల్లోని అవకతవకలను సరిచేయుటకు శ్రద్ధతీసుకొనవల్సిందిగా ప్రభుత్వానికి, ప్రభుత్వాధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాను. దీనిని సాధించుటకై ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లా సహకార బ్యాంకుల వేతన కార్యదర్శులు "యూనియన్"లుగా ఏర్పడవలయునని కోరుచున్నాను.

ఇట్లు
యస్. యన్. మీరా బి.ఏ.
అధ్యక్షులు
వేతన కార్యదర్శుల యూనియన్
ఖమ్మంజిల్లా కేంద్రసహకార బ్యాంకు

ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్‌శాఖ ప్రమోషన్లలో అవకతవకలు

మహాశయా,

ఆంధ్రప్రదేశ్, ఇరిగేషన్‌శాఖ నిర్వహణలో జరుగుతున్న అవకతవకలను వర్ణించ శక్యముగాకున్నది. ముఖ్యంగా ప్రమోషన్ విషయాలలో కోర్టుకు వెళ్ళని ఉద్యోగులు బహు అరుదు.

ఈ శాఖానిర్వహణ ఇంతఅస్తవ్యస్తంగా జరుగుతుంటే ఒక విప్పుకపాతంతో వ్యవహరించే ఐ. ఎ. ఎస్ అధికారుడు మీద మించి వ్యవహారాలను చక్కబరచవలసిన ప్రభుత్వం ఇంకా ఎందుకు జాప్యంచేస్తోందో అర్థం కావటంలేదు.

ఎంతో ధనాన్ని వెచ్చించి, ఎంతో శ్రమకోర్చి ఇంజనీరింగు డిగ్రీలు సంపాదించి తమ భవిష్యత్తుగురించి ఎన్నో తీయని కలలు కంటూ, ఈ డిపార్టుమెంటులో చేరిన యువకులకు 15 ఏళ్లైనా ఇంకాకే.ఇ.లనుండి ఎ. ఇ. లుగా ప్రమోషన్లు రాకపోవడంతో వారెంత దిగాశ నిస్పృహలతో జీవితాలను గడుపుతున్నారో చెప్పనక్కర్లేదు. ఒకే రాష్ట్రంలో పనిచేస్తున్నప్పటికీ, వారితో పాటు యితర శాఖలలో చేరిన తోటివారు, ఎన్నో ఎళ్ళకు ముందే ఎ. ఇ. లుగా ప్రమోటయి వారిలో కొందరు ఇ. ఇ. లుగా కూడ పనిచేస్తుంటే, ఇరిగేషన్‌శాఖలో పనిచేసే జె ఇ లకు ఎంత దిగాశ అనకరంగానూ ఎంత హాస్యాస్పదంగానూ ఉంటుందో ఊహించడానికే బాధగా ఉంది.

దీనికి కారణం ఈ శాఖ మొదటినుండీ ఉన్నతాధికారులచే సక్రమంగా నిర్వహింపబడకపోవడమేననేది నుస్పష్టం. అంతేగాక కోర్టులాకోర్టు ధనాన్ని వెచ్చించినా మన ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తికాకపోవడం, ఉన్నతాధికారులు, రాజకీయవాదులు తమ స్వప్రయోజనాలకోసం నిధులను దుర్వినియోగం చేయటం మరో ప్రధాన కారణం.

ఇక ఇరిగేషన్ డిపార్టుమెంటులో పనిచేస్తున్న జూనియర్ ఇంజనీర్లు గురించి విచారిస్తే అసలే 15 ఏళ్ళ నుండి ప్రమోషన్లు లేవని బాధపడుతున్న జె ఇ. లను పలకుబడిలో అప్ గ్రేడ్ జె ఇలు పొందిన ప్రమోషన్లు, గోడచప్పుడుపై రొకటిపోటువలె మిక్కిలి క్రుంగదీశాయి

ఉన్నతాధికారులు యీ విషయం గమనించి పరిష్కరించుకు, పలకుబడులకు, లొంగకుండా యిచ్చిన పారదర్శకమైన ప్రమోషనులు చేసిన అప్‌గ్రేడ్ జె. ఇ. లను రివర్టు చేస్తూ వారి స్థానాలే 65 శాతం పి. లోని జె ఇ. లను ప్రమోటు చేయాల్సిందిగా కోరుతున్నాను.

ఇట్లు,
జి. రాజారావు
జూనియర్ ఇంజనీయర్.

టంగుటూరు - కొండపి రోడ్డు దుస్థితి

మహాశయా,

50 సంవత్సరాలక్రిందట అంటే 1924లో టంగుటూరు - కొండపికి రోడ్డు వేసి యున్నారు. దాదాపు 30 సంవత్సరముల నుండి ఈ రూటులో బస్సులు, లారీలు రద్దీ ఎక్కువగా వున్నది. ముఖ్యంగా కొండపి సిద్ధా సెంటరు, పంచాయతీసమితి కేంద్రము, ఆసుపత్రులు, హైస్కూల్, పోలీసుస్టేషన్, సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసు, సబ్ పోస్టాఫీసు, సెంట్రల్ ఎక్సైజు ఆఫీసులు, బ్యాంకులు మున్నగు ఆఫీసులు కలవు. ఇది పొదిలి, కంగరాయకొండ (వయా) కాపేపల్లి, టంగుటూరు, (వయా) ఉప్పులపాడు మీదుగా పోవురోడ్లకు కూడలిగా యున్నది. మరియు యీ రూటున వర్షాలు యీ పుగాకు పండించు రైతులు బ్యారన్‌కు ఉపయోగించు నేంబొగ్గు, వంటచెరకు, పశువుల వ్యాపారస్తులు వచ్చునకు లారీలమీద పశువులు, మేకలు గొర్రెలు రవాణా ఎక్కువగా జరుగును. వర్షాలయా పుగాకు ఎగుమతి ఎక్కువగా నుండును.

ఈ రూటున మైలవరం గ్రామము యున్నది అరగాండకొలనువంతున అర్. టి. సి. ప్రైవేటుబస్సులు తిరుగుచుండును, యింక ట్రాఫిక్ వున్న యీ రోడ్డును సరియైన రిపేరులేక రోడ్డు అంతయు అడుగు, అడుగున్నరలోతు గుంట మిట్టలతో కట్టిన ఉప్పాలాన్ని కిరిపైపై యున్నవి. వర్షాకాలము రోడ్డు అంతయు బురద నీళ్ళతో యుండును

కనుక ప్రభుత్వం వెంటనే రోడ్డు మరమ్మత్తులు చేయించాలని విజ్ఞప్తి చేస్తున్నాను

ఇట్లు
కె. వెంకమ్మ
కొండపి.

మూడు నెలలుగా జీతాలులేనిస్థితి

మహాశయా,

ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్యశాఖలో కుష్ఠు నివారణ, మలేరియా, కలరా, ప్లేగేరియా నర్సరీలుయందు పని చేయుపుద్యోగులకు గత 3 మాసములనుండి జీతములు లేనందువలన అనేక యిబ్బందులకు గురి అవుతున్నారు. ప్రభుత్వము పై స్కీములలో పనిచేయు ఉద్యోగుల జీతములపై కొత్తగా బడ్జెట్ కంట్రోల్ పెట్టినాడు. ఇట్లాజీతములపై బడ్జెట్‌కంట్రోలు పెట్టుట చాలా ఆశ్చర్యకరమైన విషయము. ఇలాంటి ఉత్తర్వులు ప్రభుత్వ ఇతరశాఖలలో ఎక్కడాలేవు యీ పై స్కీములకు మెడికల్ డైరెక్టరుగాడు యిచ్చిన బడ్జెట్ సెప్టెంబర్ నెల వరకే సరిపోయినది. గత మూడు మాసముల నుండి ఉద్యోగుల యూనియనులు, క్రింద అధికారులు అనేక విజ్ఞప్తులు చేసినను వలితము శూన్యము. మెడికల్ హెల్త్ డిపార్టుమెంటు వారి అశ్రద్ధవలన కొన్ని వేల మంది ఉద్యోగుల కుటుంబములు యీ గడ్డు దినములలో చెప్పలేక వీలుగాని వలదాదాపు పడుతున్నారు.

కనుక ప్రభుత్వమువారు వెంటనే తగు తర్య తీసుకొని మా జీతములు వెంటనే యిప్పించవలసినదిగా కోరుచున్నాను.

ఇట్లు
కె. లక్ష్మీనారాయణ
తెనాలి

రాజమండ్రి నుండి కొవ్వూరు మీదుగా నిడదవోలుకు సిటీబస్సుల అవశ్యకత

మహాశయా:

రాజమండ్రి నుండి కొవ్వూరు మీదుగా నిడదవోలు రైల్వేస్టేషను వరకు మరో నాలుగు సిటీ బస్సులుపనే పెట్టి ప్రస్తుతం తిరుగుచున్న రెండు సిటీ బస్సులు రద్దీ తగ్గుతుంది.

కొవ్వూరుకు ఎస్.టి.డి. కాపవరంకంపెనీ పంగిడి నవ భారత్, దాల్మియా సుగర్ ఫ్యాక్టరీలలో పనిచేసే సుమారు 15 వేల మంది కార్మికులకు ప్రయాణ పడుపాయం కలుగుతుంది.

ఈ సిటీబస్సులలో ఉండే కండక్టర్లే టిక్కెట్లు కొట్టుటవల్ల ప్రతి ట్రిప్పుకు ఒక అరగంట బస్సు ఆపివేయవలసివస్తుంది. అందువేత రాజమండ్రి, కొవ్వూరు, నిడదవో

ఉదాహరణకు, యీ వారం వెలువడిన బ్రిటిష్ పత్రికలన్నీ కూడా ముందున్నది నీళ్ళమేస్తున్నట్లు కోళ్ళకు పరికాయి అనీ, కూడా రాలోతున్న ఆర్థిక మాంద్యాన్నిగురించి, వర్తక మాంద్యాన్ని గూర్చి, నిండ్రోల్ విద్యోగాలను గురించే రాశాయి "స్పెక్టేటర్" పత్రిక "నినాదం, మరింత వినాశనమే కష్టపడుదుం కనిపిస్తోందనీ ప్రజలు "దిగ్భ్రాంతులై దిక్కుతోచక" స్థితిలో ఉన్నారనీ రాసింది బ్రిటన్‌లోగాని, పాశ్చాత్య ప్రపంచంలో గాని. యుద్ధం తర్వాత, క్రిస్మస్ సమయంలో ఇంతకన్న ఎక్కువ దైన్యం, దిగులూ మరెన్నడూ లేవని ఆ పత్రిక రాసింది

ఆర్థిక సహకారాభివృద్ధి సంస్థ (ఓ ఇ సి డి)లో మిక్కిలి పెద్ద పెట్టుబడిదారీ దేశాలు 24 సభ్యత్వం కలిగి వున్నాయి ఆ సంస్థ వారిలో యిటీవల ప్రచురించిన పమీక్ష 1975 లో కూడ విషాదకర పరిణామాలను పేర్కొంది :

పాశ్చాత్య పెట్టుబడిదారీదేశాలు తీవ్రమైన ఆర్థికసంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి ఈ దేశాల్లో వాడకం విస్తుపోవడమనేదే మే సంవత్సరంలో కనిపించిన 11 శాతం పెరుగుదలతో అపుటికింకా అది అలాగే మహమ్మద అంటగా మేనని చెప్పాలి. దీనికితోడు పరిశ్రమల్లో వంతస్తంభన ఏర్పడుతుంది. దానిమూలంగా, జనాభాలో అధిక సంఖ్యాక ప్రజల నిజ ఆదాయాలు పడిపోతాయి.

ఈదేశాల ఏడేళ్ళ వాణిజ్యలావాదేవుల్లో లోటు కనిపించిన 4000 కోట (40 బిలియన్) డాలర్లుంటుంది.

ఆర్థిక మాంద్యం మిగిలిన దేశాల్లోకంటె అమెరికాలో ఎక్కువ తీవ్రంగా వుంటుందని ఆ సమీక్ష పేర్కొంది. అమెరికాలో నిరుద్యోగుల సంఖ్య యీనాడు 65 లక్షలు కాగా, 1975 చివరనాటి కల్లా 80 లక్షలకు పెరుగుతుందని అంచనా వేస్తూనుదింది. అమెరికా ఆర్థికవ్యవస్థలో లంకె వేసుకొన్న మిగిలిన పాశ్చాత్యదేశాల ఆర్థికవ్యవస్థల పై యీ మాంద్యం ప్రభావం తీవ్రంగా పడుతుందని అలుస్తున్నాడు.

ప్రపంచ ఆర్థిక పరిస్థితిపై లోక్యోలో ఈ వారం ఒక శ్వేతపత్రం ప్రచురించబడింది. దానిలో కూడా ఆద్యంతమూ విషాదాకరమైన లోప్యాలే, నిరాశా నిస్పృహలే కనిపిస్తాయి. ప్రపంచ వ్యాపితంగా పెట్టుబడిదారీ దేశాల్లో ఆర్థిక మాంద్యం దాపురిస్తున్నదని ఆసమీక్ష లోప్యంచెప్పుతుంది.

ఆర్థిక ప్రణాళికారచనకు సంబంధించిన యీ ప్రభుత్వ ఆర్థిక బ్యూరో ప్రపంచ పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ 'నానాటికి తీసికట్టు నాగంలోట్లూ' అన్నట్టుండటమే కాకుండా, దీనికితోడు, అంతకంతకు పెరుగుతున్న ద్రవ్యోల్బణంతోకూడా తీసుకుంటోందని పేర్కొంది. పెట్టుబడిదారీ దేశాల్లో మిక్కిలి పెద్ద బాటిలోకూడా, యీ సంవత్సరం ఆర్థిక మాంద్యం కనిపించింది. విదేశీ బాంకింగు వెల్లింపుల్లో లోటు, నిరుద్యోగం, ధరలు నానాటికి పెరుగుతున్నాయి.

పెట్టుబడిదారీ దేశాల్లో ద్రవ్యోల్బణం వారావరి రేటు, జీవన వ్యయం పెరుగుదల రేటూ 15 శాతాన్ని చేరుకొంది. ఇంతవరకు తెన్నడూ యీ పెరుగుదలు యీ దేశాల్లో యీ స్థాయిలో లేవు. అదే సమయంలో పాశ్చిస్టు దేశాల్లో యీ పెరుగుదలేదనీ అక్కడి ఒడిదుడుకులెల్లని క్రమాభివృద్ధి సాగుతోందనీ కూడా ఆ నివేదిక పేర్కొంది

అభివృద్ధి ప్రణాళిక

పెట్టుబడిదారీ దేశాల నుండి వెలువడే బూర్జువా పత్రికలను చూసినమీదట సోవియట్ పత్రికలను చూస్తూంటే ఎంతో హుషారు కలుగుతుంది. 1976 వ సంవత్సరానికి అభివృద్ధి ప్రణాళికను బడ్జెట్‌ను ఆమోదించిన అనంతరం మాస్కోలో సుప్రీం సోవియట్ సమావేశం యిప్పుడే ముగిసింది తమదేశం సాధించిన విజయాలపట్ల తమకున్న ఆత్మవిశ్వాసపట సోవియట్ ప్రజలు సగర్వంగా సంతృప్తిని వ్యక్తం చెయ్యడ్డు

ఈ సంవత్సరానికి ప్రణాళికలో పేర్కొన్నట్టుగా పారిశ్రామిక వృద్ధి శాతం 6 శాతంకాగా, అది 8 శాతం వుంటుంది. ప్రణాళికలో నిర్దేశించబడిన దానికి అదనంగా సుమారు 6 వేల మిలియన రూబుళ్ళ విలువపైన ఉత్పత్తి సాధించబడుతుంది ప్రస్తుతం ప్రణాళికలో మొదటి నాలుగేళ్ళ కాలంలో పారిశ్రామిక ఉత్పత్తి 38 శాతందాకా పెరిగింది.

వ్యవసాయోత్పత్తి

అలాగే వ్యవసాయ రంగాన్ని గురించి కూడా ఉత్సాహకరమైన వార్తలున్నాయి. 1974 లో వాతావరణ పరిస్థితులు క్లిష్టంగా వున్నా, దుర్భిక్ష పరిస్థితులు ఎదురైనా సంబ 195 5 మిలియన్ల ఉన్నత స్థాయికి చేరుకొంది. 1973 నాటి రికార్డు సంబ తర్వాత, యింత ఎక్కువగా ధాన్యం సంబ యింతకు ముందెన్నడూ సంభవలేదు వత్తి ఉత్పత్తి. యీ సంవత్సరం 8 4 మిలియన్ల ఉన్నుంది. ఈ నాటి వరకు యాదే రికార్డు సంబ. పశుసేకరణ పైతం ప్రణాళిక లక్ష్యాన్ని మించుతుందని ఆశించబడుతోంది

గత నాలుగేళ్ళ కాలంలోనూ, గ్రామీణ ఉత్పాదకత సగటుమీద 28.4 శాతం, వ్యవసాయంలో 14.6 శాతం పెరిగింది

ఈ సంవత్సరం, పనియోగించుకోదగిన జాతీయాదాయంలో పెరుగుదల 4 శాతం వుంది. ప్రస్తుతప్రణాళికకుసంబంధించినంతవరకు నాలుగేళ్ళలోనూ అది 28.8 శాతానికి చేరుకొంది. ఈ పెరుగుదల, జీవన ప్రమాణాలు పెద్ద ఎత్తున పెరగడానికి దారితీసింది

సగటు ఆదాయాలు, వేతనాలు, జీతాలు క్రమబద్ధంగా పెరుగుతున్నాయి. నాలుగేళ్ళ కాలంలో పారిశ్రామిక కార్మికుల సగటు వేతనాలు 11శాతం మిలియన్ల రూబుళ్లు పెంచుకున్నాయి నాలుగేళ్ళ కాలంలో పెరుగుదల 41 వేల మిలియన్ల రూబుళ్ళ మేరకు ఉంది.

ధరల పెరుగుదల లేని వ్యవస్థ

వీటిమూలంగా గణనీయమైన యీకింద్రి పరిణామాలు సాధింపబడ్డాయి ధరల్లోదాదాపుగా పెరుగుదల లేదు సరికదా, ఒక్కొక్క సందర్భంలో ధరలు తగ్గాయికూడా. సగటున నడుగుపు వస్తువులు కలిగిన ఉదుంబం, ప్రణాళిక తొలిసంవత్సరం నాటికన్న 1974 లో సంవత్సరానికి 575 రూబుళ్ళు ఎక్కువగా ఖర్చుపెడ్డ గలిగింది

వీటికితోడు, తక్కువ వేతనాలవారి వేతనాలు పెరిగాయి, పన్నులు రద్దుచెయ్యబడ్డాయి. జనాభాలో మిగిలిన పెన్షన్లవారి పైన కూడాపన్నులుపెంచలేదు తక్కువఆదాయం కల కుటుంబాలకుచెందిన పిల్లల అనవసరపు అంచెనులకోసం 1975 వ సంవత్సరానికి 1800 మిలియన్ల రూబుళ్ళు కేటాయించబడ్డాయి

1975 లో జీతాలు పెంచడానికి ఎతకాలు పిస్తున్నారు. 1975 లో కార్మికులు, ఉద్యోగుల నెలవారీ సగటు సంపాదనలో 2.7 శాతం పెరుగుదల ఉంటుంది. అంటే, కార్మికులు వెలవారీ వేతనంగాని, ఉద్యోగ జీతంగాని 144 రూబుళ్ళ స్థాయిని జేరుకుంటుంది. 1975 లో ఎమస్టు పైతులు నెలవారీ ప్రతి పలం 5 శాతం దాకా పెరుగుతుంది. అంటే 96 రూబుళ్ళ స్థాయికి జేరుకుంటుంది. వారి సొంత పొలాల్లో వచ్చే ఆదాయం దీనికి అదనం.

వీటికితోడు ఉచిత విద్యా, వైద్య సౌకర్యాలు, తదితర సంక్షేమ కార్యక్రమాలు. అతితక్కువ ధరలకు అత్యవసర వస్తువుల సరఫరా, తక్కువ అద్దెలు గా.ను. ఎలెక్ట్రిసిటీకు తక్కువ వార్షికులు, ప్రపంచంలో ఎక్కడా లేనంత చౌకగా సిటీకన్నుల్ రైల్వే. విమానయాన సౌకర్యాలు, పెన్షన్లు ఆరోగ్య అలవెన్సులు, పిల్లల్నిండికి తోడు, వన భవిష్యత్తువిధ, దేశ భవిష్యత్తువిధ, భవిష్యత్తువిధ, సోషలిస్టు మానవునికి ఎనలేని ముఖ సంతోషాలను. సంవత్సరాభాగ్యాలను. మేలి రకం జీవితాన్ని ప్రసాదించాయి. మహా తరమైన ఆ జీవన సరళిని అభివర్ణించాలంటే, పొడి అంకెలెన్ని ఉటంకించినా అసమగ్ర చిత్రజే అవుతుంది.

జీవిత సరళిలో గుణాత్మక స్థాయి

సోషలిస్టు జీవిత పరళిలో గుణాత్మకమైన ఉన్నతితో భద్రత రాహిత్యం, నిరాశా నిస్పృహలు, దిగులు వంటివి లేకపోవడంతో దాదా, సాంస్కృతిక, కళ, సాహిత్యాది రంగాల్లోను, సోషలిస్టు మానవుడు సృజనలు, పుస్తకాల్లో బదివేదాలిలో, సినిమా పెరిపరిశ్రమలో మూవేదాలిలో కూడా గుణాత్మకమైన ఉన్నతి కనిపిస్తుంది

సోవియట్ సమాజంలో అతలంకమైన సంస్కృతి దర్శనమిస్తుంది. పాశ్చాత్య సంస్కృతి వల్ల, కళలోకనిపించే నేరప్రవృత్తి, హీనమైన హింసారతి నీచము నిర్నష్టమైన చెక్కు ప్రాంతాల్యాంలవేవీ కలికానికూడా సోవియట్ సమాజంలో కనిపించవు, పనిగనవు ఉంచుల్లో వున్న బూర్జువా క్షీణ సంస్కృతిలో కొట్టవచ్చినట్లు కనిపించే నిరాశా నిస్పృహలు, సోవియట్ సమాజంలోనోటులేదుపరికాదా సోషలిస్టు జీవనం, మానవజాతి భవితవ్యం అనంతం విశ్వాసం తొణికిసలాడుతూ ఉంటాయి.

లౌకిక వస్తువులను అంతకంతకు ఎక్కువగా అనుభవించడ మిక్కుడే సోషలిస్టు జీవితాలయం కాదు పెట్టుబడిదారి సమాజంలో నాశ్యమయ్యే దానికన్న ఉన్నతమైన ఆత్మిక జీవితాన్ని సాధించడమే సోషలిస్టు మానవుని ఆశయం.

చిట్టచివర మరొక్క ఉదాహరణ విస్తాను.

మాస్కోలోని అతిపెద్ద పుస్తకాల షాపు ప్రతిరోజూ 40 వేల పేర్లిడు పుస్తకాలను అమ్మకానికి పెడుతోంది. ప్రతి ఆదివారమూ దాటిలో ఒక వంద కొత్త పుస్తకాలు చేరుతూవుంటాయి. ఈ ఒక్క పుస్తకాల షాపే 1974 లో 65 లక్షల రూబుళ్ళ విలువైన పుస్తకాలను అమ్మింది. మాస్కోలో యింకా ఎందరాది పుస్తకాలషాపులున్నాయి. అంతేకాదు మెట్రో రైల్వే స్టేషన్లలోను, మాస్కో వీధుల్లో ఎక్కడంటే అక్కడ పుస్తకాలు అమ్మబడుతుంటాయి

సర్వ సాధారణంగా, ప్రతి పుస్తకము రెండు మూడు లక్షల ప్రతులు ముద్రించబడుతుంటాయి ప్రచురింపబడిన కొద్దిరోజుల్లోనే ప్రతులన్నీ మార్కెట్టునుండి మాయమవుతాయి. ప్రపంచ సాహిత్యంలోని అత్యుత్తమ ఎంపికలన్నింటినీ ప్రజలు తడువుకొంటారు

సోవియట్ యూనియనులో ద్రవ్యోల్బణం లేదు గత పదహేనేళ్ళ కాలంలో ధరలు స్థిరంగా ఉండటమేకాదు, కొన్ని వస్తువుల ధరలు తగ్గాయి కూడా.

నాలుగేళ్ళ కాలంలోనూ సగటు వేతనాలూ, జీతాలూ 15 శాతానికి పైగా పెరిగాయి సమిష్టిక్షేత్ర రైతుల ప్రతి పలం 22 శాతానికి పైగా పెరిగింది అంటే 1974 సంవత్సరానికి తలసరి నిజ ఆదాయం 19 శాతందాకా పెరుగుతుందన్నమాట 1974 లో ప్రజా వినియోగ వస్తువుల 30శాతందాకా పెరిగాయి. అవి 83 వేల మిలియన్ల రూబుళ్ళ స్థాయికి జేరుకున్నాయి

జనానికి వినియోగవస్తువుల విక్రయ స్థాయిలో జీవన ప్రమాణస్థాయి ప్రతిబింబిస్తుంది. ఒక్క 1974 లోనే ప్రభుత్వ, సహకార వ్యాపార సంస్థలు తమ అమ్మకాలను 11వేల మిలియన్ల రూబుళ్లు పెంచుకున్నాయి నాలుగేళ్ళ కాలంలో పెరుగుదల 41 వేల మిలియన్ల రూబుళ్ళ మేరకు ఉంది.

సుమహమద్ అలీ ఖాన్

(విశాలాంధ్ర మాస్కో విలేకరి)

సోషలిస్టు వ్యవస్థకూ పెట్టుబడిదారీ వ్యవస్థకూమధ్య

పెద్ద విభజన రేఖ

మాస్కో యూరపులో సోషలిస్టు ప్రపంచానికీ, పాశ్చాత్య పెట్టుబడిదారీ దేశాలకుమధ్య ఏర్పడిన సరిహద్దు గీత, ఒక వంక ప్రగతి, సంపన్న భాగ్యాలు, సుస్థిరత్వం, మానవ సుఖానందాలకూ, మరో వంక సంక్షోభం, నిరాశా నిస్పృహలకూ మధ్య ఏర్పడిన విభజన రేఖగా పరిణమించింది. ఈనాడు మనం ఏ పాశ్చాత్య పత్రికను చేతిలోకి తీసుకొని చూసినా సరే, మినహాయింపులేకుండా ప్రతి ఒక్కదానిలోనూ మరొక్క కొత్త సంవత్సరాన్ని గూర్చిన ఢిహా చిత్రణలన్నీ హుడా నిరాశా నిస్పృహలతో, దిగులుతో నిండుపాహకరంగా ఉంటున్నాయి. పోతే, మేమిక్కడ సోషలిజంలో తద్విన్నమైన ప్రపంచంలో నివసిస్తున్నాం. సంవత్సరాది సందర్భంగా యిక్కడ వెల్లివిరుస్తున్న మహోత్సాహానికీ అక్కడ పరివ్యాపి చియున్న దిగులుకూ నిరుత్సాహానికి మధ్య అంతరం యింతని చెప్పడానికి సాధ్యం కానంతగా ఉంటుంది.

కొచ్చిన్‌నుండి విజయవాడ వరకు

కమ్యూనిస్టుపార్టీ ఏం చేసింది?

(7)

భారతదేశంలో తలెత్తిన ప్రాంతీయ విద్వేష ఉద్యమాలు వెనుక దేశంలోని మితవాద అభివృద్ధి నిరోధక శక్తులు తిరుగుబాడి మూతకేకాక, ఈ ఆందోళనల వెనుక సామ్రాజ్యవాదులు ప్రవర్తిస్తున్న హస్తం వదిలేస్తున్నదని పసికట్టిన వారిలో కమ్యూనిస్టువార్టీయే మొదటిది

బంగ్లాదేశ్ విమోచన పోరాటానికి సాయపడే నిమిత్తం భారతదేశం వెళ్ళిన బంగ్లాదేశ్‌లో వంద బంగ్లాదేశ్‌లు పర్యటిస్తూనే అనాటి అమెరికా అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్ బెదిరించిన విషయం ఇప్పుడు ఒక్కసారి జ్ఞప్తికి తెచ్చుకోవాలి.

అస్సాంలో బెంగాలీ భాషకు వ్యతిరేకంగా అల్లర్లు, ఒరిస్సాలో బెంగాలీ వ్యతిరేక దాడులు, తమిళనాడులో మళయాళీ వ్యతిరేక అల్లర్లు, కర్నాటకలో ఎమర్జెన్సీ. కె ఉద్రిక్త ప్రచారం, మణిపూర్‌లో వేర్పాటువాదం, నేరే అన్నిటినిమించి ప్రత్యేకాంధ్ర ఉద్యమం ఈ అన్నిటి వెనుక అభివృద్ధి నిరోధక శక్తులు ప్రతిహత విప్లవ నిర్మాణదళంతోపాటు భారతదేశాన్ని ముక్కచుక్కలు చేయాలన్న నయావలసవాద తిరుగుబాడి కూడా ఉంది. ప్రజాతంత్ర శక్తులు పురోగమనాన్ని అరికట్టి వాటిని దెబ్బ తీయాలనే లోతైన కుట్ర ఉంది అని దేశ ప్రజలందరినీ తొలిసారిగా హెచ్చరించింది కమ్యూనిస్టుపార్టీయే

ఈ వేర్పాటు ఉద్యమాలు, ప్రాంతీయ విద్వేష ఉద్యమాలు తలెత్తడంతో వీటికి కొరి అలి అయేది ఎవరో కమ్యూనిస్టుపార్టీకి తెలుసు జాతీయ ప్రజాతంత్ర శక్తులకు కూడా తెలుసు అనేక సందర్భాలలో కష్టపడి, త్యాగాలు చేసి నిర్మించిన గ్రామీణ ఉద్యమం. పీడిత ప్రజల ఉద్యమం ఈ విద్వేషాలతో, వీటికంతో వాకనమయిపోతాయి.

అందుచేతనే ఈ అన్ని పిచ్చిన్నకు ఉద్యమాలకు కమ్యూనిస్టుపార్టీ ఎదురొడ్డి పోరాడింది అతి భీషణమైన, భయంకరమైన పరిస్థితుల్లో సైతం అసమాన ధైర్యసాహసాలతో ప్రాణాలకు తెగించి కమ్యూనిస్టువాళ్ళ పద్యుల్లు, నామభూతిపరులు పోరాడారు.

అటువంటి గర్వించదగిన పోరాటం ఆంధ్రప్రదేశ్‌లో కమ్యూనిస్టుపార్టీ నిర్వహించింది వేర్పాటు ఉద్యమాన్ని ఓడించడంలో యావద్భారత దేశానికి వేర్పాటు ఉద్యమ విపత్తు వ్యాపించకుండా నివారించడంలో మహోజ్వల పాత్ర నిర్వహించింది.

కాకినాడ సభలో తిమ్మారెడ్డి విపర్లు

కాకినాడ, జనవరి 7

అఖిలభారత సర్వసేవా సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ జయప్రకాశ్ నారాయణ్ సహకారులు ఆచార్య శంకర్ దాస్‌బంగ్ కాకినాడ విద్యేసిన సందర్భంలో స్థానిక టౌన్ హాలులోజరిగిన బహిరంగసభకు సంఘ అధ్యక్షుడు డా॥ పి. వి. ఎన్, రాజు అధ్యక్షత వహించారు. శ్రీ భంగ్‌తో మాజీ మంత్రి శ్రీ పెద్దిరెడ్డితిమ్మారెడ్డి తదితర రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

మొదట శ్రీ తిమ్మారెడ్డి ప్రసంగిస్తూ విశాఖపట్నం జిల్లాకు చెందిన జయప్రకాశ్‌ను పి.ఐ.ఎ ఎంలు, కోటీశ్వరులమీద ఆధారపడిన వారని ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఈ ప్రభుత్వంలో ప్రజల మానాలకు, ప్రాణాలకు రక్షణ లేదనీ, నిరక్షరుడు నే డబ్బు ప్రధానమవుతుందనీ, ఓట్లు అంగట్లో వేలం వేస్తున్నారనీ, ఓట్లు ఎందుకుపడాలనీ కొనేవారికి ఎక్కువ ఎందుకు అనీ, మేనాలు, అప్పులు కానక నళలకు వెళ్ళడం సాధ్యంకాదనీ అన్నారు. ఇంతలో సభలోనుండి తిమ్మారెడ్డిని మాట్లాడ వద్దని కేకలు వచ్చాయి. మీ రేవడు నన్ను మాట్లాడ వద్దనడానికి అని తిమ్మారెడ్డి అన్నారు. ఆ హ్వానసంఘ కన్వీనరు శ్రీ శంకరరెడ్డి కొండలరావు ముందుకువచ్చి నిమ్మురులను మేము వినలేదని, మాట్లాడ వద్దని అందరితోపాటు అన్నారు. సభాధ్యక్షుడు గండికోటగోపాల్ని సర్దుబాటు చేసి శ్రీ తిమ్మారెడ్డిని ప్రసంగించమని అనుమతించారు.

శ్రీ తిమ్మారెడ్డి తన ప్రసంగాన్ని తిరిగి ప్రారంభించి ఎందరో దేశభక్తులున్న దేశంలో యీ ప్రవర్తన దాగుగా లేదని, లేపి పేరుతో గ్రామాలలోని ధాన్యాన్ని పట్టుకు పోవడమేకుకవలన ప్రజలకు తిండి లేదని గ్రామస్తులంటున్నారనీ, నరహన్తు గాంధీ ప్రబోధంతో జయప్రకాశ్ మళ్ళీ రాజకీయ రంగంలో దిగారనీ, పాలకుల్లో జరిగే స్వాతంత్ర్య సమరయోధుల రాష్ట్ర మహాసభకు ప్రధానమంత్రి వస్తే తిమ్మారెడ్డి బలపరాడనీ, జయప్రకాశ్ ఉద్యమానికి ఆంధ్రలో రాలేదనీ, 'ముఖ్యమంత్రి ఢిల్లీ వెళ్ళి మొరపెట్టుకున్నాడన్నాడు ఇంకా పి.పి.జి.కి రైతులంటూ ఉందనీ, గుంటూరు జిల్లా ఎ. అహమ్మదు వచ్చాడనీ, కపాలివాడు కూడా గొర్రెలను పెంచుతాడనీ అన్నారు.

మంత్రులను మార్చే కార్యక్రమం ప్రారంభ మయిందనీ, తనకు వ్యతిరేకులు చాలమంది ఉన్నారనీ, నమిస్తే నిందలు వేశారనీ వ్యవసాయానికి, తిమ్మారెడ్డి వ్యతిరేకమని నెహ్రూ బ్రాసినాడనీ భూమికి పరిమితి పెట్టేట్లయితే యితర ఆస్తులను ఎందుకు పెట్టరనీ, ఇది కమ్యూనిస్టులు తెచ్చినదనీ, భూమిని నిర్బంధంచేసుకోవాలికాని వ్యతిరేకనని అన్నారు ఇంతలో సభలో కలకలం బయలుదేరింది. "తిమ్మారెడ్డి దౌన్ దౌన్" అనే కేకలు బయలుదేరాయి తిమ్మారెడ్డి ప్రసంగాన్ని చాలించుకున్నారు

తదుపరి శ్రీ శంకర్‌దాస్ భంగ్ ప్రసంగించి జయప్రకాశ్ ఉద్యమాన్ని వివరించారు నిద్రలో వున్న ప్రజాస్వామ్యాన్ని మేల్కొల్పుచున్నారన్నారు. దీనిలో 90 శాతం ఉద్యోగులు జయప్రకాశ్‌ను బలపరుచున్నారన్నారు.

కమ్యూనిస్టు నాయకులు రాజేశ్వరరావు జయప్రకాశ్ డెమోక్రసీకి వ్యతిరేకమని అంటున్నారనీ, అసలు చైనా రష్యాలలో డెమోక్రసీ ఉందా? అన్నారు.

ఆకాశవాణి అబద్ధాల పుట్టఅనీ వత్తికలు కూడ వాస్తవాన్ని చెప్పడంలేదని అన్నారు జి. పి. ఉద్యమాన్ని దేశవ్యాపితం చెయ్యడానికి అన్నిరాష్ట్రాలు పర్యటిస్తున్నానని అన్నారు.

శ్రీసూర్యనారాయణ ఎన్నిక

తెనాలి వ్యవసాయమార్కెట్ కమిటీ అధ్యక్షులుగా

తెనాలి, జనవరి 8

తెనాలి వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులుగా శ్రీ ఆలపాటి సూర్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఇటీవల తెనాలి మార్కెట్ యార్డులో జరిగిన ఈ ఎన్నికలను మార్కెటింగ్‌శాఖ అసిస్టెంట్ డైరక్టర్ శ్రీ కె. సూర్యచంద్రరావు నిర్వహించారు.

శ్రీ ఎం. వెంకట్రామయ్య శ్రీ ఆలపాటి సూర్యనారాయణ పేరును చైర్మన్‌గా ప్రతిపాదించారు.

రేవల్లెకు చెందిన అబ్దుల్ వహీద్ కమిటీ ఉపాధ్యక్షులుగా ఎన్నికైనాడు.

శ్రీ సూర్యనారాయణ ఎన్నిక కాగానే శ్రీయుతులు ఉన్నవ చింతయ్య, నన్నపనేని వెంకట్రావు, ఆలపాటి ధర్మారావు, టి.సుబ్రహ్మణ్యం తదితరులు, ఆయన్ను అభినందిస్తూ పూలమాలలు వేశారు.

శ్రీ సూర్యనారాయణ గారవార్థం మార్కెట్ కమిటీ సిబ్బంది తేనీటి విందు ఏర్పాటు చేశారు.

ఆ తరువాత మార్కెట్ యార్డు ఆవరణలో సన్మానసభ జరిగింది.

సభకు శ్రీ ఉన్నవ చింతయ్య అధ్యక్షత వహించారు. పలువురు వక్తలు ప్రసంగిస్తూ శ్రీ సూర్యనారాయణను అభినందించారు.

శ్రీ సూర్యనారాయణ ఉచితరీతిని సమాధానమిచ్చిన పిదప శ్రీ కె సాంబశివరావు వందన సమర్పణతో సభ ముగిసింది.

కురవిలో బహిరంగసభ

యువజన సమాఖ్య ఆధ్వర్యాన

మానుకోట, జనవరి 2

వరంగల్‌జిల్లా మానుకోట తాలూకా కురవి గ్రామంలో గత నెల 18 న యువజన సమాఖ్య బహిరంగసభ జరిగింది అంతకు ముందు పురోగింపులో 500 మంది పాల్గొన్నారు బహిరంగసభకు శ్రీ వడ్డెల సురేందర్ రెడ్డి అధ్యక్షత వహించారు శ్రీగోవర్ధన్ (మానుకోటతాలూకాయువజనసమాఖ్యకార్యవర్గసభ్యులు)మరియు జమ్మంతాలూకాయువజనసమాఖ్య ఉపాధ్యక్షులు శ్రీ యండి పిల్లి రామయ్య కురవి గ్రామ యువజన సమాఖ్య సభ్యుడు యం, మల్లయ్య తదితరులు ఉపన్యసించారు.

తదుపరి లెనిన్ మెమోరియల్ యువజన సమాఖ్య తొర్రేళ్ళగూడెంవారిచే ఎంకెంబిందెలు నాటకం, ఎంగెల్స్ మెమోరియల్ యువజన సమాఖ్య మంగళగూడెం వారిచే నటి పాకశాల బాగవతం నాటక మరియు అల్లూరి సీతారామరాజు ఏకపాత్రాభినయం, పిట్టలదొర ప్రదర్శించారు. ఈ బహిరంగ సభకు 2000 మంది హాజరయ్యారు.

కేంద్ర ప్రభుత్వ సిబ్బందిబకాయిలు

ఎన్. యం. పెన్షన్ వివరణ

న్యూఢిల్లీ, జనవరి 6

కేంద్ర ప్రభుత్వోద్యోగులకు దసరాలోగా చెల్లించాల్సిన కనుపుతత్వం ఇప్పుడు రెండు మూడు రోజుల్లో ప్రభుత్వం తన నిర్ణయాన్ని ప్రకటించవచ్చు

నేడిక్కడ దోట క్లబ్‌వద్ద జరిగిన కేంద్ర ప్రభుత్వోద్యోగుల సభలో పార్లమెంటు సభ్యులు శ్రీ ఎస్. యం. పెన్షన్ కమ్యూనిస్టు) ప్రసంగిస్తూ ఆర్థిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యంతో టెలిఫోన్‌లో మాట్లాడగా ఈ విషయం తెలిపారని అన్నారు.

న్యాయవాదుల సహకారం

బ్రహ్మానందరెడ్డి విజ్ఞప్తి

గుంటూరు, జనవరి 6

ప్రస్తుతం దేశంలో ఆర్థిక, సామాజిక వనమైన సంక్షోభం సమస్త వర్గాలను ఎదుర్కొనుటకు మార్గాలను అన్వేషించి సూచనలు చేయాల్సిందిగా నేడిక్కడి కేంద్ర హోంమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి న్యాయవాదులను కోరారు.

గుంటూరుబార్ అసోసియేషన్ వజ్రోత్సవ సభను ప్రారంభిస్తూ దేశంలో నేరాలు అనేక నూతన రూపాల్లో జరుగుతున్నాయనీ, స్మగ్లింగ్, బ్లాక్ మార్కెట్, కల్తీ అవినీతి మున్నగు నేరాలు జరుగుతున్నాయనీ, ప్రస్తుత మన న్యాయవ్యవస్థలు అంగ్లో సాక్సన్ న్యాయవ్యవస్థలను అనుసరించి వున్నాయనీ, ఇవి ప్రస్తుత పరిస్థితుల్లో అనుసరణీయం గావని ఆయన అన్నారు.

న్యాయవ్యవస్థలను మార్చుటకు, న్యాయవాదులు సంఘాలు నడిపించి, తగు సూచనలు అందచేయాలని కోరారు.

సభకు హైకోర్టు జడ్జి శ్రీ అవుల సాంబశివరావు అధ్యక్షత వహించారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి తమ ప్రసంగాన్ని కొనసాగిస్తూ ప్రజాపంక్షేమ కార్యక్రమాలు పెరిగినందున, పట్టాలు పెరిగి ప్రజలలో న్యాయవాదుల ప్రాధాన్యత పెరిగిందని అన్నారు.

పేదలకు న్యాయసహాయం అందచేయుటకు, ప్రభుత్వాలకి ఆర్థికలోపం అడ్డుగా వున్నందున, న్యాయవాద సంఘాలు ఈ కృషిలో పాలుపంచుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

న్యాయస్థానాల్లో కేసులు త్వరితంగా పరిష్కారం కాకపోవడానికి న్యాయవాదుల స్వార్థంకూడా కారణమవుతుందని అన్నారు.

పరిపాలకులు శ్రీ అవుల సాంబశివరావు ప్రసంగిస్తూ తీర్పులు త్వరగా వచ్చుటకు న్యాయవాదులు, న్యాయవాదులు సంఘాలు సమకరించాలనీ, న్యాయ వ్యవస్థను అభివృద్ధిపాలు చేస్తున్నారనే భావం కొంత వరకు ప్రజల్లో లేకపోలేదని అన్నారు.

ఈ సందర్భంలో ప్రచురించినసావనీరును న్యాయశాఖ మంత్రి అజీజ్‌పాషా ఆవిష్కరించారు.

హైకోర్టు జడ్జి శ్రీ బి వెంకట్రామయ్య కూడా ప్రసంగించారు.

వేదికపైన న్యాయమూర్తులు, చిన్నపరెడ్డి, ఎ.వి. కృష్ణారావు అడ్వకేట్ జనరల్ శ్రీపి. రామచంద్రారెడ్డి, జిల్లాజడ్జి శ్రీబి. రామానుజులు నాయుడు, శ్రీ యం. వి. ఎల్. నరసింహారావు మున్నగువారు ఆసీనులైనారు.

అంతకుముందు ఆహ్వానసంఘ అధ్యక్షులు శ్రీ తమ్మ రంగారెడ్డి స్వాగత సత్రం సమర్పించారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ బి సాంబిరెడ్డి వక్తలను వేదికపైకి ఆహ్వానించారు

కార్యదర్శి శ్రీపి. సాంబశివరావు వందన సమర్పణ చేశారు.

యువజన కాంగ్రెస్ సమ్మేళన సభ

గుంటూరుజిల్లా, పట్టణ యువజన కాంగ్రెసికాలల ఆధ్వర్యాన సహింబాకాలేజీలో శ్రీ బ్రహ్మానందరెడ్డికి సన్మానసభ జరిగింది.

సభలో శ్రీ రెడ్డి ప్రసంగిస్తూ సమాజంలో మార్పులు కాంతియుతంగా, ప్రజాస్వామికయుతంగా తీసుకరావలెనని యువజనులను ఉద్బోధించారు.

సభకు పార్లమెంటుసభ్యులు శ్రీ పెనిగళ్ళ సత్యనారాయణ అధ్యక్షత వహించారు.

శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ (యం. ఏ.), శ్రీ పేదూరి నాగేశ్వరరావు, శ్రీ జయపాల్‌రెడ్డి ప్రభృతులు ప్రసంగించారు.

ఈ సందర్భంలో జిల్లాలోవున్న బ్రహ్మానందరెడ్డి వర్గీయులను చాలా పెద్ద ఎత్తున సమీకరించి ఊరేగింపు జరిపారు. (వి. వి.)

పూర్తిగా పన్నులు వసూలు

నర్సాపురం, జనవరి 8

పశ్చిమ గోదావరిజిల్లా అక్షిణక్షేత్రం పంచాయతీలో 1974-75సంవత్సరానికి అన్ని రకాల పన్నులు డిసెంబరు 27 వ తేదీనాటికి నూటికి నూరు పాళ్ళు వసూలుచేయబడ్డాయి. పంచాయతీ స్పెషల్ ఆఫీసరు శ్రీ బి. సాంబయ్య, సిబ్బంది శ్రీయుతులు యం. కాశయ్యనాయుడు, కె. రామకృష్ణ డి. వెంకట్రావు కృషితో యిది జరిగింది.

ముమ్మిడివరం

తూర్పు గోదావరిజిల్లా ముమ్మిడివరం గ్రామ పంచాయతీకి రావలసిన పన్నులు 1974-75 సం॥ డిసెంబరు 31 వ తేదీనాటికి పూర్తిగా వసూలు అయినట్లు ఎక్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ నల్లం రామచంద్రరావు తెలియచ్చారు. ఈ విషయములో సహకరించిన సర్పంచి శ్రీ పాకలపాటి వీర వెంకట సత్యనారాయణరావు, మెంబర్లు, పంచాయతీ సిబ్బంది, ప్రజలకు హృదయ పూర్వక అభినందనలు తెలిపారు.

చిన్నాపురం

బందరు దగ్గర, చిన్నాపురం గ్రామ పంచ

కట్నాలు లేకుండా వివాహాలు

అర్యసభ సభ్యులకు విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జనవరి 6

పెళ్ళిళ్ళలో కట్నాలు తీసుకోవద్దని భారతీయ ఆర్యసభ సభ్యులకు విజ్ఞప్తి చేసింది.

ఆర్యసభ సభ్యులు పెళ్ళిళ్ళలో కట్నాలు తీసుకుంటే, అటువంటి పెళ్ళిళ్ళవద్దని కోరాలనీ, ఫోటోలు తదితరాలు నిర్మిస్తూ రెండు రోజులపాటు యిక్కడ జరిగిన మహాసమితి సమావేశం తీర్మానించింది.

వివాహాలలో కుటుంబ సభ్యులతో కలిపి 25 మందికి మించి హాజరుకావద్దనీ, పెళ్ళిళ్ళు ఎటువంటి ఆడంబరాలూ లేకుండా, అతి సామాన్యంగా ఎటువంటి మాత్రమే చేసుకోవాలనీ, ఆర్యసభ సభ్యులు తమ పార్టీలోపలనీయుడు ఒక నాంస్కృతిక విప్లవాన్ని ప్రారంభించాలని కోరుతూ మరొక తీర్మానం చేసింది.

సభకు హాజరైన సభ్యులు తమ తమ కులాన్ని, గోత్రం, మతం, వారసత్వం వచ్చేవేళ్లను తెలియచేసే ఇంటిపేరువగైరా తమ తమ పేర్లనుండి తొలగించుకుంటామని శపథం చేశారు. అయితే, మరమతాలలో మిమిత్తంలేని ఆర్య అనే పేరును తమ పేర్ల చివర చేర్చుకోవచ్చునని వారు తెలిపారు.

విడదవోలు లైన్స్‌క్లబ్ సమావేశం

విడదవోలు, జనవరి 7

విడదవోలులో లైన్సు జిల్లా ప్రాంతీయ 15వ సభ డిప్యూటీ డిస్ట్రిక్టు గవర్నర్ శ్రీ కె.వి. భాస్కరరావు అధ్యక్షతన డివిజను 15 న జరిగింది. విడదవోలు లైన్సుక్లబ్ అధ్యక్షులు శ్రీ వి. లక్ష్మీపతి స్వాగతం చెప్పారు. విద్యుత్‌బోర్డు అధ్యక్షులు శ్రీ నార్ల జాతారావు ప్రసంగిస్తూ విద్యుత్ కొరతను గురించి వివరించారు. సిమ్మలు శ్రీ ఎన్.వి.వి. ఆర్. ఆంజనేయులుచే సంకలనం చేయబడిన పావపీడను సర్వాపురంసబ్‌కలెక్టరు శ్రీ కె. కర్మ ఆవిష్కరించారు. విడదవోలులో పురప్రజల వినోదముతో 8 లక్షలవ్యయంతో కమ్యూనిటీహాల్ నిర్మాణం చేయుటకు సంకల్పించినట్లు సభలో తెలియజేశారు. శ్రీ ఓ. పి. గోయంకా, శ్రీ జి. సుందరం, యస్. వి. సుబ్రహ్మణ్యం, శ్రీ కె. ప్రసాదరావు, శ్రీ కొత్తపల్లి రామారావు, డా॥ వి. రాజారావు, శ్రీమతి గీతా గోయంకా, మరి కొంత మంది ప్రసంగించారు. శ్రీ జి. పీతారావు వందనములతో సభ ముగిసింది.

కానూరులో ప్రజానాట్యమండలి

విజయవాడ, డిసెంబరు 31

కానూరులోగల నాటక సమాజమును ప్రజానాట్యమండలికి అనుబంధించుటకు జరిగిన సమావేశమునకు శ్రీ చెరుకుపల్లి సత్యన్నారాయణ అధ్యక్షత వహించారు. ప్రధాన ఉపన్యాసకులుగా శ్రీ కొదాలి ఆదినేషయ్య పాల్గొన్నారు.

కానూరు గ్రామ ప్రజానాట్యమండలి గౌరవ అధ్యక్షులుగా శ్రీ కృష్ణారావు కార్యదర్శిగా అంగిరేపల్లి రామయ్య కోశాధికారిగా పి. సాంబశివరావులను ఎన్నుకోవటమైనది.

పశ్చిమ గోదావరి జిల్లా స్వర్ణకార సంఘ మహాసభలు

పెనుగొండ, జనవరి 5

పశ్చిమ గోదావరిజిల్లా స్వర్ణకారసంఘ మహాసభలు డిసెంబరు 30న పెనుగొండలో జిల్లా సంఘ అధ్యక్షులు శ్రీ మాదరపు కామేశ్వరరావు అధ్యక్షతన జరిగాయి.

శ్రీ ఎస్ జె సి. భట్టాచార్య మాట్లాడుతూ స్వర్ణకార వృత్తి పడిపోయిన యీ తరుణంలో స్వర్ణకారులకు ప్రత్యామ్నాయ వృత్తులను చూపించాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద వున్నదన్నాడు.

సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ దాట్లం శ్రీరామమూర్తి స్వర్ణకారులకు ఇళ్ళ స్థలాలిచ్చి ఎర్పాట్లు చేయగలమని, ప్రత్యామ్నాయ వృత్తులు చూపించమని స్వర్ణకారులు కోరితం సమంజసమేనని, అవి అవసరమేనని అన్నారు. ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల ఆర్థిక సహాయ కార్పొరేషన్ డైరెక్టరు శ్రీ ఆచార్యుల అప్పారావు కూడా మాట్లాడారు.

అనంతరం శ్రీ కొండపల్లి సత్యనారాయణ అధ్యక్షులుగా, శ్రీ కర్రి నీలకంఠాచార్యులు ఉపాధ్యక్షులుగా, శ్రీ అరటికట్ల సోమేశ్వరరావు ప్రధాన కార్యదర్శిగా శ్రీయుతులు ఎస్. సదానందం, పెద్దపోలు వెంకటాచారి సహాయ కార్యదర్శులుగా, శ్రీ రామోజు చిట్టెయ్యి కోశాధికారిగా, మరో 15 మందితో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘమహాసభలుకూడా జరిగి కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

శ్రీ జి. కామరాజ్ ఎన్నిక

రోటరీ గవర్నర్‌గా

విజయవాడ, జనవరి 7

1976-77 సంవత్సరానికి రోటరీ 315 జిల్లా గవర్నర్‌గా పూర్ణా పిక్చర్స్ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ జి. కామరాజు ఎన్నికయ్యారు. ఈనెల 4 న తేదీలలో విశాఖపట్నంలో జరిగిన జిల్లా సమావేశంలో ఆయన ఎన్నికయ్యారు.

శ్రీ కామరాజ్ 1952 లో రోటరీలో చేరారు 1958 59 సంవత్సరానికి విజయవాడ రోటరీ క్లబ్ అధ్యక్షులుగా వున్నారు. రోటరీలో ఆయన అనేక పదవులను నిర్వహించారు.

జిల్లా గవర్నర్ల ప్రత్యేక ప్రతినిధిగా, గవర్నర్ల గ్రూపు ప్రతినిధిగా ఆయన పని చేశారు. ఈ పదవు లన్నింటిలో ఆయన మంచి అనుభవాన్ని గడించడమే కాక, రోటరీ 315 జిలాకు కూడా ప్రయోజనకరం చారు. ఆయన కుమారుడు శ్రీ జి కె మంగరాజ్ ఈ సంవత్సరం విజయవాడ రోటరీక్లబ్ కార్యదర్శి.

అనుమానంపై భర్తచే భార్య హత్య

కాకినాడ, జనవరి 7

స్థానిక వినుకొండవారి వీధి కాపురస్తురు ముదునూరి సీతారామరాజు తన భార్య పుష్పావతిని అనుమానించి గత నెల 27 వ తేదీ రాత్రి కత్తితో పొడిచి హత్య చేసినట్లు తెలియవచ్చింది.

ఆమె స్థానిక కాన్వెంటుస్కూలులో పని చేస్తూ కాస్టురోగిష్టైన తన భర్తను, ముగ్గురు బిడ్డలను పోషిస్తున్నట్లు తెలిసింది పోలీసులు సీతారామరాజును అరెస్టుచేసి కేసు దర్యాప్తు చేస్తున్నారు. (పి. పి)

పేపర్‌మిల్స్ కార్మికులకు 20 శాతం గరిష్ట బోనస్

వర్కర్సు యూనియన్‌పై సి. ఐ. టి. యు., ఎ. ఎన్. టి. యు. సి. ల దుష్ప్రచారం రుజువు

రాజమండ్రి, జనవరి 7

ఆంధ్రప్రదేశ్ పేపర్‌మిల్స్ మేనేజిమెంటు 73-74 సంవత్సరానికి 20 శాతం గరిష్ట బోనసను ప్రకటించటంతో రెండు సంవత్సరాలు 17½ శాతానికి మాత్రమే గుర్తింపు యూనియన్ అయిన ఆంధ్రప్రదేశ్ పేపరు మిల్సు వర్కర్స్ యూనియన్ ఒప్పందం చేసుకుని కార్మికులకు ద్రోహం చేసిందని సి. ఐ. టి. యు., ఐ. ఎన్. టి. యు. సి. వాపు చేసింది దుష్ప్రచారమని రుజువైంది.

ఎన్.టి.యు.సికి చెందిన గుర్తింపు యూనియన్ ఆంధ్రప్రదేశ్ పేపరు మిల్లు వర్కర్స్ యూనియన్ 73-74, 74-75 సంవత్సరాలకు లాభనష్టాలతోనిమిత్తంలేకుండా మిల్లుమేనేజిమెంటు 17½ శాతం కనీస బోనస్ ఇస్తానని యిచ్చిన గ్యారంటీ మేరకు ఒప్పందం చేసుకోవడం జరిగింది.

ఆ ఒప్పందం గుర్తింపు యూనియన్ 17½ శాతం బోనస్‌కి మాత్రమే అంగీకరించి ఒప్పందం చేసుకుందని సి. ఐ. టి. యు. (మార్క్సిస్టు), ఐ. యన్. టి. యు. సి. లు వాపు అబద్ధ ప్రచారాలు చేసి గందరగోళాలు సృష్టించాయి.

కాని, ఈ సంవత్సరం మిల్లు మేనేజిమెంటు దయం మేరకు 20 శాతం మేగ్జిమం బోనసు ప్రకటించాక మిల్లు సిబ్బంది, కార్మికులు పై యూనియన్ల వారి నిజస్వరూపాన్ని అర్థంచేసుకున్నారు. తమ యూనియన్లను బలపరచుకోడానికి ఏ అబద్ధ ప్రచారాలైనా వెనుదియ్యరు అనే వాస్తవాన్ని కూడా గుర్తించారు.

గత సంవత్సరం పొందుగున 17½ శాతానికి మాత్రమే గుర్తింపు యూనియన్ ఒప్పందం చేసుకుని ద్రోహం చేసిందని పరిచారం లేకుండా అబద్ధ ప్రచారం సాగించిన మార్క్సిస్టు పార్టీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ 1-1.74 తేదీ తమ కరపత్రంలో 31.12.73 తేదీన గుర్తింపు యూనియన్ వ్రాసిన అగ్రిమెంటులో 73-74, 74-75 సంవత్సరాలకి 17½ శాతం బోనస్ యివ్వాలని, ఒకవేళ ఆదాయం లాభాలువస్తే దత్తప్రకారం బోనస్ యివ్వాలని వుందనే విషయాన్ని మొదటి పారిగా అంగీకరించారు.

సహకారస్పిన్నింగ్ మిల్స్ కార్మికులకు 2½ నెలల బోనస్

రాజమండ్రి, జనవరి 7

రాజమండ్రి కో-ఆపరేటివ్ స్పిన్నింగు మిల్సులోని సిబ్బందికి, కార్మికులకు 73-74కు రెండున్నర మాసాల బోనస్ యివ్వబడుతుందని మిల్సు మేనేజింగ్ డైరెక్టరు అండ్ వర్సన్ ఇన్‌చార్జి శ్రీ డి. యల్. వెంకటపతిరాజు మిల్సు సిబ్బందికి, కార్మికులకూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ప్రకటన చేశారు.

అంతేకాక మిల్సు సిబ్బంది జీతాలుకూడా రివైజు చేయబడతాయని ఉద్యోగులు ఇందు నిమ్మాణానికి దుడాలు ఇవ్వడానికి మేనేజిమెంటు సిద్ధంగా వుందని కూడా చెప్పారు.

స్పిన్నింగ్‌మిల్సు వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు శ్రీ చిట్టూరి వసంతరావుచౌదరి "మిలు నిర్మించిన నాల్గు సంవత్సరాలలోనే పలు సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడానికి ముందుకువచ్చిన ఏకైక పరిశ్రమయని, మేనేజింగ్ డైరెక్టరు శ్రీ వెంకటపతిరాజు చూపుతున్న ప్రత్యేక శ్రద్ధను అభినందించారు.

రెండవ పంటకు నీటి సరఫరాపై ఆంక్షలు

కృష్ణా, గోదావరి డెల్టాలో

హైదరాబాద్, జనవరి 7

కృష్ణా, గోదావరి డెల్టాలలో ప్రభుత్వం లోగడ గుర్తించని ప్రాంతాలలో రైతులు రెండవ పంటకు నీటి సరఫరా చేయవలసిందిగా కోరుతూ పంపిన దరఖాస్తులను ఆమోదించవలసని ఆంధ్రప్రదేశ్ డైరెక్టరేట్ కృష్ణా, ఉభయ గోదావరిజిల్లాల కలెక్టర్లను ఆదేశించింది.

బోర్డు సమావేశం అనంతరం, చిన్నతరహా నీటిపారుదలశాఖమంత్రి శ్రీ కృష్ణమూర్తియాదవ విలేకరులకు పై విషయాన్ని తెలియజేశారు: ఈ ఆదేశం వెంటనే అమలులోకి వస్తుందని ఆయన అన్నారు.

ఈ రెండు డెల్టా ప్రాంతాలలోని రైతులు ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులు కోరినట్లయితే నీరు విడుదల చేయవలసిందిగా క్రితంలో ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు జిల్లా కలెక్టర్లను ఆదేశించిన విషయం పాఠకులకు విదితమే.

రెండవ పంటకు వ్యవధి లేకుండున, రైతులు కొత్తగా పెట్టుకొనే దరఖాస్తులను ఆమోదించిన పరిణామం వుండబోదని, అందుచేత బోర్డు పై నిర్ణయం తీసుకున్నదని ఆయన తెలియజేశారు. అయితే ఇప్పటికే ప్రభుత్వం గుర్తించిన ప్రాంతాలకు, లేదా నీటిని సరఫరా చేయుటలేదని జిల్లాకలెక్టర్లు హామీ యిచ్చిన ప్రాంతాలకు బోర్డు నిర్ణయం వర్తించనదని మంత్రి చెప్పారు.

డెల్టాప్రాంతాలలోనేకాక యితరప్రాంతాలలో డ్రైనేజిపెన్సు వసూలు చేయాలని బోర్డు నిర్ణయించినదని చెప్పారు. అయితే దాన్ని, రైతులకోర్కె మేరకు బోర్డు ఈ నిర్ణయం తీసుకున్నదని అన్నారు.

గుంటూరుజిల్లా నెల్లిపర్వ, నక్కవాగు ముసుగు కాల్వల మరమ్మత్తు కార్యక్రమాలను వెంటనే చేపట్టటానికి బోర్డు అంగీకరించినదని చెప్పారు. వంతెన నిర్మాణాన్ని వెంటనే చేపట్టవలసింగా జిల్లా డ్రైనేజి బోర్డును రాష్ట్ర డ్రైనేజి బోర్డు కోరిందని అన్నారు. అయితే వాటి వ్యయంలో 50 శాతాన్ని జిల్లా పరిషత్‌లు, లేదా పంచాయతీసమితులు, లేదా రైతులు భరించవలసి వుందనీ అన్నారు.

కృష్ణాజిల్లాలోని తమ్మిలేరు రిజర్వాయరు, చిన్నగొల్లపాలెం వర్క్సులో పని చేసే యస్. జి. ఓరు, కార్మికులకు ఇంటి అద్దె అలవెన్సు, కాంటినేజరి అలవెన్సువంటి రాయితీలను యివ్వాలని బోర్డు నిర్ణయించిందని అన్నారు.

పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘాల సమన్వయ కమిటీ ఏర్పాటు

హైదరాబాదు, జనవరి 6

పంచాయతీరాజ్ ఉద్యోగుల సమన్వయ పరిష్కారానికై రాష్ట్రంలోని పంచాయతీరాజ్ ఎంప్లాయీస్ యిన్నయికడి సమావేశమై ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఎంప్లాయీస్ సమన్వయ కమిటీని ఏర్పాటు చేసుకున్నారు.

పంచాయతీరాజ్‌శాఖ క్రింద పనిచేసే గుర్తింపబడిన అన్ని యూనియన్లతో కలిపి సాఫ్ కౌన్సిల్ ఏర్పాటు చెయ్యవలసిందిగా పంచాయతీరాజ్ మంత్రికి సమన్వయ కమిటీ విజ్ఞప్తి చేసింది.

నాగర్‌కోయిల్, జనవరి 6

రైల్వే మంత్రి శ్రీ ఎం. కాదమ్ పెనుకగల్ విజయ్ తన కుమారుడు హత్య కమగోనేందుకు వున్న కారణాలు కమిటీచే దర్యాప్తు జరపించాలని మార్క్సిస్టు నాయకులు శ్రీ పి. రామమూర్తి విన్న యిక్కడ కోరారు.

సభలు- సమావేశాలు

పశ్చిమగోదావరిజిల్లా తణుకు తాలూకా మహిళా సదస్సు ఈనెల 11 వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు తణుకులో జరుగుతుంది.

ఈ సమావేశానికి ప్రధాన మహిళాసంఘం ప్రధాన కార్యదర్శి శ్రీమతి గుడ్లా సరళాదేవి హాజరవుతారు. ఇదే సందర్భంగా జిల్లా మహిళాసంఘ కార్యకర్తల సమావేశం కూడా జరుగుతుంది.

* * *

ఆంధ్రప్రదేశ్ కౌంటింగ్ సంఘపరిధి పంపు కార్యకర్తల సమావేశం ఈనెల 12 వ తేదీ ఉదయం 9 గంటలకు పశ్చిమ గోదావరిజిల్లా ఏలూరులోని రెడ్‌క్రాస్ హాలులో జరుగుతుంది.

* * *

గుంటూరుజిల్లా పెదపల్లి పూడిలో అమరజీవి శ్రీ ఆలూరి శ్రీరాములు సంతాపసభ యీ నెల 11 వ తేదీ మధ్యాహ్నం 2.30 గంటలకు జరుగుతుంది.

అందమైన అద్భుతమైన ★
స్వతంత్ర ఆర్టుప్రింటర్స్ ★
మాచవరం (పోస్టు)
విజయవాడ-4

అప్పు లభించును

భవనములు, వ్యాపారము, దినపత్రికలు షాపులు తోటలు, భూములు, మిల్లులు, ఫ్యాక్టరీ, ప్రమోషన్ లిమిటెడ్ కంపెనీలు మొదలగు వాని తనఖాపై సహేతుకమైన షరతులకు వ్యాపారాభివృద్ధికి రు. 10,000 అంతకు మించిన మొత్తానికి ఋణములు లభించును. సంప్రదించండి:
స్వస్తిక్ ఫైనాన్స్ కార్పొరేషన్
శాంతినివాస్, రెండవఫ్లోర్, ప్రార్థనసమాజ్
292/302, ఎం. సి. రోడ్డు,
బొంబాయి-400004. టెలిఫోన్ : 381131

పాపులర్ షూ మార్టు
డ్రా ఫలితములు
తి. 16-8-74 నుండి 30-11-74 వరకు మాచే విక్రయింపబడిన పుచిత బహుమతి కూపన్లు లాటరీస్కీము తాలూకు డ్రా తి 5-1-75 సా॥గం.4.30 అకు శ్రీయుతులు జె వేణుగోపాలరావు (సబ్ జడ్జి), వి. సుబ్రహ్మణ్యం (సబ్ జడ్జి) డాక్టర్ వి. జస్వంతరావు (అసిస్టెంట్ కమిషనర్, మిల్క్ ప్రొడెక్ట్స్), డాక్టర్ ఆర్. గోవిందరాజులు (సూపరింటెండెంట్, గవర్నమెంటు హాస్పిటల్). జి. రత్నరాజు (మేనేజింగ్ డైరెక్టర్-సూపర్ బజార్) మరియు ప్రముఖ డాక్టర్లు, లాయర్లు, చార్టర్డ్ ఎకౌంటెంట్స్ తదితర పురప్రముఖుల సమక్షములో జరుపబడినవి ఈ క్రింది నెంబర్లు గలవారికి బహుమతులు ప్రకటింపబడినవి.
మొదటి బహుమతి : 26262
రెండవ బహుమతి : 19255 38083 101558 181704 203953
మూడవ బహుమతి:13587 45158 57765 128025 141288 149746 161624 170578 185327 211438
నాలుగవ బహుమతి : 31787 38498 40371 40518 47911 69556 83533 89119 93593 131263 133517 149589 155805 157719 177480 178356 179012 183916 195278 211244
అయిదవ బహుమతి: 720 4294 6649 10658 19860 25126 25773 37798 40235 44776 47075 51078 61848 67093 82059 88942 94379 95152 97913 100911 101816 104948 105017 110624 110998 118649 119180 120293 126127 131235 142113 145628 146132 147987 149474 151750 153134 156886 162004 169047 175877 181336 184156 187722 192669 198490 208373 216461 217632 217932.
పై నెంబర్లగల కూపన్లు కలిగినవారు ఈ నెల 20 వ తేదీ లోపు మా హెడ్డాఫీసుకు కూపన్లు పంపగోర్తాము. తి. 26-1.75 న మా హెడ్డాఫీసు నందు బహుమతీ ప్రదానం జరుపబడును. బహుమతులు పొందుటకు ఆఖరు తేదీ 31-1.75. ఆ తర్వాత వచ్చిన కూపన్లు స్వీకరింపబడవు- గమనింతగోర్తాము.
హెడ్డాఫీసు — విజయవాడ-3.



విశాలాంధ్ర సహకార సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్: టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్: కె. రామకృష్ణారావు. ముద్రణ: స్వతంత్ర ఆర్టు ప్రింటర్స్, విజయవాడ. 520004 R. No. 11-6/57.